
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:198 హైదరాబాద్, శుక్రవారం, 7 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

# పాయింట్ టు పాయింట్.. పట్టపగలే కాంగ్రెస్‌కు చుక్కలు చూపించిన మోదీ

సమాజంలో కాంగ్రెస్ కులమత ద్వేశాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్రమంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని రాజ్యసభలో ధన్యవాద తీర్మానంపై చర్చించిన క్రమంలో పేర్కొన్నారు. మా విధానాలలో "నేషన్ ఫస్ట్" అనే స్ఫూర్తిని పరిగణించామని పేర్కొన్నారు. 2014 తర్వాత దేశం ఒక కొత్త నమూనాను చూసిందని చెప్పారు. కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయని మోదీ వ్యాఖ్యానించారు.



మేము బాబా సాహెబ్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లి పేదలకు సహాయం చేశామని మోదీ అన్నారు. కాంగ్రెస్ దానిని గతంలో తీవ్రమైన సంక్షోభంగా మార్చిందని గుర్తు చేశారు. 2014లో మా ప్రభుత్వం ఈ ఆలోచనను పూర్తిగా మార్చేసింది. నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధికి మేము ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఆ క్రమంలో మొదటిసారి వ్యాపారంలోకి వస్తున్న వారికి ముద్ర పథకం ద్వారా ఎలాంటి హామీ లేకుండా రుణం ఇస్తున్నట్లు వెల్లడించారు.

మనం చరిత్రను పరిశీలిస్తే కాంగ్రెస్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ద్వేషించిందని, ఆయనపై ఎంత కోపంగా ఉందో మనకు తెలుస్తుందన్నారు మోదీ. బాబా సాహెబ్‌ను భారతరత్నకు ఎప్పుడూ అర్హులుగా పరిగణించలేదన్నారు. కానీ ప్రస్తుతం ఈ దేశ ప్రజలు బాబా సాహెబ్ భావాలను గౌరవించారు. ఈ సమయంలో కాంగ్రెస్ తప్పక జై భీమ్ అనాల్సి వస్తుందన్నారు. వాళ్ళు ఎప్పటికప్పుడు రంగులు మార్చుకుంటారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా, భవిష్యత్తు పనుల కోసం మనందరికీ మార్గదర్శకంగా ఉందన్నారు.

నెహ్రూ సమయంలో కూడా.

దేశానికి తొలి ప్రభుత్వ సమయంలో నెహ్రూ గారు ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆ క్రమంలో ముంబైలో కార్మికుల సమ్మె జరిగింది. అందులో ప్రముఖ గీత రచయిత మజ్రూహ్ సుల్తాన్‌పురి బానిస అనే పాటను పాడారు. దీనికి గాను నెహ్రూ జీ అయనను జైల్లో పెట్టారు. ఆ క్రమంలో ప్రముఖ నటుడు బలరాజ్ సాహ్నీ ఊరేగింపులో పాల్గొన్నారు. ఆయనను కూడా జైల్లో పెట్టారు. లతాజీ సోదరుడు హృదయనాథ్ మంగేష్కర్ ఆల్ ఇండియా రేడియోలో వీర్ సావర్కర్ పై ఒక కవిత పఠించాలని అనుకున్నారు. దీని కారణంగా అయనను ఆకాశవాణి నుంచి బహిష్కరించారు.

రాజ్యాంగ స్ఫూర్తిని..

వీరి సమయంలో దేశం అత్యవసర పరిస్థితిని కూడా చూసిందన్నారు మోదీ. రాజ్యాంగాన్ని ఎలా తుడిచిపెట్టారో గుర్తు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కారు. ఇదంతా వారి అధికారం, ఆనందం కోసమే జరిగింది. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రముఖ కళాకారుడు దేవ్ ఆనంద్‌ని అత్యవసర పరిస్థితికి మద్దతు ఇవ్వమని కోరారు. దేవ్ ఆనంద్ నిరాకరించారు. దీంతో దూరదర్శన్‌లో దేవ్ ఆనంద్ సినిమాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత కిషోర్ కుమార్ కాంగ్రెస్ తరపున పాడటానికి నిరాకరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా రేడియోలో కిషోర్ పాటలను నిషేధించింది.

గతంలో పనులు ఎలా జరిగేవో ప్రధాని మోదీ ఉదాహరణతో సహా చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో వ్యవసాయం కోసం సరయు కాలువ ప్రాజెక్టు ఉంది. దీనికి 1972లో ఆమోదం లభించింది. అది 5 దశాబ్దాలుగా అలాగే కొనసాగింది. కానీ 2021లో మేము వచ్చి దీన్ని ప్రారంభించాము. జమ్మూ కశ్మీర్‌లోని ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా ప్రాజెక్టుకు 1994లో ఆమోదం లభించింది. 3 దశాబ్దాల తర్వాత మేము దానిని 2025లో పూర్తి చేశాము.

ఒడిశాలోని హరిదాస్‌పూర్-సారదీప్ రైల్వే లైన్ 1996లో ఆమోదించబడింది. మేము దీన్ని 2019లో కూడా కంప్లీట్ చేశాం. అస్సాంలోని బోగి బ్రిట్ 1989లో మంజూరు చేశారు. ఇది 2018లో పూర్తయింది. కాంగ్రెస్ హయాంలో ప్రాజెక్టులను ఆలస్యం చేయడం ఒక సంస్కృతిగా మారిపోయిందన్నారు మోదీ. ఈ కాంగ్రెస్ సంస్కృతిని వదిలించేందుకు మేము 'ప్రగతి' అనే వ్యవస్థను సృష్టించి పూర్తి చేశామని మోదీ స్పష్టం చేశారు.

# ఢిల్లీలో మేము ఓడిపోతాం.. గెలుపు ఆపార్టీదే.. తేల్చేసిన కాంగ్రెస్ అగ్రనేత

% న్యూఢిల్లీ, ఫిబ్రవరి 06: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరికొన్ని గంటల్లో వెలువడనున్నాయి. ఇక ఈ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగియగానే.. ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీదే గెలుపు అంటూ అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. అలాంటి వేళ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఢిల్లీ మాజీ సీఎం షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ గురువారం న్యూఢిల్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన జరిగిన న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ మళ్లీ అధికారాన్ని చేపడుతోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌లో సర్వేలు బీజేపీ విజయం సాధిస్తుందని చెబుతున్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం ఆప్ వాలా బలంగా ఉందన్నారు.

అయితే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఆప్‌ను తక్కువ అంచనా వేశాయన్నారు. ఈ ఎగ్జిట్ పోల్స్ సర్వేలను విశ్వసించలేమని చెప్పారు. ఢిల్లీ ప్రజలు సైతం ఆమ్ ఆద్మీ పార్టీ ఇచ్చిన హామీల పట్ల ఆసక్తి కనబరిచారని పేర్కొన్నారు. శనివారం ఈ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయని చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. ప్రభావం చూపిందన్నారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ 17 నుంచి శాతం ఓట్లు సాధించ వచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో పార్టీ బాగా పోరాడిందన్నారు.

%అయితే ఓటర్లు ఏ మేరకు మద్దతు తెలిపారో.. ఈ ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించాలన్నారు. మరోవైపు కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ.. ఆప్, బీజేపీపై మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు.. ఓటర్లకు నగదు పంచి.. ఎన్నికల విశ్వసనీయతను దారుణంగా దెబ్బతీశాయన్నారు. తాను ఈ ఎగ్జిట్ పోల్స్‌ను విశ్వసించనన్నారు. ప్రజా తీర్పు.. బీజేపీ, ఆప్‌కు వ్యతిరేకంగా రానుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుతోందని ఎంపీ ప్రమోదు తివారీ వెల్లడించారు.


మొత్తం 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5వ తేదీన




ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8వ తేదీన వెలువడనున్నాయి. ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీనే విజయం సాధిస్తుందంటూ దాదాపు అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. కానీ కేకే సర్వే మాత్రం ఆప్ ఘన విజయం సాధిస్తుందని ప్రకటించింది. అంతేకాదు.. ఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలోని మొత్తం 9 జిల్లాల్లో ఆవేకి, బీజేపీకి ఎన్ని సీట్లు వస్తాయో సోదాహరణగా ఈ సర్వే వివరించింది. ఇక న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి ఆప్ అభ్యర్థిగా ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సందీప్ దీక్షిత్, బీజేపీ అభ్యర్థిగా పర్వేష్ వర్మ బరిలో నిలిచారు.

# ఢిల్లీ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి..

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి () గురువారం సాయంత్రం ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఇవాళ సాయంత్రం ఢిల్లీలో మల్లికార్జున ఖర్గేతో ఆయన సమావేశం కానున్నారు. ఈ భేటీలో రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ (%నవవజుఖుఖుం విజఅంప్తబుం%) , టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ (%షిఖుప్తవంప్త +శీబుం%) తదితరులు పాల్గొంటారు. తెలంగాణలో కుల గణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై అధిష్ఠానానికి వివరణ ఇవ్వనున్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న కేబినెట్ విస్తరణ, పార్టీ పదవులపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది.




కాగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11 గంటలకు సీఎల్పీ సమావేశం జరగనుంది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(%వీజ=ు=ఱ%)లో ఈ సమావేశం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేయనున్నారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయనున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోబోతోంది. కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి వాటికి సంబంధించిన ఫలాలను ఆయా వర్గాలకు చేరవేసేందుకు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నామని భావిస్తున్న పార్టీ.. వాటిని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలన్న దానిపై చర్చ జరపనుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఈ రెండు అంశాల ప్రాతిపదికగా జనంలోకి వెళ్లి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడంపై దృష్టిపెట్టింది. వీటిపై చర్చించేందుకు గురువారం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసింది. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(ఎంసీ హెచ్‌ఆర్‌డీ)లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల దాకా ఈ సమావేశం జరగనుంది.

ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వేలపై తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే అంశంపై పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దీపాదాస్ మున్షీ దిశానిర్దేశం చేయనున్నారు. స్థానిక ఎన్నికలకు సన్నద్ధతపై సమీక్ష చేసి తగు సూచనలు ఇవ్వనున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకోనున్నారు.. సీఎల్పీ భేటీ అనంతరం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల దాకా ఉమ్మడి జిల్లాలవారీ సమావేశాలకు కూడా సీఎం ప్రణాళిక వేసుకున్నారు. కానీ, గురువారం సాయంత్రం ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఆ ప్రణాళిక వాయిదా పడింది. రాష్ట్రంలో కులగణనకు సంబంధించిన నివేదికను ప్రవేశపెట్టి.. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి షమీమ్ అక్తర్ నివేదికను ఆమోదించిన నేపథ్యంలో వీటిపై అధిష్ఠానానికి వివరాలు వెల్లడించేందుకు ఢిల్లీకి వెళ్లాలని సీఎం ముందే భావించారు.

అయితే, బుధవారం ఢిల్లీ శాసనసభకు ఎన్నికలు జరగడం.. శనివారం ఫలితాలు వెల్లడి కానున్న నేపథ్యంలో గురువారం రావాల్సిందిగా ఆయనకు అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చినట్లు తెలిసింది. ఈమేరకు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు బయల్దేరి ఆయన ఢిల్లీ వెళ్లనున్నారు. పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కూడా ఆయనతో ఢిల్లీకి వెళ్లనున్నారు. వీరు శుక్రవారం కూడా అక్కడే ఉండి.. రాహుల్‌గాంధీని, పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేని కలవనున్నట్లు సమాచారం. కులగణన, ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన వివరాలతోపాటు.. రాష్ట్ర కాంగ్రెస్‌లో జరుగుతున్న ఇతర పరిణామాల గురించి చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# 2000: కుప్పకూలిన మిరాజ్ యుద్ధ విమానం.. పైలెట్లకు తీవ్ర గాయాలు..

%వైమానిక దళానికి చెందిన మిరాజ్ 2000 యుద్ధ విమానం ) ఆకస్మాత్తుగా కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదం సమయంలో అందులో పైలెట్ సహా మొత్తం ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. మిరాజ్ 2000 సాధారణ శిక్షణ కోసం బయలుదేరినప్పుడు ఈ ప్రమాదం



జరిగింది. ఈ క్రమంలో సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఆర్మీ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయ చర్యలు చేపడుతున్నాయి. అయితే యుద్ధ విమానం కూలిపోవడానికి గల కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని శివపురి జిల్లాలో చోటుచేసుకుంది.

విమానం నేలను ఢీకొట్టడానికి ముందే పైలట్లు బయటకు దూకేశారని అంటున్నారు. వారికి గాయాలు కాగా, ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. సాంకేతిక కారణాల వల్లే విమానం కూలిపోయిందని పలువురు అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనపై వైమానిక దళం, జిల్లా పరిపాలన అధికారులు ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆ చుట్టుపక్కల ప్రాంతాలను పర్యవేక్షించారు. ఆ ప్రదేశం నుంచి శిథిలాలను తొలగించే పని జరుగుతోంది.

ఈ ప్రమాదం తర్వాత వైమానిక దళ అధికారులు మొత్తం ఈ ఘటన గురించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. మిరాజ్ 2000 ప్రమాదం వైమానిక దళానికి ఆందోళన కలిగించే విషయమని చెప్పవచ్చు. ఈ ఘటన వెనుక గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ క్రమంలో సైన్యం విచారణకు ఆదేశించింది.

# తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు జారీ

%తీన్మార్ మల్లన్న (ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తన అభిప్రాయాలను పలు సందర్భాల్లో వెల్లడించారు. ప్రభుత్వ కులగణన సర్వేపై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. దీంతో పాటు కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలపై కూడా పలు రకాల వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తాజాగా ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అలాంటి వ్యాఖ్యలు పార్టీలో విభేదాలు తేవడంతోపాటు ఆందోళనలు కలిగిస్తాయని భావించి నిర్ణయం తీసుకుంది.అంతేకాదు మల్లన్నకు అధికారికంగా నోటీసులు జారీ చేయకముందే కాంగ్రెస్ పార్టీ నోటీసుల గురించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఏమైనా మీ సొంతమా, కాంగ్రెస్ పార్టీ బీసీలదంటూ వ్యాఖ్యానించారు. పార్టీ పేరుతో తనను బెదిరించాలని చూస్తే కుదరదని హెచ్చరించారు. ఈ క్రమంలో బీసీలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని, ఈ అంశంపై ప్రశ్నించిన ఎమ్మెల్యేల పని ప్రజలే చూసుకుంటారని మల్లన్న వ్యాఖ్యానించారు.

ఈ షోకాజ్ నోటీసుల్లో ఆయన పార్టీ నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని గుర్తు చేసింది. తన చర్యలు పార్టీకి నష్టం కలిగించకూడదని వివరణ ఇవ్వాలని కోరింది. మల్లన్నకు ఇచ్చిన ఈ నోటీసులు, పార్టీ విధానాల అనుసరణ, వ్యక్తిగత అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నారు. ప్రభుత్వ కీలక విషయాలను పబ్లిక్‌గా మాట్లాడడం వంటి చర్యలను తప్పుగా



ప్రస్తావించింది. ఈ క్రమంలో పార్టీ తక్షణం చర్య తీసుకొని, కార్యాచరణలపై సమీక్షను ప్రారంభించింది. మల్లన్న అయితే, తన అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో తప్పు లేదని అంటున్నారు.

# ఉప ఎన్నికలపై కేటీఆర్ షాకింగ్ కామెంట్స్

ఢిల్లీ: ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది, వారిపై అనర్హత వేటుపడాలని చెప్పారు. అదే అంశంపై న్యాయ నిపుణులతో చర్చిస్తామని అన్నారు. సాయంత్రం ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరుతానని తెలిపారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశామని చెప్పారు. యూజీసీ నిబంధనలు మార్చడంపై తమ అభ్యంతరాలు తెలియజేస్తూ ఒక విజ్ఞప్తి అందజేశామని కేటీఆర్ తెలిపారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## రూపాయికి ఏమైంది

డాలర్ చుట్టూ ప్రపంచం తిరుగుతోంది. కొన్ని దేశాల్లో లోకల్ కరెన్సీ ఎన్ని కోట్లయినా ఒక్క డాలర్ ముందు దిగదుడుపే. కొన్ని ఆఫ్రికన్ కంట్రీస్ కి ఎవరైనా ఫారినర్స్ వెళ్తే లోకల్ కరెన్సీ కంటే డాలర్లే కావాలంటారు. అట్లుంటది డాలర్ తోని. ఇంటర్నేషనల్ గా ఏ ప్రాబ్లమ్ వచ్చినా గిరాకీ పెరిగేది డాలర్ కే. యుద్ధాలైనా, రోగాలైనా.. పాండమిక్ అయినా, ఎండమిక్ అయినా.. ఏదైనా సరే అంతా అప్పుడు డాలర్, బంగారాన్నే నమ్ముకుంటారు. డాలర్ కు భద్రమైన, ఎక్కడైనా చెల్లే కరెన్సీగా నమ్మకం ఉండడం వల్లే ఇది జరుగుతోంది. డాలర్‌ను వదిలించుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మనలాంటి దేశాలకు వర్కవుట్ కావడం లేదు. అయితే డాలర్‌పై అతిగా ఆధారపడాల్సిన పరిస్థితిని మాత్రం తగ్గించుకునే రూట్లు వెతుక్కునే పనిలో భారత్ సహా మరికొన్ని దేశాలు ఉన్నాయి. అలా చేసినా ట్రంప్ కు కోపం పెరుగుతోంది. ఆల్టర్నేట్ కరెన్సీ కోసం చూస్తున్న దేశాలను టార్గెట్ చేసి మరీ ఎక్కడ కొట్టాలో అక్కడే గురి చూసి కొడుతున్నారు ట్రంప్. రూపాయి వాల్యూ పెరగాలన్నా, తగ్గాలన్నా కంటికి కనిపించేవి, కనిపించని ఫ్యాక్టర్స్ ఎన్నో బ్యాక్ గ్రౌండ్ లో పని చేస్తూ ఉంటాయి. ప్రెజెంట్ సిచ్యువేషన్ ఎలా ఉందంటే.. డాలర్ తో పోలిస్తే రూపాయి వాల్యూ తగ్గినా పరేషాన్? తగ్గకపోయినా పరేషాన్ అన్నట్లుగా ఉంది. ఎందుకంటే పడితే ఒకరికి లాభం. పెరిగితే మరొకరి భారం. చెప్పాలంటే ఇంటర్నేషనల్ ఇన్వెస్టర్ల మధ్య రూపాయి నలిగిపోతోంది. అందుకే ఇప్పుడు డాలర్ విలువ 87 రూపాయల 8 పైసలుగా నమోదైంది. ఇది రూపాయి చరిత్రలోనే ఆల్ టైమ్ లో. ఒక్క డాలర్ 87 రూపాయలు అంటే తేలిగ్గా తీసుకోవడానికి లేదు. రంగంలోకి దిగాల్సిన పరిస్థితే కనిపిస్తోంది. అమెరికన్ డాలర్ తో పోలిస్తే రూపాయి వాల్యూ ఇంతలా తగ్గడానికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రెజెంట్ అయితే సిచ్యువేషన్ ను అబ్జర్వ్ చేస్తోంది ఆర్బీఐ. ఒక అంచనా ప్రకారం ఈ ఏడాది చివరి నాటికి ఒక డాలర్ వాల్యూ 90 రూపాయలకు చేరుతుందనీ అంటున్నారు. అలాగే సర్దుకుపోవడమా.. చక్రం తిప్పడమా అన్నది ఆర్బీఐ, మార్కెట్లు, ప్రభుత్వం చేతిల్లోనే ఉంటుంది. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్ లో ఏ పని చేయాలన్నా డాలర్ల రూపంలోనే చేయాలి. సో మన రుపీస్ ను ఎక్కువగా ఖర్చు చేయాలి. దీంతో ఒత్తిడి సహజంగానే పెరుగుతుంది. ప్రెజెంట్ రుపీ సిచ్యువేషన్ ను కేంద్రం అబ్జర్వ్ చేస్తోంది. అమెరికా డాలర్ విలువ 87ను దాటినా ఎలాంటి టెన్షన్ అవసరం లేదని ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్ కాంత పాండే అంటున్నారు. రూపాయి చుట్టూ జరుగుతున్న ఫ్యాక్టర్స్ పై ఆర్బీఐ ఫోకస్ పెంచిందంటున్నారు. డాలర్ తో పోలిస్తే రూపాయి ఎందుకు ఇంత క్షీణిస్తోందన్న మ్యాటర్ పై ఫోకస్ పెట్టి కొన్ని విషయాలు గుర్తించారు. ఫారిన్ ఇన్వెస్టర్లు దేశీయ స్టాక్స్ అమ్మేసి, నిధులు తీసుకెళ్లిపోతున్నారు. అందుకే రూపీ మారకపు రేటుపై ఒత్తిడి పెరుగుతోందంటున్నారు ఆర్థిక శాఖ కార్యదర్శి. అమెరికా ఆర్థిక వ్యవస్థ స్ట్రాంగ్ గా మారి ఉద్యోగ కల్పన పెరిగింది. నిరుద్యోగం తగ్గింది. సో అక్కడి వడ్డీ రేట్లు నిలకడగా ఉన్నాయి. అందుకే ఫారిన్ ఇన్వెస్టర్లంతా అమెరికా డాలర్ బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఇంట్రెస్ట్ చూపుతుండడంతో మనలాంటి దేశాల నుంచి ఇన్వెస్ట్ మెంట్స్ తీసేసి అక్కడ పెడుతున్నారన్న మాట. జనవరిలో ఏకంగా 48 వేల కోట్లు వెనక్కు పట్టుకెళ్లారు. దీంతో డాలర్ కు డిమాండ్ పెరిగి, రూపాయి డౌన్ అవుతోంది. అటు ముడి చమురు రేట్లు పెరగడం, దాంతో పాటే మన బిల్లు కూడా పెరిగి రూపాయిపైనే ఒత్తిడి పడుతోంది. ఇదే కాదు మనదేశంలో ద్రవ్యోల్బణం పెరిగింది. ఆర్థిక పరిస్థితులు బాగా లేవు. ఇది మరో కారణం. అటు రుపీ వాల్యూ తగ్గడంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పార్లమెంటుకు లేటెస్ట్ గా జవాబు ఇచ్చారు. రూపాయి విలువను మార్కెట్టే నిర్ణయించాలన్నారు. డాలర్‌తో పోలిస్తే, రూపాయి వాల్యూ ఇంతే ఉండాలన్న టార్గెట్ ఏమీ పెట్టుకోలేదన్నారు. సో సెంట్రల్ గవర్నమెంట్ స్టాండ్ క్లియర్ గా ఉంది. లెట్స్ వెయిట్ అండ్ సీ అని చూస్తున్నారు. మనదేశం చమురు అవసరాల కోసం చాలా వరకు దిగుమతులపైనే ఆధారపడుతోంది. అలాగే ఎలక్ట్రానిక్ గూడ్స్, యంత్ర పరికరాలనూ చాలా వరకు దిగుమతి చేసుకోవాల్సిందే. వాటన్నింటికీ డాలర్లలోనే చెల్లింపులు జరపాలి. అలా చేయడం వల్ల మన ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధిపై ఎఫెక్ట్ పడుతుంది. అలాగే దిగుమతి చేసుకునే వంట నూనెలు, సహజవాయువు, బంగారం, లగ్జరీ కార్లు, గడియారాలు కొనాలన్నా చాలా మోతెక్కిపోతాయి. ద్రవ్యోల్బణం పెరిగి, ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది. దీని ఫలితంగా నిత్యావసరాల ధరలు పెరుగుతాయి. ఫారిన్ కరెన్సీలో లోన్లు తీసుకున్న కంపెనీలకు భారం పెరుగుతుంది. వడ్డీ, అసలు తిరిగి చెల్లించడం చాలా కష్టమవుతుంది. దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే వ్యాపార సంస్థల లాభాల్లో కోత పడుతుంది. ఖర్చులు తడిసిమోపెడవుతాయి. స్టాక్‌మార్కెట్లలో తీవ్ర ఒడిదొడుకులతో ఇన్వెస్టర్లకు భారీ నష్టాలు తప్పవు. ఇవే కావు.. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా వంటి దేశాలకు ఉన్నత చదువుల కోసం తమ పిల్లలను పంపే తల్లిదండ్రులపై భారం చాలా పెరుగుతుంది. యూనివర్సిటీ ఫీజులు, పిల్లల రోజువారీ ఖర్చుల కోసం ఎక్కువ రూపాయలు పెట్టి వాటిని డాలర్లుగా మార్చి పంపాలంటే తడిసి మోపెడవుతుంది. ఇది భారతీయ తల్లిదండ్రులకు పెను భారమే. లోన్లు, ఇతర అప్పులు ఎక్కువ చేయాల్సి వస్తుందన్న మాట. డాలర్ తో రూపాయి విలువ తగ్గితే మన దేశం నుంచి వస్తువులు, సర్వీసెస్ ఎక్స్ పోర్ట్స్ చేసేవారికి మాత్రం లాభం జరుగుతుంది. మన దేశం నుంచి ఐటీ సేవల ఎగుమతులు చాలా ఎక్కువ. మెడిసిన్స్, వజ్రాభరణాలు, దుస్తులు, ఇంజినీరింగ్ విడిభాగాలు, ఉత్పత్తులు ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. ఈ రంగాల కంపెనీలు మాత్రం ఎక్కువ ఆదాయాలు, లాభాలు నమోదు చేసే వీలుంటుంది. అంటే రూపాయి విలువ తగ్గితే అంతర్జాతీయ మార్కెట్లో మన ఎగుమతులు చాలా తక్కువ ధరలకు లభించి సరకులకు గిరాకీ పెరుగుతుంది. అంటే బయటి వారు ఒక డాలర్ పెడితే ప్రస్తుత లెక్క ప్రకారం 87 రూపాయలకు ఇచ్చినట్లు లెక్క. ఆ లెక్కన మన వస్తువులు కొనే వారికి చాలా బెనిఫిట్ జరుగుతుంది. అదే సమయంలో మన వాళ్లకు ఆర్డర్స్ కూడా పెరుగుతాయి. మరోవైపు విదేశాల్లో ఉద్యోగ, వ్యాపారాలు చేస్తున్న మనవారు, మనదేశంలోని వారి కుటుంబీకులకు పంపే నగదు వాల్యూ పెరుగుతుంది. అంటే అమెరికాలో ఉద్యోగం చేస్తున్న మనవాళ్లు 1150 డాలర్లు పంపితే ఇండియాలో అది లక్ష రూపాయల వాల్యూకు సమానం అన్న మాట. చాలా డిఫరెన్స్ ఉంది. సో అక్కడి వాళ్లు పంపితే ఇక్కడి వారి సంబంధీకుల కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఫైనల్‌గా డాలర్ తో రూపాయి వాల్యూ తగ్గితే లాభాల కన్నా నష్టాలే ఎక్కువ. అంటే ఎక్కువ మందిపై సరుకుల ధరలు పెరిగి ఎఫెక్ట్ చూపుతుందన్న మాట. అయితే డాలర్ కు ఆల్టర్నేట్ పేమెంట్స్ చేసేందుకు ఇండియా మొదటి నుంచి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అదే సమయంలో రూపాయి కరెన్సీని ఇంటర్నేషనల్ లెవెల్ లో నిలిపే ప్రయత్నాలు అంతగా వర్కవుట్ కావడం లేదు. అన్ని దేశాల బ్యాంకుల కరెన్సీ నిల్వల్లో 60 శాతం వాటా డాలర్లదే ఉంటుంది. ఆ నిల్వలు ఆయా దేశాల సొంత కరెన్సీల వాల్యూపైనా ఎఫెక్ట్ చూపుతాయి. కేంద్ర ప్రభుత్వం రష్యా, యూఏఈలతో పాటు మరికొన్ని దేశాలతో రూపాయల్లో ట్రేడ్ మొదలుపెట్టింది. డాలర్‌పై ఆధారపడటం తగ్గితే డాలర్ నిల్వలను భారీగా మెయింటేన్ చేయాల్సిన పరిస్థితి తప్పుతుంది. రూపాయికి అంతర్జాతీయ కరెన్సీగా గుర్తింపు సాధించడానికి కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నా, అది అంతగా వర్కవుట్ కావడం లేదు. డాలర్, యూరోల మాదిరిగా రూపాయి అందరి ఆమోదం పొందకపోవడమే కారణం. భారత్‌కు భారీ వాణిజ్య లోటు కూడా ఉంది. దీంతో మన రూపాయి విలువపై నెగెటివ్ ఇంపాక్ట్ చూపుతోంది. పైగా డాలర్‌ను వదిలేయడం రష్యా, చైనా వంటి వాటితో పోలిస్తే ఇతర దేశాలకు అనుకున్నంత ఈజీ కాదు. రూపాయిని కాపాడుకోవాలంటే కేంద్రం చేయాల్సింది చాలా ఉంది. దేశంలోనే ఇండస్ట్రియల్ ప్రొడక్టివిటీస్ పెంచాలి. స్వదేశంలో పరిశ్రమలకు ఊతమివ్వాలి. ఎగుమతులను ప్రోత్సహించాలి. ఫారిన్ ఇంపోర్ట్స్ పై ఆధారపడడం తగ్గించాలి. దాంతో డాలర్‌కు గిరాకీ తగ్గి వాణిజ్య లోటు దిగి వస్తుంది. సోలార్, విండ్ వంటి పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచి చమురు దిగుమతులను భారీగా తగ్గించాలి.

# ఇక జగన్ 2.0

విజయవాడ, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పటి నుండి మరో లెక్క.. నాలో కూడ మార్పు వచ్చింది. నేనేంటో చూపిస్తా.. జగన్ 2.నీను చూడబోతున్నారంటూ మాజీ సీఎం జగన్ సంచలన కామెంట్స్ చేశారు. ప్రజల కోసం పని చేస్తే ఎలా ఉంటుందో చూపించామని, ఇప్పుడు కార్యకర్తల కోసం పని చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తానని అన్నారు వైసీపీ అధినేత జగన్ అన్నారు. బెజవాడ వైసీపీ కార్పోరేటర్లతో సమావేశమైన జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎన్నికల సందర్భంగా చెప్పినట్టుగానే పథకాలు అమలు చేయలేక చంద్రబాబు చేతులు ఎత్తేస్తున్నారని ఎద్దేవా చేశారు. లండన్ నుంచి వచ్చిన తర్వాత తొలిసారిగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో నేతలను ఉద్దేశించి జగన్ మాట్లాడారు. ఈ సమావేశంలోనే ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తల కోసం ఇకపై గట్టిగా పని చేస్తాను అని చెబుతూనే తప్పుడు కేసులు పెట్టిన వారిపై ప్రైవేటు కేసులు పెడతానంటూ వార్నింగ్ ఇచ్చారు. తాము అధికారంలో ఉన్నప్పుడు పాలనపై ఫోకస్ పెట్టి కార్యకర్తలను విస్మరించిన వాట వాస్తవమేనని ఇకపై అలా జరగదని హామీ ఇచ్చారు. ఇప్పుడు చంద్రబాబు పెట్టిన కష్టాలు, బాధలు చూస్తున్నామని కచ్చితంగా అన్నింటికీ బదులు తీర్చుకుంటామని అన్నారు. అధికార పార్టీ నాయకులు దొంగ కేసులు పెడుతున్నారని, బెదిరిస్తున్నారని అయినా ఎవరూ భయపడొద్దని భరోసా ఇచ్చారు. ఈసారి కచ్చితంగా అధికారంలోకి వస్తామని జగన్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 30 ఏళ్లు పరిపాలిస్తామన్నారు. విలువలు విశ్వసనీయతతో రాజకీయాలు చేస్తున్నామని వాటిని ప్రజలు గుర్తిస్తున్నారని 9 నెలలు అయిన చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇలా జరుగుతుందని ఎన్నికల ప్రచారంలోనే చెప్పానని గుర్తు చేసారు జగన్. ఇప్పుడు అన్నీ ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ఏరులై పారుతోందని ఊరికో బెల్టుషాపు నడుస్తోందని వాటినే ఎమ్మెల్యేలు నడిపిస్తున్నారని ఆరోపించారు జగన్. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఏ పని కావాలన్నా ఎమ్మెల్యేల నుంచి చంద్రబాబు వరకు ముడుపు చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు ఉంటాయని కేసులు పెడతారని వాటిని చూసి భయపడిపోవద్దని అన్నారు జగన్. అలాగని వ్యక్తిత్వాన్ని కోల్పోవద్దని సూచించారు. అందుకు తానే ఉదాహరణ అని అన్నారు జగన్. టీడీపీ కాంగ్రెస్ కలిసి తనపై అక్రమ కేసులు పెట్టి 16 నెలలు జైల్లో కూడా ఉంచారని తర్వాత ఏం జరిగిందో అందరికి తెలుసని అన్నారు. ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. లోకల్ సంస్థల ఎన్నికల్లో ఎవరూ సాధించలేని విజయాలను వైసీపీ సొంతు చేసుకుందని వారిలో కొందర్ని కూటమి ప్రభుత్వం ప్రలోభాలు పెట్టి లాక్కుంటుందని అన్నారు జగన్. కొందరు మాత్రం వైసీపీకి మద్దతుగా నిలబడ్డారని గుర్తు చేశారు. అలా నిలబడిన వారిని చూసి గర్వపడుతున్నాను అన్నారు. ఇదంతా ప్రజల సహకారంతోనే సాధించామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారమన్నారు. ఎప్పుడు ఏ పథకం ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామన్నారు. కరోనా లాంటి పరిస్థితుల్లో కూడా సాకులు చెప్పకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు జగన్. అందుకే వైసీపీ నేతలు, కార్యకర్తలు సగర్వంగా ప్రజల మధ్యకు వెళ్లగలుగుతున్నారని జగన్ అన్నారు. అన్ని కష్టాల్లో ప్రజలకు అండగా ఉండటంతో కాలర్ ఎగరేసుకొని తిరగుతున్నామని చెప్పుకొచ్చారు. గెలిచిన 9 నెలలే అవుతున్నా ప్రజల మధ్యకు వెళ్లలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు గురించి అడుగుతున్నారని తెలిపారు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసు రాజ్యం నడుపుతున్నారని ఆరోపించారు జగన్. చంద్రబాబు నైజం ప్రజలకు పూర్తిగా అర్థమవుతుందని అందుకే వచ్చే ఎన్నికల నాటికి ఊహించని మెజార్టీతో వైసీపీ అధికారంలోకి వస్తుందన్నారు. జమిలీ ఎన్నికలు అంటున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా విశ్వసనీయతతో ప్రజల ముందుకు వెళ్దామన్నారు. ఈసారి జగనన్న 2.0 చూస్తారని అన్నారు. కార్యకర్తల కోసం జగన్ పని చేస్తే ఎలాఉంటుందో చూస్తారని అన్నారు. కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు చూసిన తర్వాత అండగా ఉండాలని నిర్ణయించుకున్నానని అన్నారు. తప్పుడు కేసులు పెట్టే వాళ్లపై ప్రైవేటు కేసులు పెడతామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతినెలా సంక్షేమ పథకాలను అమలు చేశామని, సూపర్ సిక్స్ అంటూ ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. జనంలోకి కూటమి నేతలు వెళితే అసలు విషయం వారికి తెలుస్తుందని జగన్ అన్నారు. ఇలా విదేశీ పర్యటన ముగించుకున్న జగన్.. తొలిసారిగా విజయవాడ కార్పొరేటర్లతో, ముఖ్య నాయకులతో సమావేశమై చేసిన ప్రసంగం ఏపీలో పొలిటికల్ హాట్ టాపిక్ గా మారింది.



# ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ

కడప, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

కడప జిల్లాలో బీజేపీ ఉనికి నామమాత్రంగా ఉంటుంది. అయినా కూటమి లెక్కలు కలిసి వచ్చి ఆ జిల్లాకు చెందిన ఇద్దరు కీలక నేతలు బీజేపీ ప్రజాప్రతినిధులుగా గెలిచారు. సీనియర్లు అయిన ఆ ఎమ్మెల్యే, ఎంపీలు ఒకే అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వారైనప్పటికీ వారి మధ్య సఖ్యత లేకుండా పోయింది.. నువ్వా నేనా అన్నట్లు కత్తులు దూసుకుంటూ ఆధిపత్యపోరు కొనసాగిస్తున్నారు. ఎక్కడో గెలిచిన ఎంపీ జిల్లాకు వచ్చి ఎమ్మెల్యే వర్గంపై పెత్తనం చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఎవరా నాయకులు? ఆ నియోజకవర్గంలో అసలేం జరుగుతుంది? కమలం పార్టీలో అంతలావు కీచులాటలకు కారణమేంటి? కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో పాలిటిక్స్ ఎప్పుడు హాట్ హాట్‌గానే ఉంటాయి. ఏదో ఒక సంచలనానికి కారణమవుతుంటాయి. ఇప్పుడు ఇక్కడ ఒకే పార్టీకి చెందిన ఇద్దరు నేతలు ఢీ అంటే ఢీ అంటుండటం నియోజకవర్గంలో కాక రేపుతోంది. జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే అయిన దేవగుడి ఆదినారాయణరెడ్డిది ఒకప్పుడు ఫ్యాక్షన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఫ్యామిలీ. ఉత్తరాంధ్రలోని అనకాపల్లి ఎంపీగా బీజేపీ నుంచి గెలిచిన సీఎం రమేష్ కాంట్రాక్టర్ అయిన బిగ్‌షాట్. ఇప్పుడు ఆదినారాయణ రెడ్డి, సీఎం రమేష్‌లు మధ్య విభేదాలు నియోజకవర్గ రాజకీయాల్లో హీట్ పెంచేస్తున్నాయి. ఈ ఇద్దరు కమలం పార్టీ నుండి తొలిసారి పోటీ చేసి గెలిచిన వారే. వారిద్దరి స్వగ్రామాలు జమ్మలమడుగు నియోజకవర్గంలోనే ఉండటం విశేషం. దేవగుడి ఆదినారాయణ రెడ్డి స్వగ్రామం జమ్మలమడుగు.. సీఎం రమేష్ నాయుడు స్వగ్రామం ఎర్రగుంట్ల దగ్గర పొట్లదుర్తి. పొత్తులో భాగంగా అనకాపల్లి ఎంపీ బీజేపీ టికెట్ దక్కించుకున్న సీఎం రమేష్ అనకాపల్లికి వెళ్లి తక్కువ కాలంలోనే అక్కడ చక్రం తిప్పి విజయం సాధించారు. అనకాపల్లి ఎంపీగా ఉన్న సీఎం రమేశ్ జమ్మలమడుగు నియోజకవర్గంలోని విషయాలపై ఫోకస్ పెట్టడం హాట్ టాపిక్ అయి కూర్చుంది. ఆయన దూకుడుతో సొంత పార్టీ ఎమ్మెల్యే అయిన ఆదినారాయణరెడ్డి అసంతృప్తిగా ఉన్నారట.

ఈనెల 2న కడప జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సీఎం రమేశ్ లేఖ రాయడం ఇద్దరి మధ్య పెద్ద రచ్చకు దారి తీసింది. జమ్మలమడుగు నియోజకవర్గంలో నకిలీ మద్యం, మట్కా జూదం విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని.. వాటిని నిలువరించాలంటూ జిల్లా అధికారులకు సీఎం రమేశ్ లేఖ రాశారు. నియోజకవర్గంలో యథేచ్ఛగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. కాపురాల్లో చిచ్చుపెట్టే అలాంటి వాటిపైన వెంటనే యాక్షన్ తీసుకోవాని జిల్లా ఉన్నతాధికారులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఎంపీ రాసిన లేఖపై వెంటనే స్పందించిన జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు జమ్మలమడుగులోని క్లబ్బుని మూసివేశారు. దాంతో ఎమ్మెల్యే కి ఎంపీ కి మధ్య గ్యాప్ మరింత పెరిగిపోయిందన్న ప్రచారం జరుగుతుంది. సీఎం రమేష్ అధికారులకు రాసిన లేఖలో ఎక్కడా ఎమ్మెల్యే పేరును ప్రస్తావించకపోయినా.. నియోజకవర్గంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని లేఖలో ప్రస్తావించడం ద్వారా సీఎం రమేశ్ ఉద్దేశం ఏంటో అర్ధమవుతుందని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గీయులు గుర్రుగా ఉన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గానికి చెందిన దేవగుడి నాగేశ్వర్ రెడ్డి ఆ దందాలు నడుపుతున్నారని సీఎం రమేష్ లేఖలో పేర్కొన్నారు. ఇక్కడ ట్విస్ట్ ఏటంటే దేవగుడి నాగేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి దగ్గర బంధువే. దాంతో ఎంపీ ఫిర్యాదుతో ఎమ్మెల్యే ఇరుకున పడ్డట్లైంది. నియోజకవర్గంలో కాంట్రాక్టర్ల విషయంలోను ఎంపీ, ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ ఉందట. జమ్మలమడుగులో అదాని సంస్థ నిర్మిస్తున్న పవర్ ప్లాంట్ కూడా ఇద్దరి మధ్య విభేదాలకు మరింత కారణమైందట. అదానీ ప్లాంట్ పనులకు సీఎం రమేష్‌కు చెందిన సంస్థ సబ్ కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తుందంట. ఆ సంస్థ చేస్తున్న పనులకు ఎమ్మెల్యే వర్గం అడ్డం పడుతుందన్న ప్రచారం ఉంది. గతంలో ఆదానీ సంస్థ కార్యాలయంలో సిబ్బందిని ఎమ్మెల్యే వర్గీయులు బెదిరించడం హాట్ టాపిక్ మారింది. ఈ విషయంలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సీఎం చంద్రబాబుకు వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఆ క్రమంలో ఎంపీ సీఎం రమేష్ అధికారులకు లేఖ రాయడం? అధికారవర్గం వేగంగా చర్యలు తీసుకోవడం ఎమ్మెల్యే వర్గీయులకు మింగుడు పడటం లేదంట. పేకాట క్లబ్బులు మూయించడం ఓకే అయినా.. ఒకే పార్టీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యే మధ్య వార్ ఎటు నుంటి ఎటు దారి తీస్తుందో అన్న ఆందోళన నియోజకవర్గ వాసుల్లో కనిపిస్తుంది. కూటమి పెద్దలు తక్షణం జోక్యం చేసుకుని పరిస్థితులు సెట్‌రైట్ చేయకపోతే.. ఫ్యాక్షన్ ప్రభావం తగ్గుతున్న జమ్మలమడుగులో పరిస్థితులు చేతులు దాటిపోయే ప్రమాదం ఉందని స్థానికులు బెంబేలెత్తుతున్నారు.

# వివేకా హత్య కేసులోకదలిక

కడప, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

మాజీ సీఎం వైఎస్ జగన్ బాబాయి వైఎస్ వివేకా హత్య కేసు కీలక మలుపు తిరిగింది. మాజీ ఎంపీ వివేకా హత్య కేసు రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా జరిగిన కీలక పరిణామంతో ఈ కేసు ప్రస్తుతం వార్తల్లో నిలిచింది. వివేకా హత్య కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి ఫిర్యాదుతో ఏకంగా ముగ్గురు పోలీస్ అధికారులపై కేసు నమోదు కావడం విశేషం. వివేకా హత్య కేసులో దస్తగిరి అప్రూవర్ గా మారిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి దస్తగిరిని పోలీసులు కడప సెంట్రల్ జైలుకు 2023లో తరలించారు. ఆ సమయంలో సీబీఐ ఎస్పీ రామ్ సింగ్ కేసు దర్యాప్తు సాగించారు. అయితే దస్తగిరిని జైలులో ఇదే కేసు నిందితుడు దేవిరెడ్డి శంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డి కలిసి మభ్యపెట్టినట్లు దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను ఈ కేసుకు సంబంధించి అబద్ధాలు చెప్పాల్సి వచ్చిందని చెప్పాలని, రామ్ సింగ్ కు వ్యతిరేకంగా మాట్లాడాలని చైతన్య రెడ్డి రూ. 20 కోట్లు ఆఫర్ చేసినట్లు దస్తగిరి ఫిర్యాదు చేశారు. అలాగే తనను కొందరు పోలీస్ అధికారులు, నిందితులకు సపోర్ట్ చేయమని ఒత్తిడి తెచ్చినట్లు కూడ దస్తగిరి ఫిర్యాదు చేయడంతో సంచలనంగా మారింది. తాజాగా పోలీసులు వివేకా హత్య కేసుపై దృష్టి సారించిన నేపథ్యంలో, దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదు తెరమీదికి వచ్చింది. దీనితో జమ్మలమడుగు డిఎస్పీగా గతంలో పనిచేసిన నాగరాజు, గతంలో ఎర్రగుంట్ల సీఐగా పనిచేసిన ఈశ్వరయ్య, కడప జైలు సూపర్డెంట్ ప్రకాష్ , డాక్టర్ చైతన్య రెడ్డిలపై పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. పులివెందుల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏకంగా ముగ్గురు పోలీసు అధికారులపై కేసు నమోదు కావడం ఇప్పుడు సంచలనంగా మారింది. కాగా ఇటీవల వివేకా హత్య కేసు గురించి మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఢిల్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. వివేకా మరణించిన సమయంలో తాను అవినాష్ రెడ్డికి ఫోన్ చేశానని, అయితే అవినాష్ రెడ్డి ఫోన్ వేరొకరికి ఇవ్వగా.. గుండెపోటుతో మృతి చెందినట్లు తనకు ఫోన్ లో తెలిపారని సాయి రెడ్డి తెలిపారు. ఇలా సాయి రెడ్డి కామెంట్స్ చేసిన సమయంలో వివేకా హత్య కేసు వార్తల్లో నిలవగా.. తాజాగా దస్తగిరి ఫిర్యాదు తో మరో మారు ఈ కేసు హైలెట్ గా మారింది.

# జనసేన ఓవర్ కాన్ఫిడెన్స్...

తిరుపతి, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

జనసేన నేత నాగబాబు ఇటీవల చిత్తూరు జిల్లాలో చేసిన వ్యాఖ్యలను ఉదహరిస్తూ గతంలో ఉన్న వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా తమదే పదేళ్లు కాదు.. ముప్ఫయి ఏళ్లు పవర్ మనదేనని అనుకుంటారు. అలా అనుకోవడం వారి తప్పు కాదు. ఒక ఎన్నికల్లో గెలుపు చూసి మళ్లీ.. మళ్లీ గెలుపు తమదేనని భ్రమిస్తుంటారు. అది ఏ రాజకీయ పార్టీ నేతలకైనా ఉన్న ఒకే ఒక అవలక్షణం. కానీ ప్రజలు మార్పు కోరుకుంటే ఐదేళ్లు ముగిసిన తర్వాత తిరిగి ఓటమిని మూట కట్టుకోవడం సహజ పరిణామమే. ఎందుకంటే సహజంగా ప్రభుత్వంపై ఉండే వ్యతిరేకతతో పాటు అనేక అంశాలు గెలుపోటములపై ప్రభావం చూపుతాయి. విశ్వాసం ఉండవచ్చు కానీ అతి విశ్వాసం ఏ రాజకీయ పార్టీలో ఉండకూడదు. ప్రజల వద్ద ఒళ్లు దగ్గర పెట్టుకుని వ్యవహరించాలి. జాగ్రత్తగా మాట్లాడాలి. వారి మనోభావాలకు అనుగుణంగా వ్యవహరించాలి. కానీ ఐదేళ్లు తిరగకముందే పార్టీని 2019 ఎన్నికల్లో ప్రతిపక్షానికి పరిమితం చేశారు. ఇక 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్ కూడా అధికారంతో కొంత విర్రవీగారు. మరో ముప్ఫయి ఏళ్లు తనదేనని అధికారం అని జగన్ కలలు కన్నారు. కానీ మొన్నటి ఎన్నికల్లో ఏమైంది. బలమైన నేతలు కూడా ఓటమి పాలయ్యారు. సంక్షేమ పథకాలు పనిచేయలేదు. జనం అభివృద్ధివైపు చూశారు. టీడీపీ నుంచి అనేక మంది నేతలు బయటకు వెళ్లారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వన్ సైడ్ విజయం సాధించింది. దీంతో ఇక తమకు తిరుగులేదని ఫ్యాన్ పార్టీ నేతలు విర్రవీగిన విషయాన్ని ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు. 2019 ఎన్నికల తర్వాత జనసేన నుంచి పేరున్న నేతలు పార్టీని వీడి వెళ్లారు. చివరకు పార్టీలో పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ మాత్రమే మిగులుతారేమోనన్న భయం ఆ పార్టీ క్యాడర్ లో కలిగింది. కానీ అనూహ్యంగా 2014 ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించింది. ఇప్పుడు అదే పరిస్థితి వైసీపీకి వచ్చింది. వైసీపీ నుంచి అనేక మంది నేతలు వెళ్లిపోతున్నారు. జగన్ ను కాదని బయటకు వెళ్లి అధికార పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. కానీ ఈ పరిస్థితి ఎల్లకాలం ఉంటుందని అనుకోలేమని నాగబాబు తెలుసుకోవాల్సి ఉంటుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. కేవలం మూడు పార్టీలు కలసినంత మాత్రాన గెలుపు గ్యారంటీ అని చెప్పలేం. మరో వైపు ఎవరికీ భయపడమని చెప్పడం పై కూడా నెట్టింట సెటైర్లు వినిపిస్తున్నాయి. వైఎస్ కు భయపడే పెద్దన్నయ్య కాంగ్రెస్ లో ప్రజారాజ్యాన్నివిలీనం చేశారని, జగన్ కు భయపడే తమ్ముడు టీడీపీతో జత కట్టాడని, ఒంటరిగా పోటీ చేసి ధైర్యం నిరూపించుకోవాలని సవాళ్లు విసురుతున్నారు. ఎందుకంటే మొన్నటి ఎన్నికల్లో అధికారంలో లేరు కాబట్టి క్యాడర్ నుంచి లీడర్ల వరకూ అందరూ అధికారం తమకు వస్తే పదవులు వస్తాయని భ్రమించారు. తమ దశతిరుగుతుందని నమ్మారు. కానీ అందరికీ ఏ పార్టీ అవకాశం ఇవ్వలేదు. దీంతో అసంతృప్తి పెరుగుతుంది. 2024 ఎన్నికల తరహాలో మూడు పార్టీల క్యాడర్ కలసి పనిచేస్తుందన్న గ్యారంటీ లేదు. జగన్ పార్టీకి నలభై శాతం ఓట్లు వచ్చిన సంగతిని ఎవరూ విస్మరించకూడదు. ఒంటరిగా పోటీ చేసి ఆ స్థాయిలో ఓటింగ్ శాతం తెచ్చుకోవడం అంటే ఆషామాషీ కాదు. ఈ విషయం రాజకీయాలు తెలిసిన వారికి ఎవరైనా అర్థమవుతుంది. అందుకని అధికారం ఉంది కదా? అని బీరాలు పోతే చివరకు నష్టం జరిగేది మనకేనని నాగబాబు గుర్తిస్తే మంచిదని సోషల్ మీడియాలో సెటైర్లు వినపడుతున్నాయి. అలాగే ఒక సామాజికవర్గాన్ని ఎవరైనా కించపరిస్తే వారంతా ఏకమవ్వడం గ్యారంటీ అన్న వ్యాఖ్యలు కూడా కనిపిస్తున్నాయి.

# ఇక తెలుగులో జీవోలు

విజయవాడ, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులను (జీవోలు) ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయాలని నిర్ణయించింది. సాధారణ పరిపాలన శాఖ అన్ని శాఖలకు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ముందుగా ఇంగ్లీష్‌లో ఉత్తర్వులు జారీ చేసి, వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, అనంతరం రెండు రోజుల్లోగా అవే ఉత్తర్వులను తెలుగులోనూ జారీ చేయాలని సూచించింది. అనువాద ప్రక్రియ కోసం డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. తెలుగు భాష ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, 98% మంది తెలుగు మాట్లాడే రాష్ట్రంలో ప్రభుత్వ ఉత్తర్వులు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ఇది భాషా సమగ్రతకు తోడ్పడుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఇటీవల విజయవాడలో నిర్వహించిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో కూడా పాలనా వ్యవహారాలు తెలుగులో జారీ చేయడం అవసరమని తీర్మానించారు. తాజాగా తీసుకున్న నిర్ణయం తెలుగు కవులు, రచయితల నుండి ప్రశంసలు పొందుతోంది. తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది ఏపీ హోం శాఖ. ఈ నిర్ణయాన్ని అమలు చేసే మొదటి చర్యగా, హోం శాఖ తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది. ఇది ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాలను మరింత అవగాహన కలిగించే దిశగా తొలి అడుగు అని పేర్కొంది. ప్రభుత్వ జీవోలు తెలుగులో విడుదల కావడంతో, ప్రజలు వాటిని సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ విధంగా, ప్రభుత్వ ఉత్తర్వులను ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన పెరగడమే కాకుండా, భాషా సమగ్రతకు కూడా తోడ్పడుతుందంటున్నారు భాషా అభిమానులు.

## ఉప ఎన్నికల్లో కూటమి మార్క్ విధ్వంసం..

### ప్రచారాస్త్రం చేసుకుంటున్న వైసిపి

విజయవాడ, ఫిబ్రవరి 6

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఉప ఎన్నికలు జరిగాయి. వివిధ కారణాలతో ఖాళీ అయిన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్ పోస్టులకు గత రెండు రోజులుగా ఎన్నికలు జరిగాయి. అయితే మొత్తం పది చోట్ల ఎన్నికలు జరగగా.. అన్నిచోట్ల టిడిపి కూటమి హవా నడిచింది. ఎన్నికలకు ముందు చాలామంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు కూటమి వైపు మొగ్గు చూపారు. మరోవైపు ఎన్నికల ఫలితాల అనంతరం కూటమి గెలిచేసరికి మరికొందరు చేరిపోయారు. దీంతో ఎక్కడికక్కడే డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు రాజీనామా చేశారు. కూటమి ప్రభుత్వానికి మార్గం చూపారు. ఇంకోవైపు తిరుపతి వంటి చోట్ల కూటమి విధ్వంసాలకు గురిచేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. కార్పొరేటర్ లను ప్రలోభ పెట్టి గెలుచుకున్నారని వైసిపి ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీలతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా ఆశలు వదులుకుంటోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బహిష్కరణ ఉభయగోదావరి, కృష్ణ- గుంటూరు కు సంబంధించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయిన సంగతి తెలిసిందే. మరోవైపు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక సైతం జరగనుంది. అయితే ఎన్నికలు సైతం సవ్యంగా జరగవని వైసిపి అభిప్రాయపడుతోంది. ఇప్పటికే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించింది వైసిపి. మరోవైపు తెలుగుదేశం పార్టీ తన అభ్యర్థులను సైతం సిద్ధం చేసింది. గత రెండు రోజులుగా మున్సిపాలిటీలకు సంబంధించి ఉప ఎన్నిక వివాదాలకు దారి తీసిన సంగతి తెలిసిందే. దీంతో విధ్వంసం సృష్టించి.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి కూటమి 10 నెలల మున్సిపల్ పాలకవర్గాలను కైవసం చేస్తుందని వైసిపి ఆరోపిస్తోంది. ముమ్మందు స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా ఉంటాయో టిడిపి కూటమి చేసి చూపించిందని చెబుతోంది. అయితే మునిసిపల్ ఉప ఎన్నికలకు సంబంధించి కూటమి వ్యవహరించిన తీరుపై పోరాటం చేయాలని వైసిపి భావిస్తోంది. వైసిపి హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను వైసిపి ఏకపక్షంగా కైవసం చేసుకుంది. కేవలం తాడిపత్రి మున్సిపాలిటీకి మాత్రమే తెలుగుదేశం పార్టీ పరిమితం అయింది. చివరకు చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం మున్సిపాలిటీ సైతం వైసిపి ఖాతాలో పడింది. అయితే అప్పట్లో విధ్వంసం సృష్టించి ఎన్నికల్లో గెలిచారని అప్పటి ప్రతిపక్షం టిడిపి ఆరోపించింది. అటు తర్వాత వచ్చిన జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరించింది తెలుగుదేశం. వ్యవస్థలను అడ్డం పెట్టుకొని వైసీపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని అప్పట్లో ఆరోపించింది టిడిపి. అప్పట్లో టిడిపీ చేసుకున్న ప్రచార అస్త్రాలను ఇప్పుడు వినియోగించుకుంటుంది వైసిపి. ఏపీలో ముమ్మందు ఎలాంటి ఎన్నికలు జరిగినా.. అవి విధ్వంసంతో గెలుచుకున్నవి అవుతాయని వైసిపి ప్రచారం చేస్తోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విపక్షం లేకుండా చేయాలన్నదే టిడిపి కూటమి ప్లాన్ అని ప్రచారం చేయడం ప్రారంభించింది. రాష్ట్రంలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు తాము అందుకే దూరం కావాల్సి వచ్చిందని కూడా ప్రజల మధ్యకు తీసుకెళ్తోంది. అటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా సవ్యంగా జెరిపి అవకాశం లేదని అనుమానిస్తోంది. మొత్తానికైతే వైసీపీకి ఒక కొత్త ప్రచార అస్త్రం దొరికింది.

# పక్కా ప్లాన్ తో లోకేష్

విజయవాడ, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

మంగళగిరి ఎమ్మెల్యే. ప్రభుత్వంలో కీలక శాఖకు మంత్రి. అక్కడి వరకే పరిమితం కావడం లేదు మినిస్టర్ నారా లోకేశ్. అలా అని మిగతా మంత్రుల శాఖల్లో వేలు పెట్టడం లేదు. డామినేషన్ చూపించట్లేదు. హడావుడి, హంగామా అసలే లేదు. రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో వరుస పెట్టి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిశారు. ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసి.. డిఫెన్స్ పరికరాల తయారీ యూనిట్లు నవ్యాంధ్రకు వచ్చేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ అయి విద్యారంగంలో రాష్ట్రానికి అవసరమైన సహకారం, న్యూ ఎడ్యుకేషన్ పాలసీపై డిస్కస్ చేశారు. నిధులు, పెట్టుబడుల కోసం ఏపీ ప్రభుత్వం తరఫున ప్రయత్నాలు చేస్తున్నారు లోకేశ్. బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రులు కూడా చంద్రబాబు వారసుడిగా, ఏపీ మంత్రిగా లోకేశ్ మంచి ప్రయారిటీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది. ప్రధాని మోదీ విశాఖ పర్యటనలోనూ లోకేశ్‌తో సెపరేటుగా మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిపోయినా ఇప్పటివరకు తనను ఎందుకు ప్రత్యేకంగా కలువలేదని అడిగారు. ఫ్యామిలీతో ఢిల్లీకి వచ్చి తనను కలవాలంటూ కూడా సూచించారు. ఇలా ప్రయారిటీ ఇస్తున్న నేపథ్యంలో లోకేశ్ ఢిల్లీ పర్యటన చర్చనీయాంశం అవుతోంది. అంతే కాదు హస్తిన టూర్‌లో లోకేశ్ ప్రశాంత్ కిశోర్‌తో భేటీ అయ్యారన్న టాక్ పొలిటికల్ డిస్కషన్ పాయింట్ అయింది. ఢిల్లీలోని సీఎం చంద్రబాబు అధికార నివాసంలో ప్రశాంత్ కిశోర్, లోకేశ్ భేటీ రెండు గంటల పాటు సాగిందని చెబుతున్నారు. ఏపీ రాజకీయాలపై చర్చించుకున్నారని అంటున్నారు. ఏపీలో ఎనిమిది నెలల కూటమి పాలనపై పబ్లిక్ టాక్ ఎలా ఉందో ఆరా తీశారట లోకేశ్. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తుండటంపైనా చర్చ జరిగిందట.



ఏపీలో కూటమి ప్రభుత్వం జనంలోకి మరింతగా వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై లోకేశ్‌కు కొన్ని సూచనలు చేశారట పీకే. టీడీపీ తన అధికారాన్ని మళ్ళీ నిలబెట్టుకోవాలన్నా వైసీపీ పుంజుకోకుండా ఎలాంటి స్ట్రాటజీపై పీకే సజెషన్స్ ఇచ్చారట. తన ఐడియాస్‌ను లోకేశ్‌తో షేర్ చేసుకున్నారట ప్రశాంత్ కిశోర్. లోకేశ్, పీకే భేటీలో తెలంగాణ పాలిటిక్స్ మీద కూడా డిస్కషన్ జరిగినట్లు టాక్. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో టీడీపీ స్కోప్ ఉందా..ఏయే జిల్లాల్లో టీడీపీకి పట్టుందనే అంశాలపై ఆరా తీశారట లోకేశ్. రాబోయే రోజుల్లో తెలంగాణ పాలిటిక్స్‌లో కింగ్ మేకర్‌గా ఉండాలని భావిస్తున్న టీడీపీ త్వరలోనే యాక్టివిటీని స్పీడ్ చేయాలనుకుంటుంది. రాబోయే ఉఊఓఅ ఎన్నికల్లో పోటీకి కూడా సైకిల్ పార్టీ ఆసక్తికగా ఉందట. అందులో భాగంగానే పీకేతో భేటీలో తెలంగాణ రాజకీయాలపై ఆరా తీశారట లోకేశ్.

# సౌమ్య...లోకల్...

విజయవాడ, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

కూటమి ప్రభుత్వంలో టీడీపీ ఎమ్మెల్యే పార్లమెంటు సభ్యుడి ఆదేశాలను ధిక్కరించారంటే అందుకు ఏదో పెద్ద కారణం ఉంటుంది. లేకుంటే ఎమ్మెల్యే వెనక బడా నేత ఎవరైనా ఉండి ఉంటారు. లేకుంటే ఒక ఎమ్మెల్యే అధిష్టానం ఆదేశాలను ధిక్కరించడం అనేది టీడీపీ చరిత్రలో జరగదు. పార్టీ అధినాయకత్వం నిర్ణయించిన వారిని కాదని తన వర్గానికే మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వాలంటూ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భీష్మించుకు కూర్చున్నారు. అంతటితో ఆగలేదు. ఎంపీ నిర్ణయాన్ని తప్పుపడుతూ తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దింపేందుకు సిద్ధమయ్యారు. ఇది ప్రస్తుతం టీడీపీలో హాట్ టాపిక్ గా మారింది. అయితే చివరికి పార్టీ నాయకత్వం నిర్ణయించిన అభ్యర్థి కృష్ణకుమారి గెలిచినట్లు ఆర్డీవో ప్రకటించారు. టీడీపీకి అనుకూలంగా పదహారు, వైసీపీకి మూడు ఓట్లు వచ్చాయి. కృష్ణకుమారి నందిగామ మున్సిపల్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. ఎంపీ నిర్ణయానికి చెక్ పెట్టగలిగారు. నందిగామ మున్సిపాలిటీలో పదమూడు మంది టీడీపీ వార్డు సభ్యులున్నారు. ఒక జనసేన సభ్యులున్నారు. అయితే నిన్ననే నందిగామ మున్సిపల్ ఎన్నిక జరగాల్సి ఉండగా విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్ని ఒక పేరును ఛైర్మన్ పదవికి ప్రతిపాదించారు. దీనికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాత్రం అంగీకరించలేదు. ఎంపీ కేశినేని చిన్న స్వర్ణలేత పేరును సిఫార్సు చేయగా, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాత్రం సత్యవతి పేరును ఖరారు చేశారు. దీంతో నిన్న జరగాల్సిన సమావేశం ఈ ఇద్దరి మధ్య ఏకాభిప్రాయం కుదరక పోవడంతో అధికారులు వాయిదా వేశారు. అధినాయకత్వం నచ్చ చెప్పినా తంగిరాల సౌమ్య ససేమిరా అనడంతో ఈరోజు ఆసక్తికరమైన విషయాలు చోటు చేసుకున్నాయి.. ఇదిలా ఉండగా ఈ ఇద్దరిని కాదని పార్టీ అధినాయకత్వం మరోపేరును సూచించింది. పార్టీ హైకమాండ్ కృష్ణకుమారి పేరును మున్సిపల్ ఛైర్మన్ పదవికి ఖరారు చేసింది. కృష్ణకుమారికే బీ ఫారం ఇచ్చేసింది. అయితే ఇందుకు కూడా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అంగీకరించలేదు. పదోవార్డు కౌన్సిలర్ స్వర్ణలతకు కాకుండా, ఇటు సత్యవతి కాకుండా కృష్ణకుమారికి పార్టీ హైకమాండ్ బీఫారం ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే వర్గీయులు అభ్యంతరం చెబుతున్నారు. తాను లోకల్ అని, తన మాటే చెల్లుబాటు కావాలని తంగిరాల సౌమ్య అంటున్నారు. తాను మద్దతు నిచ్చిన సత్యవతి చేత బీఫారం లేకుండానే నామినేషన్ వేయించడానికి సౌమ్య సిద్ధం కావడంతో నందిగామ టీడీపీ లో రచ్చ మొదలయిందనే చెప్పాలి. కానీ చివరి నిమిషంలో తంగిరాల సౌమ్య విరమించుకుని పార్టీ హైకమాండ్ నిర్ణయించిన అభ్యర్థి కృష్ణకుమారికి మద్దతిచ్చి ఎంపీపై పై చేయి సాధించినట్లయిందని సౌమ్య వర్గీయులు అంటున్నారు.

# వన్ టైమ్ టోల్ పాస్...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (న్యూస్ పల్స్)

జాతీయ రహదారులపై ప్రయాణించే మధ్యతరగతి, ప్రైవేట్ కార్ల యజమానులకు టోల్ ఛార్జీల వసూల నుంచి కొంత ఉపశమనం కల్పించేందుకు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ సరికొత్త ఆలోచన చేస్తోంది. ఇప్పటి వరకు ఎప్పుడు టోల్ రోడ్డు ఎక్కితే.. అప్పుడు టోల్ ఛార్జ్ వసులూ చేస్తున్నారు. ప్రయాణించే దూరం, వాహనం రకాన్ని బట్టి ఈ టోల్ ఉంటుంది. అయితే.. కొత్త విధానంలో వార్షిక టోల్ పాస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. ఇది.. మధ్యతరగతి వర్గాలకు, ప్రైవేట్ కార్ల యజమానుల లబ్ధి చేకూర్చనుంది.

కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రతిపాదిస్తున్న "వార్షిక టోల్ పాస్" ఆఫర్ ను తీసుకోవాలంటే.. కారు యజమానులు రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. పాస్ తీసుకున్నప్పటి నుంచి ఆ కారులో 12 నెలల పాటు దేశంలోని టోల్ రోడ్లపై అపరిమిత ప్రయాణం చేసే అవకాశం పొందుతారు. అదే తీరుగా.. "జీవితకాల పాస్" ఆప్షన్‌ను కూడా ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలుపుతున్నాయి. ఈ విధానంలో.. వాహన యజమానులు ముందుగానే రూ. 30 వేలు ముందస్తు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఈ ఆప్షన్ లో పాసు తీసుకున్న వారికి లైఫ్ టైమ్ అంటే.. 15 సంవత్సరాల పాటు టోల్ పాస్ పొందవచ్చు. జాతీయ రహదారుల ద్వారా ప్రయాణించే ప్రైవేట్ కార్ల యజమానులకు నెలవారీ పాస్‌లు అందిస్తున్నారు. వాళ్లు తీసుకున్న ఫాస్ట్ ట్యాగ్ లోనే ఈ సౌకర్యం కల్పించగా.. ఇందుకోసం నెలకు రూ. 340 చెల్లించాల్సి ఉంటుంది. అంటే సంవత్సరానికి ఒక్కో కారు యజమాని రూ. 4,080 చెల్లిస్తున్నట్లు. అలాంటి వాళ్లంతా.. ఈ కొత్త ఆఫర్ ద్వారా రూ. 3,000 తోనే, 12 నెలల పాటు టోల్ రోడ్లపై అపరిమిత ప్రయాణం చేసే అవకాశం కల్పిస్తారని సమాచారం. అంటే.. ఏడాదికి రూ. 1,080 ఆదా చేసుకోవచ్చు. ఈ కొత్త ఆఫర్ ను సైతం ఫాస్టట్యాగ్ సిస్టమ్‌లోనే అమలు చేయనున్నారు. ఇప్పుడు వాడుతున్న ఫాస్ట్ ట్యాగ్ లోనే సరికొత్తగా ఏడాది, లైఫ్ టైమ్ ఆఫర్లను జోడించనున్నారు. ఫాస్టట్యాగ్ ద్వారా ఆ వివరాలు ఆటోమేటిక్‌గా గుర్తించనున్నారు. ఇది నిత్యం టోల్ రోడ్లపై తిరిగే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది. దేశంలో టోల్ రోడ్లు, వసూలు చేస్తున్న టోల్ రుసుములపై కొంత అసంతృప్తి ఉన్న విషయం అందరికీ తెలుసు. అందుకే.. కేంద్రం సైతం క్రమంగా టోల్ వసూళులో కొత్త విధానాలు, ఆఫర్లు ప్రకటిస్తోంది. ప్రస్తుత ఆలోచన కార్యరూపం దాల్చితే.. హైవే వినియోగదారులకు టోల్ ఛార్జుల నుంచి మరింత ఉపశమనం కలుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయంపై ఇటీవల ప్రకటన ఇచ్చారు, ప్రైవేట్ కార్ల యజమానులకు వీలుగా, సౌకర్యం కలిగించే ఆఫర్లను తీసుకువస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గత సంవత్సరం 2023-24లో దేశంలో రూ. 55,000 కోట్ల టోల్ ఆదాయం వసూలైంది. ఈ ఆదాయంలో ప్రైవేట్ కార్ల భాగస్వామ్యం కేవలం 8,000 కోట్ల వరకు మాత్రమే ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు. అయితే, టోల్ లావాదేవీలు, వసూళ్ల ధోరణి పరిశీలిస్తే.. 53% లావాదేవీలు ప్రైవేట్ కార్లవే అని తెలుస్తోంది. కానీ టోల్ వసూళ్లలో వాటా కేవలం 21% మాత్రమేగానే ఉంటోంది. అందుకే.. సరికొత్త విధానంలో వీరికి కొంత మేర లబ్ధి చేకూర్చాలని కేంద్రం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, టోల్ ప్లాజాలలో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య దాదాపు 60 శాతం ట్రాఫిక్ ప్రైవేట్ వాహనాలదే. అయినప్పటికీ, వాణిజ్య వాహనాల రాకపోకలు పగలు, రాత్రి అంతా దాదాపు సమానంగా ఉంటుంది. ఈయర్లీ పాస్ ఆఫర్ అమలు చేస్తే మొదట్లో నేషనల్ హైవే అథారిటీ కొంత ఆదాయాన్ని కోల్పోవచ్చని అంటున్నారు. అయినప్పటికీ, కొన్ని సంవత్సరాలలో ఈ పాస్‌లకు గిరాకీ పెరుగుతుందని, వాహనదారులు ఈ పాస్ లను తీసుకుంటారని అంటున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ కార్ల యజమానులు.. ఈ కొత్త సౌకర్యాన్ని ఉపయోగించుకొని జాతీయ రహదారులపై మరింత దూరం, మరిన్ని ఎక్కువ సార్లు ప్రయాణాలు చేస్తారని అంచనా వేస్తోంది.

## అనాథ బాలికల కోసం ప్రభుత్వ బాల సదనం ప్రారంభం

పెద్దపల్లి

జిల్లాలోని ఆనాథ బాలికలు, తల్లి, తండ్రిని కోల్పోయిన బాలికలు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదురుకుంటున్న బాలికల కోసం ప్రభుత్వ బాల సదనంను ప్రారంభించినట్లు మహిళ వికలాంగులు వయోవృద్ధుల శాఖ అధికారి పి.వేణుగోపాల్ రావు తెలిపారు. ఇందులో 6 నుండి 18 ఏళ్ల వయస్సు మధ్యలో ఉన్న పిల్లలకు అడ్మిషన్ ఇవ్వనున్నామని తెలిపారు. పూర్తిగా ఉచిత వసతి, భోజనం, బట్టలు అన్ని ఉంటాయని, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి చదివించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి అనాథ బాలికలకు వివాహ వయస్సు వచ్చిన తరువాత సరైన వరున్నిచూసి వివాహం కూడా చేసేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎవరైనా ఉంటే కార్యాలయానికి సమాచారం తెలిపితే, సి.పి.ఎస్ సిబ్బంది వారి వద్దకు వెళ్లి వారిని తీసుకొని వచ్చి బాల సదనంలో చేర్పించి వారి బాగోగులు చుసుకుంటారన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాల నుంచి రక్షణ

పెద్దపల్లి ఏసిపి కృష్ణ

పెద్దపల్లి ప్రతినిధి:

జిల్లా కేంద్రంలోని రంగంపల్లి వద్దగల జిల్లా కోర్టు పక్క గల్లీలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 6 సీసీ కెమెరాలను పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎసిపి గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి వద్ద 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన కాలనీ ప్రజలకు వారు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు అవగాహన కల్పించి, ఇతర ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత పట్టణంలో దొంగతనాలు విపరీతంగా పెరిగాయని అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు తగ్గిపోయే అవకాశం ఉంటుందన్నారు. ఇన్స్టాల్ చేసిన సీసీ కెమెరాలను, పనిచేసే విధంగా మెయింటెనెన్స్ చేయాలని, సీసీ కెమెరాలను మొబైల్ కు కనెక్ట్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లేష్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఫ్లిక్స్ బస్ ఏసీ ఎలక్ట్రిక్ బస్సును ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం నాడు ఐటీసీ కాకతీయ లో ఈటో మోటార్స్ నుండి ఫ్లిక్స్ బస్ ఏసీ ఎలక్ట్రిక్ బస్సును ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది. దీని ద్వారా రోడ్ టాక్స్ ,రిజిస్ట్రేషన్ టాక్స్ 2026 డిసెంబర్ 31 వరకు మినహాయింపు ఇవ్వడం జరిగింది. కాలుష్యాన్ని తగ్గించడానికి నగరంలో ఆర్టీసీ బస్సులు ..ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆటోలు ఇతర వాహనాలు కూడా ఎలక్ట్రిక్ వాహనాల గా మార్చడానికి వారికి సహకారాలు అందిస్తున్నాం. తెలంగాణ లో ఈటో మోటర్స్ ఫ్లిక్స్ బస్ ఎలక్ట్రిక్ బస్సు మొదటి సారి ప్రారంభించడం పట్ల వారికి శుభాకాంక్షలు ,అభినందనలు. రవాణా శాఖ కి సంబంధించిన అన్ని నిబంధనలు పాటించండి. కాలుష్యాన్ని తగ్గించడానికి రాబోయే భవిషత్ తరాలకు మరిన్ని రకాల ఈవి బస్సులు రావాలని అన్నారు.

## తెలంగాణ కి 176.5 కోట్లు

హైదరాబాద్‌తెలంగాణ రాష్ట్రం మైల్ స్టోన్ 1, మరియు మైల్ స్టోన్ 2 పథకాలలో రూ: 125 కోట్లు, మరియు రూ 51.5 కోట్లు అర్హత సాధించింది. తెలంగాణ రాష్ట్రం మోటార్ వెహికల్ టాక్స్ కన్సెషన్ ఇచ్చినందుకు అర్హత రూ: 50 కోట్లు . మైల్ స్టోన్ 2 లో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం 15 ఏండ్లు పైబడి ఉన్న రవాణా వాహనాలు తొలగించడానికి స్క్రాప్ చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ను పంపినది. ఈ పథకం కింద రూ 75 కోట్లు అర్హత సాధించింది. తెలంగాణ రాష్ట్రం మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రయారిటీ గా తీసుకున్నందుకు రూ 31.5 కోట్లు అర్హత సాధించింది, రూ 20 కోట్లు ప్రాధాన్యత లేని జిల్లాల కోసం. మొత్తం రూ 50.5 కోట్లు ప్రోత్సాహకం అందిస్తుంది.

## కుళ్లిపోయిన యువకుడి మృతదేహం లభ్యం

మేడ్చల్‌కుళ్లిపోయిన యువకుడి మృత దేహం లభించిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. .మేడ్చల్ మున్సిపల్ పరిధిలో అత్వెల్లిలో నిర్మాణంలో ఉన్న నూతన భవనంలో కుళ్లిపోయిన యువకుడి మృత దేహం గుర్తించిన స్థానికులు మేడ్చల్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని మేడ్చల్ పోలీసులు చేరుకొని మృతుడు అత్వెల్లి గ్రామానికి చెందిన షేక్ దావత్ (22) గా గుర్తించారు. హత్య నా లేక ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

## డంప్ యార్డుకు వ్యతిరేకంగా గుమ్మడిదల బంద్

సంగారెడ్డి ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

ప్యారానగర్ డంప్ యార్డుకి వ్యతిరేకంగా స్థానికుల అందోళన కొనసాగుతోంది. గురువారం నాడు గుమ్మడిదల బంద్ కు అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. గుమ్మడిదల (మం) నల్లవల్లిలో గ్రామస్థులు సెల్ టవర్ ఎక్కారు. సెల్ టవర్ ఎక్కి సెల్ఫీ వీడియో రిలీజ్ చేసారు. తమ గ్రామ పరిసరాల్లో జీహెచ్ఎంసి డంపు యార్డ్ వద్దంటూ నిరసనకు దిగారు. డంప్ యార్డుతో పంట పొలాలు, నీరు కలుష్యమవుతుందని ఆందోళన చెందుతున్నారు.

## నర్సాపూర్ లో కొనసాగుతున్న బంద్

మెదక్

ప్యారానగర్ డంప్ ఏర్పాటుకు వ్యతిరేకంగా నర్సాపూర్ టౌన్ బంద్ కి అఖిలపక్షం పిలుపునిచ్చింది. ప్యారానగర్ లో జీహెచ్ఎంసి డంప్ యార్డు ఏర్పాటు చేయోద్దని డిమాండ్ చేసారు. డంప్ యార్డుతో వ్యర్థజలాలు నర్సాపూర్ రాయరావు చెరువులో వచ్చి కలుషితమవుతాయని ఆందోళన వ్యక్తం చేసారు. వ్యాపార సంస్థలు, స్కూళ్ళు స్వచ్ఛందంగా బంద్ పాటించారు.

## పదవ తరగతి విద్యార్ధి ఇంటికి వెళ్లిన కలెక్టర్

యాదాద్రి

యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు వేకప్ కాల్ చేసి విద్యార్థి ఇంటి డోర్ కొట్టి విద్యార్థిని నిద్రలేపారు. భరత్ చంద్ర చారి అంటూ విద్యార్థిని పిలుచుకుంటూ విద్యార్థి ఇంటికి వెళ్లారు కలెక్టర్. విద్యార్థికి నా సొంత ఖర్చులతో పదవ తరగతి ఎగ్జామ్స్ వరకు ప్రతి నెల 5000=00 రూపాయలు చొప్పున ఇస్తా అని హామీ ఇచ్చారు. ఫిబ్రవరి నెలకు గారు ఐదు వేలరూపాయలు ఇచ్చారు. విద్యార్థికి చదవడానికి ఒక చైర్ మరియు రైటింగ్ పాడ్ ఇచ్చారు. నేను జిల్లా కలెక్టర్ ని వచ్చాను. ఎలా చదువుతున్నారు అంటూ విద్యార్థితో మాట్లాడారు. పదవ తరగతి అనేది విద్యార్థికి మైలు రాయి లాంటిది. మీ అమ్మ నిన్ను ఇంత కష్టపడి చదివిస్తునందుకు నువ్వు పదవ తరగతిలో మంచి మార్క్స్ సాధించి మీ అమ్మ కి సంతోషాన్ని ఇవ్వాలని సూచించారు. పదవ తరగతిలో కష్టపడి చదివి పాస్ అయితే జీవితంలో విజయానికి తొలి మెట్టు అవుతుంది. కష్టపడి చదివి తల్లితండ్రులకు , గురువులకు, మరియు జిల్లా కి మంచి పేరు తీసుకరావాలని సూచించారు.

## జూరాలకు నీరివ్వండి మంత్రులు జూపల్లి. శ్రీధర్ బాబు

బెంగళూరు

ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల ద్వారా 5 టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయాలని, తుంగభద్ర ప్రాజెక్టు నుండి 1టీఎంసీ నీటిని ఆర్డీఎస్ కు విడుదల చేయాలని కోరుతూ.. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ,ఉప ముఖ్యమంత్రి డీకే. శివకుమార్ కర్ణాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి బోస్ రాజు ల ను బెంగళూరు లో కలసి రిప్రెసెంటేషన్ అందజేశారు ఐటీ శాఖ మంత్రిలు శ్రీధర్ బాబు జూపల్లి కృష్ణారావు గద్వాల దేవరకద్ర మక్తల్ శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి శ్రీహరి ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కలిసారు.

కర్ణాటక ముఖ్యమంత్రి, సానుకూలంగా స్పందించి, 4 టీఎంసీల నీటి విడుదలకు అంగీకారం తెలిపారని తెలంగాణ రాష్ట్ర విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన కర్ణాటక ప్రభుత్వానికి... తెలంగాణ ప్రభుత్వం తరఫున నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

-మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం

వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కి మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం కృతజ్ఞతలు తెలిపింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం అధ్యక్షులు ఆరేపల్లి రాజేందర్. ప్రొఫెసర్ కాసిం వెంకటేష్, తదితరులు మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలని ఆశించారని అన్నారు. దళితుల్లోని అన్ని ఉపకులాలకు సమన్యాయం జరగాలన్న లక్ష్యంతోనే మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం జరిపారని అన్నారు. ఏళ్ల తరబడి సాగిన పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటిన ఇచ్చిన తీర్పుతో అడ్డంకి తొలగిందని అన్నారు. తీర్పు వెలువడిన మొదటి రోజే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ అమలు చేసే మొదటి రాష్ట్రం తెలంగాణ అవుతుందని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన ప్రకటనకు కట్టుబడి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ప్రక్రియలను కొనసాగింపుగా జస్టిస్ షమీం అఖ్తర్ నేతృతంలో ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేశారని అన్నారు. రిజర్వేషన్ వ్యతిరేక శక్తులు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించిన వాటన్నిటిని అధిగమించి ఇచ్చిన బాట నిలబెట్టుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా అసెంబ్లీ ఆమోదం పొంది బిల్లు చట్ట రూపం దాల్చే ప్రక్రియ మిగిలే ఉందని అన్నారు. వారం రోజుల్లోపు ఈ ప్రక్రియను పూర్తి చేసి కార్యరూపం తీసుకురావాలని అన్నారు. తక్షణమే జీవోను తీసుకొచ్చి ఇప్పటికే ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్ లకి ఈ జీవనం అన్వయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు పురుషోత్తం, మల్లేశం, నటానియల్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప స్ఫూర్తిప్రదాత ఆదర్శమూర్తి రమాబాయి అంబెడ్కర్ -నేడు ఆమె జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ సతీమణి రమాబాయి అంబెడ్కర్. ఈమె ఫిబ్రవరి 7న,1898 లో జన్మించింది. మాత రమాబాయి ప్రపంచ మేధావిని తీర్చిదిద్ది దేశానికే దీపమయ్యారు. రమాభాయి బాబా సాహెబ్ ను గుర్తించినంతగా తన స్వంత జాతి ప్రజలు బాబా సాహెబ్ విజయాలకు కారణమైన రామబాయిని గుర్తించలేదనే చెప్పాలి. తన త్యాగాల పునాదుల మీద బాబా సాహెబ్ ని ఒక మేను పర్వతంగా తాను నిలబెట్టింది. డాక్టర్ అంబేద్కర్ గారి ఒకొక్క మెట్టు వెనుక రమాబాయి అమ్మ పంటి బిగువున బిగపట్టిన బాధ తాలూకు గాయలున్నాయి. బాబా సాహెబ్ ఇదంతా గుర్తించారు. ఆమెకు గుర్తుగా 1941 ఆయన వ్రాసిన 'థాట్స్ ఆన్ పాకిస్తాన్' పుస్తకాన్ని అంకితమిచ్చారు. అతి తొందరగా "నా "అనుకునే వారిని పోగొట్టుకున్న రమాబాయితో బాబా సాహెబ్ వివాహం 1906 లో బైకుల్లా మార్కెట్ లో జరిగింది అప్పుడు బాబా సాహెబ్ కి పద్నాలుగు ఏళ్ళు, రమాబాయికి తొమ్మిది ఏళ్ళు. అతి చిన్నవయసులోనే వివాహం జరగడం వలన రమాబాయి చదువుకు దూరం అయ్యింది. బాబా సాహేబ్ తనకు చదువు చెప్పించాలని ప్రయత్నం చేయడం జరిగింది, ఈ ప్రయత్నంలో ఆమె కొద్దిగా వార్త పత్రికల హెడ్ లైన్ లు చదవవలగడం నేర్చుకుంది. తన పెళ్లి తరువాత బాబా సాహెబ్ మెట్రిక్యులేషన్ పాస్ అయ్యారు. డాక్టర్ అంబెడ్కర్ గారికి ఎల్లవేళలా తోడుంటూ ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ జీవనం సాగించడం జరిగింది. ఉన్నత చదువులకు బరోడా రాజు ప్రోద్భలం తో బాబా సాహెబ్ లండన్ వెళ్లడం జరిగింది. ఆ సమయంలో ఇంటి బాధ్యతలు రమాబాయి ఒక్కరే నెరవేర్చుకున్నారు. బాబా సాహెబ్ ఉన్నత చదువులకోసం తాను ఎన్నో బాధలను అనుభవించింది. ఇల్లు గడవని స్థితిలో రమాబాయి పిడకలు చేసి అమ్మేవారు ఆ డబ్బులతో ఇల్లు గడిచేలా చూడటమే కాకుండా అందులో కొంత డబ్బు డాక్టర్ అంబెడ్కర్ కి పంపించేవారు. ఆమె జీవిత కాల కష్టమే ఈ రోజున రాజ్యాంగం ద్వారా హక్కులు అణగారిన వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని అనడంలో సందేహం లేదు. ఈ విషయాలు స్వయంగా డాక్టర్ అంబెడ్కర్ గారు 3 ఫిబ్రవరి 1928 న బహిష్కృత భారత్ పక్ష పత్రికలో తన సంపాదకీయంలో రాశారు. ఒకొక్కరుగా తన బిడ్డలు రాలి పోతున్నా మొక్కవోని ధైర్యం రమాబాయి సొంతం, ఎంతటి బాధనైన తన గుండెల్లోనే దాచుకుని బాబా సాహెబ్ కి ధైర్యాన్నీ నూరిపోసేవారు. 1907 నుండి మొదలయిన బాబా సాహెబ్ చదువు ప్రస్థానం 1953 ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ తో ముగిసింది. ఇవి సాధించటానికి వాళ్ళు ఇద్దరూ కారణమే, ఈ ప్రతీ చదువు వెనుక రమాబాయి త్యాగం ఉంది. బాబా సాహెబ్ లండన్ కి వెళ్తున్నపుడు రమాబాయి గర్భవతిగా ఉంది. రమాబాయి అమ్మ యొక్క కుమారుడు 'రమేష్' చనిపోయారు, 'గంగాదర్' చనిపోయారు, ఒక్కగానొక్క ఆడ కూతురు 'ఇందు' చనిపోయారు, చివరివారు బాబా సాహెబ్ కి అత్యంత ఇష్టుడు చిన్నవాడు అయినా 'రాజ్ రతన్' కూడా చనిపోయాడు, యశ్వంత్ అంబెడ్కర్ ఒక్కరే మిగిలాడు. బాబా సాహెబ్ జీవితం అంటే పోరాటం ఆ పోరాటంలో తనతో పాటు రమాబాయి అమ్మకూడా తన వంతు పనిచేసింది. రమాబాయికి చదువు విషయంలో బాబా సాహెబ్ ని చూసి గర్వపడేది. అసమాన ఆయన ప్రతిభను చూసి నివ్వెర పోయేది. సమానత్వం కోసం ఆయన పడుతున్న తపనకు చలించిపోయేది. ఇదంతా చేస్తూ ఆయన ఆరోగ్యనీ కాపాడుకోలేక పోతున్నారు అంటూ అనుక్షణం తపన పడేది. రమాబాయి అమ్మ అంటే త్యాగనీ, రమాబాయి అమ్మ అంటే ఒక పోరాటం, చివరకు 1935 మే 27న ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె మరణించిన తర్వాత అంబేద్కర్ కన్నీరుమున్నీరుగా విలపించారు. చివరకు సన్యాసం తీసుకోవాలని భావించారు. ఎంతోమంది మిత్రులు నచ్చచెప్పి అంబేద్కర్‌ని మామూలు మనిషిగా మార్చారు. ఈవిధంగా కటికదారిద్ర్యంలో జీవితం కొనసాగించిన రమాబాయి ఏ రకమైన ప్రలోభాలనూ తన దరిదాపుల్లోకి రానివ్వలేదు. తన భర్త బారిష్టరైనా ఆమె పిడకలు వేసి సంసారాన్ని నడిపించారు. ఆమె ఇవన్నీ చూస్తూ కేవలం తన బాధ్యతలను నెరవేరుస్తున్నానని అనుకున్నాను. కాని తనకు తెలియకుండానే ఆత్మగౌరవంతో, మానసిక నిబ్బరంతో జీవించారు. ప్రపంచమేధావి అయిన అంబేద్కర్ జీవన గమనంలో రహదారిగా మారారు. ఇలాంటి ధన్యజీవి రమాబాయి అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం. =================

# ఫిబ్రవరి 7, 1677.. ఈ తేదీకో ప్రత్యేకత ఉంది

## -348 ఏళ్ల క్రితం ఛత్రపతి శివాజీ హైదరాబాద్ పాతబస్తీకి వచ్చిన రోజు

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

హిందూ సామ్రాజ్య నిర్మాత శివాజీ మహారాజ్ పేరు విన్నా, ఆయన విరోచిత పోరాటాలు, విజయాలు గుర్తుకు వచ్చినా మన రోమాలు నిక్కపొడచుకుంటాయి.. అలాంటి గొప్ప యోధుడు మన భాగ్యనగరానికి వచ్చారనే ముచ్చట ఆసక్తిని కలిగిస్తోంది కదూ.. అయితే శివాజీ యాత్రా విశేషాలను సంక్షిప్తంగా తెలుసుకుందామా?

మొఘల్ సామ్రాట్ ఔరంగజేబ్ గోల్కొండ సామ్రాజ్యంపై కన్నేశాడు.. మరోవైపు ఛత్రపతి శివాజీ తన దండయాత్రలతో ఔరంగజేబ్ కంటిలో నలుసైపోయారు. శత్రువు శత్రుడు మిత్రుడవుతాడనేది యుద్ధనీతి సూత్రం.. అలా శివాజీకి, గోల్కొండ పాలకుడు అబుల్ హాసన్ తానీషాకు మైత్రి కుదిరింది.. ఇందులో మహామంత్రి మాదన్న, శివాజీ రాయబారి నీరజ్ పంత్ కీలకపాత్ర పోశించారు.. 1677 ఫిబ్రవరి మాసంలో 50 వేల మంది సైనిక బలగంతో గోల్కొండకు వచ్చిన ఛత్రపతి శివాజీకి తానీషా ఘన స్వాగతం పలికారు.. ఇరువురి మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి..

ఛత్రపతి శివాజీ నెల రోజుల పాటు భాగ్యనగరంలో విడిది చేశారు.. ఫిబ్రవరి 7, 1677 నాడు ఆయన శ్రీశైల మల్లికార్జునుడిని దర్శించుకోవడానికి బయలు దేరారు.. శివాజీ తన అశేష సేనావాహినితో పురానాపూల్ వంతెన మీదుగా మూసీనదిని దాటారు.. ఆ తర్వాత చార్మినార్ ద్వారా మొఘల్ పురాలోని మహంకాళీ మందిరానికి వచ్చారు.. ఈ ఆలయంలో ఛత్రపతి శివాజీ చాలాసేపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ సమయంలో 'జై భవానీ, వీర శివాజీ..' అనే నినాదాలు మార్మోగాయి..

శ్రీశైలం వెళ్లే మార్గంలో ఉన్న మహేశ్వరం శివగంగ ఆలయాన్ని కూడా శివాజీ దర్శించారని తెలుస్తోంది.. మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శివాజీ, భ్రమరాంబికా దేవీ



గర్భాలయంలో ధ్యానమగ్నుడయ్యారు.. ఆ సమయంలో అమ్మవారు ప్రత్యక్షమై శివాజీకి వీర ఖడ్గాన్ని బహుకరించందని చెబుతారు.. శివాజీ మహరాజ్ శ్రీశైలం ఆలయానికి ఒక రాజగోపురం కూడా నిర్మించారు..

శివాజీ భాగ్యనగర రాకకు గుర్తుగా పురానాపూల్ దర్వాజాకు ఆయన గుర్రపు నాడాలను బిగించారని స్థానికులు చెప్పుకుంటుంటారు.. శివాజీ సందర్శించిన మహంకాళీ మందిరాన్నిగోల్కొండ మంత్రులు అక్కన్న మాదన్నలు కట్టించారు.. తర్వాత కాలంలో ఈ ఆలయం అక్కన్న మాదన్నల పేరుతోనే ప్రసిద్ధి పొందింది.. హైదరాబాద్ నగరంలో పలు చోట్ల ఛత్రపతి శివాజీ విగ్రహాలు కనిపిస్తుంటాయి. అయితే నేటి తరానికి శివాజీ రాక గురుంచి పెద్దగా తెలియదు.. ఆ మహాయోధున్ని మరోసారి గుర్తు చేసుకోవడానికి ఈ రోజు మంచి సందర్భం.

## లోకల్ బాడీ ఎన్నికల అడుగులు

హైదరాబాద్, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతోంది. రెండువారాల్లో నోటిఫికేషన్ వస్తుందన్న వార్తలు హంగామా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికార పార్టీ వేగంగా అడుగులు వేస్తోంది. ఎమ్మెల్యేలతో సమావేశం కావాలని పార్టీ నిర్ణయించింది. ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ కూడా హాజరుకానున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ చేసింది అధికార కాంగ్రెస్ పార్టీ. ఆ పార్టీ నేతలు భావించిన మాదిరిగానే ముందుగా కులగణన రిపోర్టును అసెంబ్లీ పెట్టి చర్చించింది ప్రభుత్వం. రాజ్యాంగం ప్రకారం తెలంగాణ ప్రభుత్వం పంపిన తీర్మానాన్ని కేంద్రం ఆమోద ముద్ర వేయాలి. లేకుంటే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కేటాయిస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి, ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమావేశం కానున్నారు. ఎమ్మెల్యేలను జిల్లాల వారీగా నాలుగు గ్రూపులుగా విభజించనున్నారు. ఆ తర్వాత వారితో సమావేశం కానున్నారు. వీలైతే ఒక్కొక్కరితో ఇండివిద్యువల్‌గా మాట్లాడే అవకాశమున్నట్లు గాంధీ భవన్ వర్గాల మాట.తొలుత జిల్లాలు, నియోజకవర్గాల వారీగావున్న సమస్యలపై తొలుత చర్చించనున్నారు. ఎమ్మెల్యేల సమస్యలను తెలుసుకోనున్నారు. ఇదిలావుండగా పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 10 మంది ఎమ్మెల్యేలు దానం ఇంట్లో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో దానిపై కూడా చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. వీలైతే బుధవారం లేదంటే గురువారం దీపాదాస్ మున్షీ హైదరాబాద్‌కు రానున్నట్లు పార్టీ వర్గాల మాట.ఎమ్మెల్యేలతో సమావేశం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలపై క్లారిటీ రావచ్చని అంటున్నారు కొందరు నేతలు. అదే జరిగితే రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికలపై నగారా మోగడం ఖాయమని అంటున్నారు. ఇవేకాకుండా పార్టీ పరంగా ఉన్న అంశాలను సైతం చర్చించనున్నట్లు అంతర్గత సమాచారం.

## హరీష్ రావును కలిసిన సత్యవతి రాథోడ్, వివేకానంద

హైదరాబాద్శాసన మండలి, శాసన సభలో బిఆర్ఎస్ పార్టీ విప్ లుగా నియమితులైన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ గురువారం కోకాపేటలోని నివాసంలో మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా హరీష్ రావు వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. శుభాకాంక్షలు తెలిపారు. గొప్ప అవకాశం కల్పించిన కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా బాధ్యతలు నిర్వర్తించాలని హరీష్ రావు సూచించారు.

## నటి రష్మిక మందన ట్వీట్ వైరల్

ఈ రోజుల్లో అందరిలో దయ తగ్గిపోతుంది. నేను మాత్రం అందరినీ ఒకేలా చూస్తాను. మీరంతా కూడా ఒకరిపై ఒకరు దయతో ఉండండి" అని 'ఎక్స్' వేదికగా రష్మిక మందన ట్వీట్ చేసింది. అందుకు సంబంధించినట్లుగానే 'కైండ్ ఫుల్' అని రాసి ఉన్న టీషర్ట్ ని ఆమె ధరించింది.

## కులగణన ను రీ సర్వే చేయాలి...

### మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్పద్మారావు నగర్ లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కులగణను రీ సర్వే చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే తప్పులతడకగా ఉన్నది.... లెక్కలలో స్పష్టత లేదని అన్నారు.ప్రజలలో అనేక అనుమానాలు ఉన్నాయి. 2014 లో కేసీఆర్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కంటే 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే లో 62 లక్షల మంది సంఖ్య తగ్గింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికల లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఉన్న అయోమయాన్ని తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.

# తప్పు సరే....దిద్దుబాటు ఏదీ

హైదరాబాద్, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

మొన్నామధ్య కాంగ్రెస్ పార్టీ ఒక పోల్ పెట్టింది. తన ట్విట్టర్ ఖాతాలో ఈ పని చేసింది. కానీ ఆ పార్టీ అనుకున్న దానికంటే వ్యతిరేక ఫలితం వచ్చింది. ప్రజా పాలన కంటే ఫామ్హౌస్ పరిపాలనే బాగుందని మెజారిటీ ఓటర్లు అభిప్రాయపడ్డారు. ఇందులో సహేతుకత ఎంత ఉంది? ఇందులో ఎవరు పాల్గొన్నారు? అనే విషయాలను కాస్త పక్కన పెడితే.. ఈ పోల్ ను భారత రాష్ట్ర సమితి అత్యంత తెలివిగా హైజాక్ చేసింది. దేశ విదేశాలను బాట్ లతో కొట్టి పడేసింది.. ఇక్కడే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా బలాన్ని అంచనా వేయడంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విఫలమైంది. ఆ తర్వాత జరగాల్సిన నష్టం జరిగిపోయింది.ఇదే విషయాన్ని కెసిఆర్ ఇటీవల గజ్వేల్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ప్రముఖంగా ప్రస్తావించారు. నేను కొడితే మామూలుగా ఉండదని కాంగ్రెస్ పార్టీ నాయకులకు హెచ్చరికలు పంపారు. అంతేకాదు ట్విట్టర్లో పెట్టిన పోల్ ను ప్రముఖంగా ప్రస్తావించారు. కెసిఆర్ లాంటి నాయకుడికి ఈ పోల్ లో ఉన్న నిజాలు ఎంత? దీనికున్న పారదర్శకత ఎంత? అనే విషయం తెలుసు. సోషల్ మీడియాలో ఇలాంటి పోల్స్ వల్ల జరిగే ప్రయోజనం కూడా ఉండదని తెలుసు. అయినప్పటికీ కూడా సోషల్ మీడియా ప్రభావం తెలుసు కాబట్టి కెసిఆర్ ఆ విషయాన్ని పదే పదే ప్రస్తావించారు. కానీ సోషల్ మీడియా గొప్పతనాన్ని.. దానివల్ల ఉన్న ఉపయోగాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించలేకపోతోంది. అందువల్లే అధికారంలో ఉన్నప్పటికీ తన సోషల్ మీడియా విభాగాన్ని బలోపేతం చేసుకోవడంలో పూర్తిగా విఫలమవుతోంది. చివరికి భారతీయ జనతా పార్టీ కూడా సోషల్ మీడియాలో అత్యంత బలంగా ఉంది. యూట్యూబ్ ఛానల్స్, వెబ్ సైట్లు ఇతరత్రా వాటితో భారతీయ జనతా పార్టీ తనకు అనుకూలంగా ప్రచారం చేసుకుంటున్నది. జాతీయ అంశాలు, రాష్ట్రీయ అంశాలకు ఇందులో ప్రాధాన్యమిస్తుంది. ఇక భారత రాష్ట్ర సమితి కూడా తనకు అనుకూలంగా ఎన్నో యూట్యూబ్ ఛానల్స్ ను మలచుకుంది..వెబ్ సైట్ ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక ట్విట్టర్ హ్యాండిల్స్ అయితే కొన్ని వందల ఖాతాలు ఉన్నాయి. వీటన్నిటిని కూడా భారత రాష్ట్ర సమితి చాలా తెలివిగా నిర్వహిస్తున్నది. సోషల్ మీడియాలో ఎంత గాలి పోగేయాలో.. అంతలా చేస్తోంది.ఇటీవల నిర్వహించిన పోల్ వల్ల కాంగ్రెస్ పార్టీకి తీవ్రమైన నష్టం జరిగింది. అయినప్పటికీ ఆ పార్టీ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించడం లేదు. పైగా ఏదో జరిగిపోయింది అన్నట్టుగా ఉంటుంది. అయితే ఇప్పుడు సోషల్ మీడియా చైర్మన్ ను మార్చుతారని.. మరో కొత్త వ్యక్తిని నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ గనుక ఇదే జరిగితే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ముందు ఓడిపోయినట్టు కాంగ్రెస్ ఒప్పుకోవాల్సి ఉంటుంది.. దీనిని భారత రాష్ట్ర సమితి మరింత బలంగా ప్రచారం చేసుకుంటుంది.. అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా తల వంపులకు గురికావాల్సి ఉంటుంది. మరోవైపు సోషల్ మీడియా చైర్మెన్ పోస్ట్ కోసం ఇద్దరు ముగ్గురు నాయకుల మధ్య తీవ్ర పోటీ ఉందని తెలుస్తోంది. వారంతా కూడా ఎవరికివారు బల ప్రదర్శన చేస్తున్నట్టు సమాచారం.. ఒక నాయకుడు అయితే నేరుగా ఓ కేబినెట్ ర్యాంక్ మంత్రితో దీపా మున్షి ని కలిసినట్టు ప్రచారం జరుగుతోంది. ఇంకొక నాయకుడు అయితే తన గాడ్ ఫాదర్ ద్వారా కేసి వేణుగోపాల్ కు ఫోన్ చేయించినట్టు సమాచారం. ఇలా పదవుల కోసం నాయకులు కొట్లాడుకుంటూ.. ఆయాచిత బలాన్ని అందించే సోషల్ మీడియా విభాగాన్ని పక్కనపెడుతున్నారు. దానిని బలోపేతం చేసుకోకుండా పరువు తీసుకుంటున్నారు. ఇలాగే అయితే కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం బలోపేతం కావడం కాదు కదా.. నానాటికి బలహీనమవుతుంది. ఇందులో ఏమాత్రం అనుమానం లేదు.

# మంథని మహనీయుల చరిత్రను చాటుదాం

## -విగ్రహాలు,వీధులకు పేర్లు, స్వాగత అర్చీలు పెట్టి గౌరవిద్దాం

## -మంథని మాజీ ఉపసర్పంచ్, న్యాయవాది ఇనుముల సత్యనారాయణ

మంథని ఫిబ్రవరి 6,

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో ప్రజా ప్రతినిధులుగా, స్వాతంత్ర సమర యోధులుగా, నిజాం నవాబు పాలనపై పోరాటం చేసిన వీరులుగా తెలంగాణ ఉద్యమ కారులుగా ఉండి మంథని ప్రాంతానికి సేవ చేసి, మంథని కీర్తిని విశ్వవ్యాప్తం చేసి అమరులైన వారిని పార్టీలకు అతీతంగా పలువురు మహనీయులకు విగ్రహాలు, వారి పేర్లపై పట్టణంలోని పలు వీధులకు, రోడ్లకు నామ పలక బోర్డులు ఏర్పాటు చేసి, వారిని నిత్యం స్మరించే విధంగా మంథని మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలని కోరుతూ మంథని మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి,స్థానిక సంస్థలు అడిషనల్ కలెక్టర్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి మంథని మాజీ ఉపసర్పంచ్, న్యాయవాది ఇనుముల సత్యనారాయణ వినతిపత్రం అందించారు.

సందర్భంగా ఇనుముల సత్యనారాయణ మాట్లాడుతూ

ఈ మేరకు చారిత్రక నేపథ్యం కలిగిన మంథని పట్టణం ఎందరో మహనీయులను ప్రజలకు అందించిన చరిత్ర ఉందని కాగా గత పాలకులు,స్థానిక సంస్థల పాలకులు ఈ ప్రాంతానికి సంభందం లేనివారిని, మంథని పట్టణానికి సేవలు చేయని వారిని, ఏనాడు ఇక్కడ ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కాని వారి విగ్రహాలు, పలు వీధులకు వారి పేర్లను పెట్టి ఇదే చరిత్ర అని మంథని ప్రజలపై రుద్ది అసలైన మంథని మహనీయుల చరిత్రను మరుగున పడేసిన పరిస్థితి ఇక్కడ నెలకొందని అన్నారు.

ప్రస్తుతం మంథని నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నా రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధతో మంథని పట్టణ అభివృద్ధి కోసం,సుందరీకరణ కోసం మంజూరు చేసిన కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ పరిధిలోని పలు రోడ్లకు, వీధులకు, పలు కూడళ్ళలో మంథనికి సేవ చేసి, పట్టణ చరిత్రను విశ్వ వ్యాప్తం చేసి అమరులైన మహనీయుల చరిత్రను గుర్తు చేసుకొనే విధంగా వారి విగ్రహాలు, వారి పేర్లపై మున్సిపల్ రికార్ధులలో నమోదు చేసి, మున్సిపాలిటీ నిధుల ఖర్చుతో స్వాగత ఆర్చీలు, బోర్డులు ఏర్పాటు చేయాలని మెజారిటీ ప్రజలు కోరుతున్నట్లు అయిన తెలిపారు.

అందుకు గాను మొదటగా మంథని ప్రాంతానికి అనేక ఏండ్లు ప్రాతినిధ్యం వహించి, ప్రజలు మరవని ప్రజానేతగా, అజాత శత్రువుగా పేరుగాంచిన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు చరిత్రను భావితరాలకు తెలిసే విధంగానే కాకుండా మంథని నియోజకవర్గం ప్రధాన మండలాలకు, కాళేశ్వరం, మహారాష్ట్ర, ఛత్తిస్ ఘడ్ వంటి రాష్టాలకు వెళ్లే వారికి ప్రధాన రహదారిగా ఉన్న మంథని పాత పెట్రోల్ బంక్ కూడలిలో ప్రజానేత చరిత్రను అందరూ తెలుసుకొనే విధంగా,ప్రస్తుతం నాలుగు లైన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్, డివైడర్లతో కూడిన పనులు జరుగుతున్న అట్టి కూడలిని అభివృద్ధి చేసి, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసి, అసెంబ్లీ ఎదురుగా ఉన్న జాతిపిత గాంధీ విగ్రహం మాదిరిగా మహనీయుడు స్వర్గీయ శ్రీపాద రావు పెద్ద విగ్రహాన్ని పాత పెట్రోల్ బంక్ కూడలిలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

మంథని మున్సిపల్ పరిధిలో ఉండి ఎమ్మెల్యేగా ఎన్నికయిన స్వర్గీయ గడిపెల్లి రాములు , సిఎన్. రెడ్డి, ఎమ్మెల్సీ గా ఎన్నికైన స్వర్గీయ గీట్ల జనార్ధన్ రెడ్డి, స్వాతంత్ర సమర యోధులుగా ఉండి, నిజాం నిరంకుశత్వంపై పోరాటం చేసిన మహనీయులు స్వర్గీయ గులుకోట శ్రీరాములు , పనకంటి కిషన్ రావు, సువర్ణ ప్రభాకర్, చొప్పకట్ల చంటయ్య, రఘునాథ్ కాచే, మురళీధర్ కాచే, తమ్మనబట్ల దామోదర్ , రాంపెల్లి కిష్టయ్య,మోతేరామ్ గారి రాజేశ్వర్ రావు,సంజీవ్ రావు,ఎలిశెట్టి సీతారామ్, అవధానుల కిష్టయ్య , దేవళ్ళ రాజేశ్వర్ రావు, ఎం. గణపతి , సి. గణపతి రావు,గట్టు రామన్న, ఎస్. నరసింహులు, వెంకట రాజన్న,నరహరి వంటి మహనీయులను గౌరవించుకోవాలన్నారు.

మంథని పట్టణంలో ప్రజా ప్రతినిధులు గా ఎన్నికయిన బయ్యగారి విఠల్, ముక్కా వీర రాఘవులు, కొమురవెల్లి మహాదేవ్, దొంతుల రాజలింగయ్య ,అంబేద్కర్ నగర్ కు చెందిన వేల్పుల రాజయ్య, విశ్వ బ్రాహ్మణ వీధికి చెందిన జంబోజు రాజయ్య, పట్టాణానికి చెందిన గొబ్బూరి సత్యం రాజ్ , మాదాసి రాములు , సిలివేరి రాజయ్య , కవి తాటికొండ రాజయ్య గౌడ్ , తాటి వెంకటి , వొడ్నాల నమ్మయ్య, బోయిని శంకరయ్య , నక్క బలరామ్,తెలంగాణ అమరుడు గుండా నాగరాజు ,మంథని మాజీ వార్డుసభ్యులు వినోద్ కుమార్ జావర్ (లడ్డు బాయ్ ), ఉప్పట్ల సత్యం,సామాజికవేత్తలు అశోక్ కుమార్ నాయుడు,బాపు గౌడ్ వంటి వారి చరిత్రలు మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంథని పట్టణ మహనీయుల చరిత్రను మనం మననం చేసుకొనే విధంగా, భావి తరాలకు అందించే విధంగా చర్యలు తీసుకొని అమరులైన వారిని నిత్యం స్మరించే విధంగా పలు వీధులకు, కొత్తగా నిర్మాణం అవుతున్న రోడ్లకు వారి పేర్లు పెట్టే విధంగా మున్సిపల్ రికార్డుల్లో నమోదు చేయాలని, అదేవిధంగా మున్సిపాలిటీ నిధులతో అవసరం ఉన్న చోట, పరిస్థితి బట్టి మంథని మహనీయుల చరిత్ర పేరిట వారు పుట్టి,పెరిగిన చోట విగ్రహాలు, వీధుల్లో, రోడ్లకు మహనీయుల పేరిట బోర్డులు, స్వాగత అర్చీలు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని మంథని మహనీయుల గౌరవం పేరిట మంథని మెజారిటీ ప్రజల మనోభావాలను గౌరవించి పైన పేర్కొన్న పనులు చేపట్టాలని వినతిపత్రంలో అధికారులను కోరడం జరిగిందని ఆయన తెలిపారు.

# నో ... నెవర్...వద్దు

హైదారాబాద్, ఫిబ్రవరి 6,

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలతో పాటు ఖమ్మం, వరంగల్, నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయి . రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానాల్లో , ఒక పట్ట భద్రుల స్థానానికి నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలైంది. ఆ ఎన్నికల్లో గులాబీ పార్టీ అభ్యర్థులను నిలబెడుతుందా? లేక ఎవరికైనా మద్దతు ఇస్తుందా అనేది చర్చగా మారింది. ఇప్పటి వరకు అభ్యర్థులను ప్రకటించకపోవడంతో అసలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తుందా లేదా అనే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో నడుస్తోంది. ఇంతకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వ్యూహం ఏంటి అనేది రాజకీయ వర్గాలకు అంతుపట్టకుండా తయారైంది.అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలకే పరిమితమై అధికారం కోల్పోవడం, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కించుకోలేక పోవడంతో పాటు ఏకంగా సగం స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడంతో గులాబీ కేడర్ పూర్తిగా ఢీలపడిపోయింది.ఆ తర్వాత జరిగిన ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఉప ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోలేకపోయింది. అందుకే త్వరలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టేందుకు పార్టీ పెద్దలు సంకోచిస్తున్నారంట. నాలుగు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కాంగ్రెస్ పార్టీకి సిట్టింగ్ స్థానంగా ఉంది. గత ఎన్నికల్లో జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిచారు. అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉంది.అయితే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారికంగా అభ్యర్ధిని నిలబెట్టలేదు. అప్పట్లో వేరే అభ్యర్థికి మద్దతు ఇచ్చింది. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి వ్యూహాలు అనుసరిస్తుంది అనేది చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో బీఆర్ఎస్ టికెట్ కోసం నేతలు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ చిలుముల రాకేష్ కుమార్, టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవీప్రసాద్, ప్రయివేటు విద్యాసంస్థల సంఘం నేత శేఖర్‌రావు టిక్కెట్ ఆశిస్తున్నారు. వారు కేసీఆర్ ను కలిసి తమకు పోటీ చేసే అవకాశం కల్పించాలని ఇప్పటికే కోరారు.ఇక కరీంనగర్, నిజామాబాద్ , మెదక్, ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి గతంలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పాతూరి సుధాకర్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. అధికారంలో ఉన్నప్పుడే ఓడిపోయిన ఆ స్థానం నుంచి ఇప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థి రంగంలోకి దిగడం అనమానమే అంటున్నారు. ఖమ్మం, వరంగల్ , నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో పిఆర్‌టియూ నుండి గెలిచిన పూల రవీందర్ బీఆర్ఎస్‌లో చేరారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి పోటీ చేసిన పూల రవీందర్ పరాజయం పాలయ్యారు. దాంతో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారికంగా అభ్యర్థులను నిలబెడుతుందా లేదా అన్నది క్లారిటీ లేకుండా పోయింది.ఎన్నికల్లో పోటీపై గులాబీ పార్టీ ముఖ్య నేతలు సైలెంట్ గా ఉంటున్నారు. బీజేపీ మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో తమ అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ సైతం తమ అభ్యర్థులపై కసరత్తులు చేస్తోంది. మెదక్ , కరీంనగర్ , నిజామాబాద్ , ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ అభ్యర్థిని ప్రకటించింది .. ఇక కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం పరిధిలోనే కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. కవిత ఎమ్మెల్సీగా అక్కడ నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయినా ఈ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ సంశయిస్తుండటం ఆ పార్టీ దైన్య స్థితికి అద్దం పడుతోందంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏడాదిలోనే ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోయిందని బీఆర్ఎస్ ఉదరగొడుతుంది. అయినా ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉండటంతో.. కేసీఆర్ వ్యవహా శైలిలో ఇంక మర్పురాలేదని, అదే ఒంటెద్దు పోకడ పోతున్నారని గులాబీ శ్రేణులు గుర్రుగా కనిపిస్తున్నాయి.

# 5 లక్షల మంది గులాబీ

హైదారాబాద్, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు ఇటీవల జనగామ బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు వచ్చినప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రదర్శించిన ఉత్సాహమిది. అధికారం కోల్పోయాక ఇలాంటి స్టేట్‌మెంట్లు వివిధ సందర్భాల్లో ఇచ్చారు కేసీఆర్. ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా అంటూ గత ఏడాది కాలంగా ఫామ్ హౌస్‌లో నుంచి ప్రకటనలు గుప్పించి కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆయన బయటకు రాకపోయినా కేటీఆర్, హరీశ్ రావులు ప్రజల్లో ఉంటూ పార్టీ నేతలకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నా.. వారి మాటలను పట్టించుకోని కొందరు నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇలా.. బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.ఆ క్రమంలో అధికారం కోల్పోతే ఇక ప్రజలతో, పార్టీతో పనిలేదా అని గులాబీ శ్రేణులే కేసీఆర్‌పై




చిర్రుబుర్రు లాడుతున్నాయి. కనీసం అసెంబ్లీకి కూడా హాజరుకాకపోతుండటంతో ఇక కేసీఆర్ పనైపోయింది. రాజకీయాల్లో యాక్టివ్ కావటం కష్టమేనన్న అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఫిబ్రవరి చివరి వారంలో భారీ బహిరంగ సభ పెడతామని ప్రకటించారు. దానికైనా కేసీఆర్ కట్టుబడి ఉంటారా లేదా అని బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. అయితే వారి అనుమానాలు పటాపంచలు చేస్తూ గులాబీబాస్ నిజంగానే ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చే పనిలో పడ్డారంట.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రభుత్వం కోల్పోయాక తొలిసారి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టబోతున్నట్లు పార్టీ వర్గాలు నమ్మకంగా చెప్తున్నాయి. ఏడాది పాలన తర్వాత కాంగ్రెస్ సర్కారు పాలనా వైఫల్యాలపై నిలదీసేందుకు ఆయన బయటకు వస్తున్నారంట. బహిరంగసభను తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లోనే నిర్వహించాలని కేసీఆర్ ఫిక్స్ అయ్యారంట. అందుకు తగిన ప్రాంగణం చూడాలని పార్టీ శ్రేణులకు ఆదిశించినట్టు తెలుస్తుంది.అధికారం కోల్పోయాక మాజీ ముఖ్యమంత్రి పాల్గొననున్న గజ్వేలు బహిరంగ సభకు 5 లక్షల మందిని సమీకరించాలి గులాబీపార్టీ టార్గెట్‌గా పెట్టుకుందంట. మెదక్ జిల్లాలోని గజ్వేలు నియోజకవర్గంలో అంతమంది పట్టే సభా స్థలి కోసం పార్టీ వర్గాలు అన్వేషిస్తున్నాయంట. ఇక గజ్వేలులోనే సభ పెట్టడానికి కారణముందంటున్నారు. 5 లక్షల మందిని సభకు తరలించడం అంటే వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారమే. అదీ ఎలాంటి పొలిటికల్ హడావుడి లేని తరుణంలో అంత మందిని సమీకరించాలంటే తడిసిమోపెడవుతుంది.వేరే చోట ఎక్కడైనా సభ పెడితే జనసమీకరణ కష్ట సాధ్యమవుతుంది కాబట్టి గజ్వేలునే సెలెక్ట్ చేశారంట. గజ్వేలు ఎమ్మెల్యేగా కేసీఆర్ మూడో సారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు, అది కాక గజ్వేలుని ఆనుకొని ఉన్న సిద్దిపేట ఎమ్మెల్యేగా మాజీ మంత్రి హరీష్‌రావు ఉన్నారు. దాంతో మామాఅల్లుళ్ల ప్రాతినిధ్యం వహిస్తున్న సెగ్మెంట్ల నుంచే మెజార్టీ జనాన్ని సమీకరిస్తే .. మిగిలిన ప్రాంతాల నేతలు అటు ఇటుగా వ్యవహరించినా పెద్దగా ఫరక్ పడదన్న ముందుచూపుతోనే గజ్వేలును ఎంపిక చేశారంటఅందుకు అనుగుణంగానే సభ నిర్వహణకు గులాబీ పార్టీ కసరత్తు చేస్తోందట. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనా వైఫల్యమే అజెండాగా ఈ సభను నిర్వహించాలని కారు పార్టీ భావిస్తోంది. ఇటీవల ఫాంహౌస్‌లో మాట్లాడినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం తీరును తాను ఇన్ని రోజులు మౌనంగా, గంభీరంగా చూస్తున్నానని.. తాను కొడితే మామూలుగా ఉండదని, గట్టిగా కొట్టడం తనకున్న అలవాటని డైలాగ్ వేశారు. తాను పదేళ్లు అధికారంలో ఉండి కూడా పూర్తి చేయలేని ప్రాజెక్టుల గురించి వదిలేసి సంగమేశ్వర, బసవేశ్వర పనులు ఆగిపోయాయన్నారు. ూఒఃఅ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, కూలిన కాళేశ్వరం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేకపోయారు. దాంతో గజ్వేలు సభలో ఆయన ఏ సబ్జెక్టులపై ఫోకస్ పెడతారన్నది ఆసక్తి రేపుతోంది.అదలా ఉంటే ఉన్నట్టుండి కేసీఆర్ బయటకు రావడం. బహిరంగ సభ పెడతాను అనడం వెనక ఉన్న వ్యూహం ఏంటన్నది చర్చనీయాంశంగా మారింది. ఓవైపు పార్టీ ముఖ్యనేతలను కేసులు వెంటాడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలు, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలకు సంబంధించి కేసీఆర్‌కు ఉచ్చు బిగుసుకునే పరిస్థితి కనిపిస్తుంది ? ఇప్పటికే ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఢిల్లీ లిక్కర్ కేసు విచారణలో ఉండగానే.. మరో లిక్కర్ స్కామ్‌లో కవిత పేరు వినిపిస్తుంది.. కేరళలో మద్యం కుంభకోణంలో సైతం కవిత ప్రమేయం ఉందని కేరళ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.పార్టీని నడిపిస్తున్న ముఖ్యనేతలు కేసులు, ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దాంతో అసలే వరుస ఓటముల భారంతో కుంగి పోతున్న కారు పార్టీ క్యాడర్ మరింత ఢీలా పడిపోతుంది. మరోవైపు బ్రేకులు లేకుండా కొనసాగుతున్న వలసలు కార్యకర్తలను మరింత గందరగోళంలోకి నెడుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అభ్యర్థులు కరువైనా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు. అది దృష్టిలో పెట్టుకునే కేసీఆర్ కాస్త లేట్ అయినా యాక్టివ్ అవ్వాలని చూస్తున్నారంట. పార్టీ లీడర్స్‌ను, క్యాడర్‌ను యాక్టివ్ చేయడానికే కేసీఆర్ బహిరంగసభ ప్లాన్ అనే చర్చ నడుస్తోంది. ఎలాగైనా సరే బహిరంగ సభను సక్సెస్ చేసి పార్టీ శ్రేణుల్లో భరోసా నింపాలని కేసీఆర్ పట్టుదలతో ఉన్నారంట. మరి చూడాలి గజ్వేలు సభతో ఆయనేం సాధిస్తారో?

# వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ప్రజల పాలిట అభయహస్తం కాదు, భస్మాసుర హస్తం.

## - మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్

లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేదని గ్రామసభలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ములుగు జిల్లా, బుట్టాయిగూడెంకు చెందిన కుమ్మరి నాగయ్య (నాగేశ్వర్ రావు) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. పట్టించుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖం చాటేస్తే, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పింది బిఆర్ఎస్ పార్టీ. నాగయ్యకు మంచి వైద్యం అందించి, ప్రాణాలు కాపాడేందుకు ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ఎంతో ప్రయత్నించింది. కానీ దురదృష్టవశాత్తు నాగయ్య ప్రాణాలు వదిలారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. తన చావుతోనైనా అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని అధికారులకు చెబుతూ పురుగుల మందు తాగి, ఆసుపత్రి పాలైన నాగయ్య దుస్థితికి ప్రభుత్వమే కారణం. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన



హత్య. ఉన్నదాంతో కుటుంబాన్ని పోషిస్తూ జీవితం గడుపుతున్న నాగయ్య కుటుంబంలో గ్రామ సభల పేరిట నిప్పులు పోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. భర్తను, తండ్రిని కోల్పోయి కన్నీరు మున్నీరు అవుతున్న భార్య, ముగ్గురు ఆడబిడ్డలను ఎవరు ఆదుకోవాలని అన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే యావతో, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరపకుండా, జాబితా విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేపింది కాంగ్రెస్ పార్టీ. దీంతో పాటు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు అంటూ బాహాటంగా ప్రకటించడంతో గ్రామ సభల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పట్ల ప్రజల్లో ఆందోళన మొదలైంది. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, ఏడాది పాలనలో మీరు చేసిందేముంది. గ్రామ సభల సాక్షిగా తిరగబడ్డ జనం, ఎక్కడిక్కడ నిలదీసిన దృశ్యాలు.. మీ 14 నెలల పాలన వైఫల్యాన్ని ఎత్తి చూపాయి.వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలిట అభయహస్తం కాదు, భస్మాసుర హస్తం.

రోడ్డున పడ్డ నాగయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రజలారా.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీపై కొట్లాడుదాం. హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందాం. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. ధైర్యం కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తున్నామని అన్నారు.

# రెసిడెన్షియల్ స్కూలు మరియు జూనియర్ కళాశాల సందర్శించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట

కొండపాక మండలంలోని దుద్దెడ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల బాలురు.. కొండపాక లో ఉన్న జగదేవపూర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్.. జూనియర్ కళాశాల బాలికలు.. మరియు కొండపాక మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని

జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

ఆకస్మికంగా సందర్శించి ఆయా హాస్టల్లో భోజనం, వసతి మరియు విద్యా సౌకర్యాలను పరిశీలించారు. ముందుగా దుద్దెడ టీజీడబ్ల్యూ ఆర్ఎస్ జెసి ని సందర్శించి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులతో వార్షిక పరీక్షల ప్రిపరేషన్ గురించి వాకబ్ చేశారు. మార్చి 6 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్నందున 100% ఉత్తీర్ణత సాధించాలంటే అన్ని సబ్జెక్టులను రిపీటెడ్ గా చదవాలని అన్నారు. ముఖ్యంగా ఈజీగా అర్థమయ్యే సబ్జెక్టులను ప్రాక్టీస్ చేస్తూ కఠిన తరమైన సబ్జెక్టులను అర్థం చేసుకోవడంలో ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు మంచిగా రాసేలా స్లిప్ టెస్ట్ లు ఎక్కువ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. వంటగదిని హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆకుకూరలు అధికంగా ఉండేలా మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ కృష్ణను ఆదేశించారు.

టీజీడబ్ల్యూఆర్ఎస్,జేసీ బాలికల గురుకుల విద్యాలయంలో వంటగది, స్టోరేజ్ రూములను పరిశీలించి మెనూ ప్రకారం అందించాలని, ఎక్స్పైరీ దగ్గర పడ్డ వంట సరుకులను వాడ రాదని, ఏదైనా సమస్య ఉంటే తెలియజేయాలని ప్రిన్సిపాల్ సవితను ఆదేశించారు.

అనంతరం బీసీ గర్ల్స్ హాస్టల్ లో విద్యార్థినిల లివింగ్ రూమ్స్ పరిశీలించి పైకప్పుకు పెయింట్స్ వేయించుకోవాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, విద్యార్థులు వివిధ స్కూళ్లకు చదువుకోవడానికి వెళుతున్నందున వారి సెక్యూరిటీగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గురుకుల విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించుటకు మరియు పెంచిన డైట్ చార్జీలు మరియు కాస్మెటిక్ చార్జీల ప్రకారం విద్యార్థులకు అవి సక్రమంగా అందుతున్నాయో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని అన్నారు. ఎక్స్పైరీ డేట్ దాటిన సరుకులను వాడ రాదని వాటి స్థానంలో ఫ్రెష్ సరుకులను వాడాలని చెప్పడం జరిగింది, బియ్యం కు సంబంధించి అవసరమైతే సివిల్ సప్లై ద్వారా చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పించిన కనీస అవసరాలు అన్ని గురుకులాలు, హాస్టల్లో విద్యార్థులకు లభించేలా పర్యవేక్షణ చేస్తున్నామని, పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత 10/10 జీపి సాధించేలా ఫోకస్ పెట్టేలా పర్యవేక్షణ చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించడం జరిగింది అని అన్నారు.

కలెక్టర్ వెంటా తాసిల్దార్ దిలీప్ కుమార్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

# కులగణనలో శాస్త్రీయత ఎక్కడ

హైదరాబాద్, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు ఫోన్ చేశారని.. మళ్లీ కలిసి పని చేయాలని పిలిచారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రచారంపై ఈటల రాజేందర్ స్పందిస్తూ.. ఫుల్ క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఈటల తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ తనకు ఫోన్ చేసి పిలిచారంటూ చక్కర్లు కొడుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. తానంటే గిట్టని వారు.. సోషల్ మీడియాలో ఉండే కొందరు సైకోలు, శాడిస్టులు మాత్రమే ఇలాంటి ప్రచారం చేస్తున్నారని ఈటల ఘాటుగా స్పందించారు. ఇందులో ఎలాంటి నిజం లేదని ఈటల రాజేందర్ ఖండించారు. తాను చాలా కాలంగా బీఆర్ఎస్, కేసీఆర్ విషయంలో తన స్పష్టమైన అభిప్రాయాన్ని చెబుతూనే ఉన్నప్పటికీ.. కొంతమంది కావాలనే పనిగట్టుకుని మరీ.. తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది పూర్తిగా బాధ్యత లేని వ్యక్తుల శాడిజమని అభిప్రాయపడ్డారు. తనపై ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపైనే త్వరలోనే చట్టపరమైన చర్యలు తీసుకుంటనని ఈటల రాజేందర్ హెచ్చరించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈటల రాజేందర్.. కీలక విషయాలు వెల్లడించారు. మళ్లీ కేసీఆర్ పిలిస్తే వెళ్తారా అంటూ.. జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు ఈటల తనదైన శైలిలో స్పందించారు. తామంతా బాధ్యత ఉన్న రాజకీయ నేతలుగా చెప్పుకొచ్చిన ఈటల.. ఇదేమీ పిల్లల ఆట కాదన్నారు. వాళ్ల పార్టీ వాళ్లది, తమ పార్టీ తమదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావటమే తన లక్ష్యమని ఈటల స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రోజులో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో సరైన సమాచారం లేదని పేర్కొన్న ఈటల రాజేందర్.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ జరిపిన కులగణనలో కూడా శాస్త్రీయత లేదంటూ విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే బీసీ-ఈ గ్రూప్ తీసుకొచ్చారన్నది తప్పుడు వాదన అని.. నిజానికి ఆతకుముందే కొన్ని ముస్లిం కులాలు బీసీ-బీ గ్రూప్‌లో ఉన్నాయని ఈటల వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిష్పక్షపాత దృష్టి, చిత్తశుద్ధి, సరైన ప్రణాళిక ఏమీ లేదన్నారు. ఒక కమిషన్ ఏర్పాటు చేసి.. దానికి చట్టబద్ధత కల్పించి, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కులాలను గుర్తించాకే జనగణన చేయాలని ఈటల రాజేందర్ సూచించారు. ఇలాంటివేవీ చేయకుండా కులగణన పేరిట ప్రజలను కాంగ్రెస్ సర్కార్ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. అవగాహన లేనివారు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని.. ఇది ప్రజలకు ఎటువంటి మేలు చేసే కార్యక్రమం కాదని ఈటల రాజేందర్ అభిప్రాయపడ్డారు.

# ముద్రగడకు సంఘీభావం తెలిపిన కాపు నేతలు

కిర్లంపూడి ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

కాపు ఉద్యమనేత,వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు ముద్రగడ పద్మనాభంకు మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పేర్ని నాని, కొట్టు సత్యనారాయణ,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, తదితరులు బుధవారం సాయంత్రం కాకినాడ జిల్లా, కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి చేరుకుని సంఘీభావం తెలిపారు... ఈసందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ..ముద్రగడ ఇంటి మీదకు ఒక వ్యక్తి అర్ధరాత్రి వచ్చి జనసేన పార్టీ కార్యకర్తను అంటూ బీభత్సం సృష్టించడాన్ని తీవ్రంగా ఖండించారు కాపు ఉద్యమాన్ని నడిపి,అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న ముద్రగడపై జరిగింది చిన్న దాడి అని అనుకోవడం లేదన్నారు. 70 ఏళ్ల పైబడిన ఆయన అనేక అవమానాలు తట్టుకుని నిలబడ్డారని, ఆయన ఇంటిపైజరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఇలాంటి ఆరాచక ఘటనపై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మౌనవ్రతం వీడి ఖండించాలని డిమాండ్ చేశారు...

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ఏలూరు ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

ఉంగుటూరు మండలం నాచుగుంట వద్ద హైవే పై గురువారం తెల్లవారుజామున ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. సాంకేతిక కారణాలతో నిలిచిన లారీని పరిశీలిస్తున్న డ్రైవర్, జట్టు కూలీని మరొక కంటేనర్ లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. , ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు హనుమాన్ జంక్షన్ వాసులుగా పోలీసులు గుర్తించారు.

# ముగ్గురు బైకు దొంగలు అరెస్టు

అమలాపురం

మోటార్ సైకిళ్ళను చోరీ చేస్తున్న ముగ్గురు అంతర్ జిల్లా దొంగలను అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. వీరితో పాటు మరో ముగ్గురు మైనర్ బాలురను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితులనుంచి 13 మోటార్ సైకిళ్ళు, మూడు ఎక్స్ట్రా బ్యాటరీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు మేకల వీర వెంకట శ్రీరామ మూర్తి, వీరమల్లు శశి కుమార్, దొంగ లోకేష్ లు అంబేద్కర్ కోనసీమ జిల్లా, విశాఖ జిల్లాలో పలు స్టేషన్ల పరిధిలో మోటార్ సైకిళ్ళను చోరీ చేశారని అమలాపురం డీఎస్పీ టీ ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిళ్ళు, బ్యాటరీల విలువ 8 లక్షల 82 వేల రూపాయలని డీఎస్పీ తెలిపారు.

# పత్తి కొనుగోళ్లు చేయాలని చెన్నూరు రైతుల అందోళన

మంచిర్యాల

చెన్నూర్ మండలంలో సీసీఐ పత్తి కొనుగోళ్ళు చేపట్టాలని రైతులు ఆందోళన చేపట్టారు. పత్తి కొనుగోళ్ళు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టికి రైతులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో మాట్లాడి వెంటనే పత్తి కొనుగోళ్ళు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# ఆదర్శ ఉద్యోగమే సంస్థ అభివృద్ధికి మూలం

## బద్వేలు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు..

బద్వేలు ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)

బద్వేల్ ఆర్టీసీ డిపో ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రోడ్డు భద్రతా ఉత్సవాల సందర్భంగా ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ జరిగినది ఈ కార్యక్రమం బద్వేలు డిపో మేనేజర్ ఆర్ సి నిరంజన్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఉద్యోగులను గూర్చి మాట్లాడడం జరిగింది. ఆదర్శంగా ఉద్యోగం చేయడం వలనే సమస్త అభివృద్ధి పథంలో పయనిస్తుందని భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని సమస్త మనుగడ కోసం ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తద్వారా సంస్థఅభివృద్ధి బాటలో పయణినించిభవిష్యత్ తరాలకు ఉద్యోగఅవకాశాలు కల్పించే అవకాశం ఉంటుందని తద్వారా కొంతవరకు నిరుద్యోగం తగ్గే అవకాశం ఉంటుందని అన్నారుసంస్థలో వారి వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడేసంస్థకుమనుగడ సాధ్యమని వ్యాఖ్యానించారు

డిపో మేనేజర్ నిరంజన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమిష్టి కృషి ఫలితమే మనం ఈ పీకే లోను మరియు కేఎంపిఎల్ లోనూ అలాగే సంక్రాంతి స్పెషల్ బస్సులు తిప్పడంలోనూ రెండవ స్థానంలో ఉన్నామని ఆ కృషి ఫలితం ఉద్యోగులకే చెందుతుందని ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంలో బాధ్యతాయుతంగా నడుచుకోవడం మూలానే మనం ముందుకు పోతున్నామని అలాగే ఎప్పటికప్పుడు బస్సులను కండిషన్లలో ఉంచుతూ సహకరిస్తున్న మెకానిక్ లు ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బస్సులను ఏర్పాటు చేయడంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ బిఎస్ నాయక్ కృషి ఎనలేని దని అలాగే కంట్రోలర్లు సిస్టం సూపర్వైజర్ ఇందులో భాగస్వామ్యం కావడం స్వాగతించదగ్గ విషయం అన్నారు

# న్యూడ్ వీడియోల కోసం యాప్..

## మస్తాన్ సాయి దగ్గర పెద్ద ఎత్తున అమ్మాయిల క్లిప్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 6,

యువతులను ట్రాప్ చేసి.. ప్రైవేటు వీడియోలతో బెదిరింపులకు పాల్పడుతున్న వ్యవహారంలో అరెస్టయిన మస్తాన్ సాయి భాగోతాలు హార్డ్ డిస్కుల కొద్దీ బయటపడుతున్నాయి. హీరో రాజ్ తరుణ్ మాజీ ప్రియురాలు లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మస్తాన్ సాయిని అరెస్టు చేసిన బాచుపల్లి పోలీసులు.. రిమాండ్ రిపోర్టు సమర్పించారు. ఈ రిపోర్టులో మస్తాన్ సాయి అరాచకాల చిట్టా మొత్తం బయటపెట్టారు పోలీసులు. లావణ్య ఫిర్యాదు చేసినట్టుగా ఆమెను హతమార్చేందుకు మస్తాన్ సాయి ప్లాన్ చేసినట్టుగా పోలీసులు నిర్ధారించారు. మస్తాన్ సాయి, అతడి స్నేహితుడు ఖాజాకు డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్టుగా రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. డ్రగ్స్ తీసుకుని ఆ మత్తులోనే లావణ్య ఇంటికి వెళ్లిన మస్తాన్ సాయి.. వివాదం సృష్టించినట్టు పేర్కొన్న పోలీసులు.. ఎన్డీపీఎస్ సెక్షన్‌ను కూడా జోడించారు.మస్తాన్ సాయి ల్యాప్‌టాప్‌లో ఉన్న లావణ్య వ్యక్తిగత వీడియోలను నటుడు రాజ్‌తరుణ్ గతంలోనే తొలగించగా.. అంతకు ముందే ఆ వీడియోలను ఇతర డివైస్‌లలోకి మస్తాన్ సాయి కాపీ చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. లావణ్యను పలుమార్లు మర్డర్ చేయడానికి మస్తాన్ సాయి యత్నించినట్టుగా విచారణలో వెల్లడైంది. లావణ్య వద్ద ఉన్న హార్డ్ డిస్క్ కోసం ఆమెను చంపేందుకు మస్తాన్ సాయి ప్లాన్ చేసినట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే జనవరి 30వ తేదీన లావణ్య ఇంటికి వెళ్లి చంపేందుకు ప్రయత్నించినట్టు వెల్లడించారు.పోలీసుల దర్యాప్తులో మస్తాన్ సాయి భాగోతాలు బాగానే బయటపడ్డాయి. వీకెండ్స్‌లో తన విల్లాలో భారీగా డ్రగ్స్ పార్టీలు నిర్వహించేవాడు. ఆ పార్టీలకు అమ్మాయిలను పిలిచి.. వారికి డ్రగ్స్ ఇచ్చేవాడు. అమ్మాయిలు డ్రగ్స్, గంజాయిలాంటి మత్తు పదార్థాలు తీసుకుంటున్న సమయంలోనే వీడియోలు రికార్డ్ చేసేవాడు. అమ్మాయిలు మత్తులోకి జారుకున్న తరువాత వారిపై మస్తాన్ సాయి లైంగిక దాడి చేసేవాడు. ఆ సమయంలో వీడియోలు రికార్డు చేసేవాడు. పోలీసులకు అలాంటి వీడియోలు సెల్‌ఫోన్లు, హార్డ్ డిస్కుల్లో కుప్పలు తెప్పలుగా దొరికాయి. మస్తాన్ సాయి సెల్ ఫోన్, హార్డ్ డిస్కులపై ఎఫ్ఎస్ఎల్ బృందం ఇంకా దర్యాప్తు చేస్తోంది.ఫిబ్రవరి 3వ తేదీన లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి మస్తాన్ సాయిని అదుపులోకి తీసుకున్నారు. నటుడు రాజ్‌తరుణ్ తనతో విడిపోవడానికి మస్తాన్ సాయి ప్రధాన కారణమని లావణ్య తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మస్తాన్ సాయి పలువురు అమ్మాయిల వ్యక్తిగత వీడియోలు చిత్రీకరించినట్టు ఆరోపించగా.. విచారించిన పోలీసులు.. గుట్టలుగుట్టలుగా అమ్మాయిల నగ్న వీడియోలను గుర్తించారు. ఇందులో లావణ్యకు చెందిన వీడియోలు కూడా సుమారు 40 వరకు ఉన్నట్టు సమాచారం. మస్తాన్ సాయి సోదరి వివాహానికి వెళ్లిన సమయంలో లావణ్య బట్టలు మార్చుకుంటున్న సమయంలో సీక్రెట్‌గా వీడియో తీయగా.. దాన్ని అడ్డం పెట్టుకుని శారీరకంగా మానసికంగా చాలా ఇబ్బందులు పెట్టినట్టు లావణ్య ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయాన్ని రాజ్ తరుణ్‌కు కూడా చెప్పినట్టు సమాచారం. స్వయంగా సాఫ్ట్ వేర్ అయిన మస్తాన్ సాయి.. ఈ వీడియోల కోసం ప్రత్యేకంగా ఓ యాప్‌నే క్రియేట్ చేసినట్టుగా తెలుస్తోంది. మరోవైపు.. లావణ్యతో సహా పలువురు అమ్మాయి ఈమెయిల్స్ హ్యాక్ చేసి.. వారి సీక్రెట్‌లను తెలుసుకుని.. వాటిని అడ్డం పెట్టుకుని అరాచకాలు చేసినట్టుగా తెలుస్తోంది. కాగా.. మస్తాన్ సాయి భాగోతాలు ఇంకా చాలా ఉన్నాయని.. అవన్నీ తానే స్వయంగా చెప్తానంటూ లావణ్య ఇప్పటికే స్టేట్ మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే.

# రేషన్ కార్డులకు నిబంధనల కిరికిరి

హైదరాబాద్, ఫిబ్రవరి 6, (న్యూస్ పల్స్)



తెలంగాణలో గత పదేళ్లుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో...కొత్త రేషన్ కార్డులకు భారీగా అప్లికేషన్లు వస్తున్నాయి. కొత్తగా పెళ్లైన జంటలు రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకుంటున్నారు. అయితే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కాకపోవడం, కొత్త నిబంధనలతో అర్జీదారుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది.తెలంగాణలో గత పదేళ్లుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో...కొత్త రేషన్ కార్డులకు భారీగా అప్లికేషన్లు వస్తున్నాయి. కొత్తగా పెళ్లైన జంటలు రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకుంటున్నారు. పిల్లల పేర్లు జోడింపు, మరణించిన వారి పేర్లు తొలగింపు..ఇలా రేషన్ కార్డులో మార్పు చేర్పుల కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణతో పాటు జారీ ప్రక్రియ ప్రారంభించింది. జనవరి 26న మండలానికి ఒక గ్రామం చొప్పున కొత్త రేషన్ కార్డులు జారీ చేశారు. ఇక కొత్త రేషన్ కార్డులకు మార్గం సుగమం అయ్యిందని దరఖాస్తుదారులు భావించారు. అయితే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కాకపోవడం, కొత్త నిబంధనలతో అర్జీదారుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది.కొత్త రేషన్ కార్డుల జారీలో ప్రభుత్వం నూతన నిబంధనలను అమలులోకి తెచ్చింది. 360 డిగ్రీ సాఫ్ట్వేర్ తో రేషన్ కార్డులకు అప్లై చేసుకున్న వారి ఆదాయ వివరాలను ఆధార్ కార్డు సాయంతో స్కాన్ చేస్తున్నారు. దీంతో దరఖాస్తుల ఆదాయ వివరాలు, వారికి కారు ఉన్నా, ప్లాట్లు, ఇళ్లు ఉన్నా స్పష్టంగా తెలుస్తుంది. ఎక్కువ ఆదాయ వనరులు ఉన్న వారి దరఖాస్తులను అధికారులు తిరస్కరణ జాబితాలో పెడుతున్నారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు... ఆదాయ లెక్కింపు విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు మార్చి అందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇటీవల మండలానికి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా వంటి పథకాలు అమలుచేశారు. కొత్త కార్డులు పొందిన వారికి వచ్చే నెల నుంచి రేషన్ దుకాణాల్లో బియ్యం, ఇతర సరకులు పంపిణీ చేయనున్నారు. పదేళ్ల నుంచి కొత్త కార్డులు, మార్పు చేర్పులకు దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ప్రజాపాలన, కుటుంబ సర్వేలో అనేక మంది కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా కార్డుల కోసం నిరీక్షిస్తున్నారు. అయితే ప్రభుత్వం ఎంత మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తుందోనన్న

# హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేయాలి

## -సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వరయ్య

## -సీఎస్, సీఎం, హోంమంత్రికి లేఖ

అమరావతి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)కు గురువారం ఆయన ఒక లేఖ రాశారు. వాటి ప్రతులను సీఎం నారా చంద్రబాబుకు, హోంమంత్రి వంగలపూడి అనితకు పంపారు. 15 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమితులైన దాదాపు 400 మంది హోంగార్డులు చాలీచాలని రోజు వారి వేతనాలతోను, కుటుంబాలకు దూరంగా ఉంటూ తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారంతా ఆంధ్రప్రదేశ్ స్థానికతను కలిగి ఉన్నారని, ఇంటర్మీడియట్ వరకు వారి చదువు ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగిందని, దీంతో వారు తెలంగాణలో నాన్ లోకల్‌గా పరిగణించబడుతున్నారని పేర్కొన్నారు. ఈ కారణాలతో తెలంగాణలోని కానిస్టేబుల్ ఎంపికలో హోంగార్డులకు ఇచ్చే వెసులుబాటును కోల్పోతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కానిస్టేబుల్ ఎంపికలో దరఖాస్తు చేసుకోగా, వారి సర్వీసు తెలంగాణలో ఉండటంతో..వారికి ఆంధ్రప్రదేశ్ కోటా వర్తించబోదని చెబుతున్నారని, ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హోంగార్డులు నష్టపోతున్నారన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు తదితర అన్ని సంక్షేమ పథకాలనూ కోల్పోవడంతోపాటు, వారి పిల్లల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. తెలంగాణలో పనిచేస్తున్న హోంగార్డుల మనోవేదన్ని అర్థం చేసుకుని వారిని ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రం స్థానికత కలిగి..ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 400 మంది హోంగార్డులు పనిచేస్తున్నారన్నారు. దీంతో తెలంగాణ స్థానికత కలిగిన 400 మంది హోంగార్డులను తెలంగాణకు బదిలీచేసి, ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగిన 400 మంది హోంగార్డులను ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేయడం వల్ల ప్రభుత్వంపై ఎలాంటి బడ్జెట్ భారం ఉండబోదని ఆయన తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను వారి స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో ఈశ్వరయ్య విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేసిన లింగిడి వెంకటేశ్వర్లు

వరంగల్

వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా గురువారం ప్రజావాణి పార్టీ తరపున లింగిడి వెంకటేశ్వర్లు రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేసారు.

# గోదావరిలో దూకుతాం..

## భార్యాపిల్లలతో వ్యక్తి అదృశ్యం

## కలకలం రేపిన ఆత్మహత్య లేఖ

కోనసీమ

ప్రయాగరాజ్ మహా కుంభమేళా సాక్షిగా గోదావరి నదికి ఆహుతి అవుతామని ఆత్మహత్య లేఖ రాసి ఇద్దరు చిన్నారులతో సహా భార్యాభర్తలు అదృశ్యమయ్యారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెంకి చెందిన అంతర్వేదిపాలెం శ్రీను అప్పుల బాధతో తన భార్య గంగాభవాని(35), కుమార్తె దేవాజ్ఞ(6), కుమారుడు మాధవ్(4)తో సహా ఆత్మహత్య చేసుకుంటామని బైక్పై వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

# చిన్నారి మృతి

## టీకా వికటించిందని బంధువుల ఆరోపణ

సిరిసిల్ల

రాజన్నసిరిసిల్ల జిల్లా నేరెళ్ళ గ్రామానికి చెందిన లలిత - రమేష్ దంపతుల 45 రోజుల వయసుగల కూతురుకు నేరెళ్ళ పీహెచ్సీలో టీకా వేయించారు. అయితే ఇంటికి వెళ్ళాక పాప అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో తిరిగి ఆసుపత్రికి తీసుకరాగా అప్పటికే పాప మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. వైద్యుల నిర్లక్ష్యమే పాప మృతికి కారణమని ఆరోపిస్తూ కుటుంబసభ్యులు ధర్నాకు దిగారు.

# మారుతి సుజుకి మొదటి ఎలక్ట్రిక్ కార్ లాంచ్

అద్భుతమైన 500 ప్లస్ మైలేజ్ రేంజ్ తో తమ మొదటి ఎలక్ట్రిక్ కార్ ఈ విటారాను లాంచ్ చేసిన మారుతి సుజుకి. బంజారా హిల్స్ నెక్స షో రూమ్ లో మారుతి కమర్షియల్ బిజినెస్ హెడ్ వినీత్ జైన్, రీజినల్ మేనేజర్ అమిత్ కుమార్ తో కలిసి తమ మొదటి ఎలక్ట్రిక్ కారును లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు మారుతీ లో కేవలం పెట్రోల్ సిఎన్జి వాహనాలు ఉండటమే అందరికీ తెలుసు కానీ తమ కస్టమర్ల ఆకాంక్ష మేరకు ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న తమ మొదటి ఎలక్ట్రిక్ వెహికల్ ఈ విటారాను రెండు వేరియేషన్స్ తో 500 ప్లస్ మైలేజ్ తో మార్కెట్లోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈనెల భారత మొబిలిటీ ఎక్స్ పోలో ఢిల్లీ వేదికగా ఈ కారు లాంచ్ చేసామని అన్నారు. ఈరోజు హైదరాబాదులో ఈ కార్ ను తమ కస్టమర్లకు అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. దేశవ్యాప్తంగా మారుతికి ఉన్న అతి పెద్ద నెట్వర్క్ కారణంగా ఈ ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్, మెయింటెనెన్స్ విషయంలో తమ కస్టమర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తాము సేవలు అందించనున్నామని అన్నారు. మారుతి అంటేనే అతి తక్కువ మెయింటెనెన్స్ తో నడిచే వాహనాలు అని ఇప్పటికే తమ కస్టమర్లలో మంచి పేరు ఉన్న కారణంగా ఇప్పటికే బుకింగ్స్ అధిక సంఖ్యలో వస్తున్నాయని ఈ ఎలక్ట్రిక్ వాహనాలు బుకింగ్ చేసుకునే కస్టమర్లు ఏప్రిల్ మొదటి వారం నుండి వారికి వీలు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ ఎలక్ట్రిక్ కార్ లాంచ్ సందర్భంగా ప్రముఖ క్యాబ్ సంస్థ మొట్టమొదటిగా 28 వాహనాలు బుకింగ్ చేయడం జరిగింది అని వాటిని ఈరోజు విజయవంతంగా వారికి డెలివరీ కూడా చేస్తున్నట్టు తెలిపారు.

# తీన్మార్ మల్లన్న శాసన మండలి సభ్యత్వం రద్దు చేయాలి: రెడ్డి సంఘాల నాయకులు



కరీంనగర్, ఫిబ్రవరి 6(భారత శక్తి):శాసన మండలి సభ్యుడు చింతపండు నవీన్ ( తీన్మార్ మల్లన్న) రాష్ట్రం లోని అగ్ర కులాలను, రెడ్డి కులాన్ని అసభ్య పదజాలం తో దూషించడాన్ని తీవ్రం గా ఖండిస్తూ ఆయన వెంటనే శాసనమండలి నుండి తొలగించాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ తో ఆయన నివాసంలో రెడ్డి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతూ, జాతి ఐక్యతకు భంగం కలిగేలా ప్రవర్తిస్తున్న మల్లన్న పైన వెంటనే చర్యలు తీసుకోవాలని కోరగా స్పందించిన చైర్మన్ సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, చట్ట ప్రకారంగా బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు .మీడియాతో మాట్లాడుతూ రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ వెంటనే తీన్మార్ మల్లన్న రెడ్డి సమాజానికి క్షమాపణలు చెప్పాలని, ఇలాంటి వ్యక్తి పైన ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని లేని యెడల భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రెడ్డి ప్రజాప్రతినిధులు దీనిపై స్పందించి మల్లన్న పై చర్యలు తీసుకునేలా ముఖ్యమంత్రి పైన ఒత్తిడి తీసుకురావాలని లేని ఎడల రెడ్డి సామాజిక వర్గం నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర సహా అధ్యక్షులు భుంపల్లి.రాఘవరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల.శ్రీనివాస్ రెడ్డి, ఆర్బీవీఆర్ఆర్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ దారం.జగన్నాథ్ రెడ్డి, ఈ సి మెంబర్ న్యాలకొండ.ప్రసన్న రెడ్డి, ఐక్య వేదిక జిల్లా కో ఆర్డినేటర్ కొన్న.వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పోటు.మల్లారెడ్డి, రెడ్డి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ దే, కాంగ్రెస్ పార్టీలో యూత్ కి పెద్దపీట

## సిఎం నాయకత్వంలో రాష్ట్ర అన్ని రంగాల్లోఅభివృద్ధి

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, ఫిబ్రవరి 6(భారత శక్తి): తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో యువజన కాంగ్రెస్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని, ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ కు గెలుపు అని కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణంలోని ఎన్ గార్డెన్ లో ఉ మ్మడి కరీంనగర్ జిల్లా యువజన ఆత్మీయ సమ్మేళనం జరిగింది.యువజన రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడడమే లక్ష్యంగా యువత కష్ట పడి పని చేయాలనీ పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అద్భుతంగా ముందుకు వెళ్తుందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఉంటుందని, కరీంనగర్ జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడం శుభపరిణీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. నాలుగు నెలల ఎమ్మెల్సీ పర్యటనలో చాలా సమస్యలు తమ దృష్టికి వచ్చాయని.. వాటన్నిటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తనపై ఉందని గుర్తు చేశారు. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తుందని గుర్తు చేశారు.. తాను రాజకీయాలు చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని కేవలం నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు.

జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ టికెట్ ప్రకటించగానే ఆయన గెలుపు ఖాయమైందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి నరేందర్ రెడ్డి కి అత్యధిక మెజార్టీ ఇస్తామని వెల్లడించారు.రానున్న 20 రోజుల్లో ప్రతి యువజన కార్యకర్త ఒక్కొకరు 200 ఓట్లు వేయించాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపులో యువజన కాంగ్రెస్ పాత్ర ఉ ంటుందని పునరుద్ఘాటించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అవినాష్ గౌడ్ వెంకటేష్, ముత్యం శంకర్, బీరం రాజేష్ గుర్రం వాసు, మునిగంటి అనిల్, ఫహద్, బండి కిషన్ రెడ్డి, ఆంక్ష రెడ్డి, జెరిపోతుల వాసు,తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## లిలిగ్రౌండ్ లెవెలింగ్ చేసి వెంటనే ఎర్ర మట్టి వేయాలిలి



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 06:ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు.గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వివిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి, పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా గ్రౌండ్ లెవెలింగ్ చేయడం, ఎర్ర మట్టి వేయడం, ఎటువంటి రాళ్ళు లేకుండా గ్రౌండ్ ను శుభ్రం చేయడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రౌండ్ లో ఉన్న పెద్ద చెట్లను తొలగించవద్దని, అక్కడ కూర్చోని గేమ్ చూసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురికి నీరు గ్రౌండ్ లోకి రాకుండా డ్రైయిన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్దం చేసి నివేదిక అందించాలని అన్నారు. పాత భవనాల డిమాలిషన్ కు సైతం ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గ్రౌండ్ కు కాంపౌండ్ వాల్ ఉందని అధికారులు తెలిపారు. గ్రౌండ్ లో ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా అవసరమైన నెట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రౌండ్ లెవెలింగ్ చేసి, అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,కోచ్ ఆదర్శ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో అద్బుత ప్రదర్శన కనబరుస్తున్న విద్యార్థినులకు అభినందనలు: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 06:క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్ ను, కలెక్టరేట్ లో సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలలో విజేతలైన వివిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలో విజయం సాధించడం, ఖేలో ఇండియా స్థాయిలో అండర్ 13,15,17 గ్రూప్ లలో రన్నర్స్ గా నిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించేలా తీర్చిదిద్దిన టీమ్ కోచ్ మాధురీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో జరిగే అనేక పోటిలలో సైతం రాణించి మంచి ఫలితాలు సాధించాలని, క్రీడాకారులకూ అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఆదర్శ కుమార్, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోని అన్ని వర్గాలకు మేలు చేసే బడ్జెట్

## మైనారిటీ సంక్షేమం కోసం 3350 కోట్లు కేటాయించడం సంతోషకరం

### బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్



కరీంనగర్, ఫిబ్రవరి 6(భారత శక్తి):కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా శాఖ అధ్యక్షులు ఎండి సమీపర్వెజ్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ తెలంగాణ చౌక్ లో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని, వికసి త్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు. రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు గొప్ప శుభవార్త లాంటిదని, వేతన జీవులకు గొప్ప వరం లాంటిదన్నారు. అలాగే క్యాన్సర్ వంటి ఇతర తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన 36 రకాల మందులను ప్రాథమిక కస్టం డ్యూటీ నుంచి మినహాయించడంతోపాటు ఆరు లైఫ్ సేవింగ్ మెడిసిన్స్ పై కస్టం డ్యూటీ ని ఐదు శాతానికి తగ్గించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం అందుకు అవసరమైన మందులు చౌకగా ఉంటాయని మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటన చేయడం సంతోషకరమైన విషయమన్నారు. మొత్తం మీద మందుల జాబితాలో 36 రకాల ప్రాణాలు రక్షించే మందులు ఉండడం హెల్త్ సెక్టార్ ప్రజలకు ఊరటనిచ్చే విషయమన్నారు. బడ్జెట్లో రైతుల శ్రేయస్సు అభివృద్ధి కోసం ప్రయోజనం కలిగే కేటాయింపులు జరిగాయన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పు ధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉ త్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం , పీఎం దన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటు లభించేలా ఉన్నాయన్నారు. మొత్తం మీద బడ్జెట్ కేటాయింపులు అన్ని వర్గాలను పేద మధ్యతరగతి ప్రజలను సంతృప్తిపరిచే విధంగా ఉన్నాయని, అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే, ముఖ్యంగా మైనారిటీ సంక్షేమం అభివృద్ధి కోసం 3350 కోట్లు కేటాయించడం సంతోషకరమని, చారిత్రకమైన బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బలబ్బీర్ సింగ్, పార్లమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజుద్దీన్, మొహమ్మద్ సిద్ధిక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సైజాద్, మొహమ్మద్ సమీ, సాబీర్,ఫసి, సైద్, బిజెపి రూరల్ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అఫ్రోజ్, రవీందర్ పాల్ సింగ్, రాజ్ పాల్ సింగ్, ఇందర్ జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల అరెస్టులు అప్రజాస్వామికం



ములుగు, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 06:తమను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించడం అప్రజాస్వామికమని ములుగు మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పాప పవన్ నాయక్ అన్నారు. శాంతి యుతంగా హైదరాబాదులోని సెక్రటేరియట్ వద్ద తమ పెండింగ్ బిల్లులను ఇచ్చేందుకు, డిమాండ్లను ప్రజాస్వామ్యబద్ధంగా తెలుపుతూ నిరసన వ్యక్తం చేసేందుకు తాము వెళ్తుంటే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం చాలా దారుణమని ఇది ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లో నిర్భందించిన వారి లో ములుగు మండలంలోని మాజీ సర్పంచులు జాకారం మాజీ సర్పంచ్ దాసరి రమేష్, దేవ నగర్ మాజీ సర్పంచ్ మిద్దెబోయిన రాములు, ఇంచర్ల మాజీ సర్పంచ్ మోరి రాజయ్య, గుర్తురు తండా మాజీ సర్పంచ్ తిరుపతి, రామచంద్రపురం మాజీ సర్పంచ్ హాట్కర్ కల్పన రూప్సింగ్, ఉన్నారు.

# నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ




వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఫిబ్రవరి6:వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు.

ఉదయం నల్లబెల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీ స్టేషన్ ఎక్కడ వున్నాడు, మిగితా సిబ్బంది ఏం విధులు నిర్వహిస్తున్నారో స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ పరిసరాలను సీపీ పరిశీలించారు.

# శ్రీ భూమి బ్యాంకెట్ హాల్ ను మూసివేయాలి

## రోడ్డుపైనే వందలాది వాహనాలు

## పట్టించుకోని మున్సిపల్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి



కరీంనగర్, ఫిబ్రవరి 6(భారత శక్తి):కరీంనగర్ నగరంలోని పదవ డివిజన్ పరిధిలో గల శ్రీ భూమి బ్యాంకెట్ హాల్ నిబంధనలకు విరుద్ధంగా ఉందని, పంక్షన్ అయితే చాలు రోడ్డుపై వందలాది వాహనాలు నిలపడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఆరోపించారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో శ్రీ భూమి బ్యాంకెట్ హాలుతో హనుమాన్ నగర్, గణేష్ నగర్, తిరుమల్ నగర్, బాలాజీ నగర్, కోతి రాంపూర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మున్సిపల్, ట్రాఫిక్ పోలీసులు బ్యాంకెట్ హాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్వశక్తి కాలేజ నుండి పోచమ్మ టెంపుల్ వెళ్ళు బైపాస్ రోడ్డులో ఉన్న ఈ బ్యాంకెట్ హాల్ కు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండవలసిన ఫైర్ సేఫ్టీ, పార్కింగ్ స్థలము లేదని, బ్యాంకెట్ హాల్ పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కిన మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై వాహనం పెడితే ఫోటో కొట్టి చాలన్లు వేసే ట్రాఫిక్ పోలీసులకు బ్యాంకెట్ హాలు ముందు రోడ్డుపై వందలవాహనాలు కనిపించకపోవడం విచిత్రంగా ఉందనీ విమర్శించారు.ఫంక్షన్ అయితే ఈ రహదారి నుండి వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోడ్డును ఆక్రమించి రోడ్డు వెంట కార్లు, మోటార్ సైకిల్ లు నిలిపి వేస్తున్నారని మండిపడ్డారు.ఫంక్షన్ల ల కోసం బుక్ చేసుకుంటే లక్షల రూపాయలు వసూలు చేస్తున్న బ్యాంకెట్ హాల్, ఫంక్షన్ హాల్ యజమానులు కనీస వసతులు కల్పించకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ నగరంలో బ్యాంకెట్ హాలు,ఫంక్షన్ హాల్స్ కి చాలా వాటికి పార్కింగ్ స్థలాలు, కనీస వసతులు, ఫైర్ సేఫ్టీ లేవని ఏదైనా ప్రమాదం జరిగితే ఎంత నష్టం జరుగుతుందో ఊహించలేమని వెంటనే పార్కింగ్ స్థలాలు లేని, ప్రభుత్వ నిబంధనలు పాటించని కోరారు. ఇప్పటికైనా వాటిని గుర్తించి మున్సిపల్ కమిషనర్ సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణకు కాషాయ రంగు పులుముతున్నారు

-దళితుడిని జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీ

-30 ఏళ్ల పోరాటంతోనే మాదిగల మాదిగ ఉపకులాల పోరాటం ఫలించింది: ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు కవ్వంపెల్లి





కరీంనగర్, ఫిబ్రవరి 6(భారత శక్తి):మంద కృష్ణ మాదిగ ఎస్సి వర్గీకరణకు కాషాయ రంగు పులుమితున్నారని మనకొండూరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారయణ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు కాంగ్రెస్ ప్రజా పాలన ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా, నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో గురువారం నగరంలో అంబేద్కర్ చౌరస్తా నుండి జగ్జీవన్ రామ్ చౌరస్తా వరకు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్. ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం గారు, జిల్లా నగర కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి అరుణ్, లింగంపల్లి బాబులతో కలిసి అంబేద్కర్ , జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిచారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాదిగల పాలిట దేవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, వర్గీకరణ చేసిన సందర్భంగా డప్పు వాయిద్యాలతో ర్యాలీగా తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. 30 ఏళ్ల వర్గీకరణ పోరాటానికి తెరదించుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానానికి అన్ని వర్గాలు మద్దతు తెలిపాయన్నారు.ఎన్నో పోరాటాలు కారణంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందనీ , వర్గీకరణ వల్ల ఎవరి వాటా ఎంతో అని చేవెళ్ల ఎన్నికల మేనిఫెస్టోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున కర్గే వాగ్దానం చేయడం జరిగిందన్నారు. మందకృష్ణ మాదిగ కాషాయం పార్టీ వైపు నడుస్తున్నాడని, దీనికి ముందే తెరదించుతూ వర్గీకరణ చేయడం జరిగిందని చెప్పారు. కొద్దిమంది రిజర్వేషన్ 11 శాతం పెంచితే బాగుండేది అంటున్నారనీ, మళ్లీ 2026 సంవత్సరంలో జనాభా లెక్కల ప్రకారం మా పార్టీ మా దైవమైన రేవంత్ రెడ్డి మళ్ళీ రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతామని హామీ ఇచ్చారని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ నాయక్, కల్వల రామచందర్, సముద్రాల అజయ్, జీడి రమేష్, పోతారపు సురేందర్, దీకొండ శేఖర్ ,హస్తపురం రమేష్, మారంపల్లి లక్ష్మీనారాయణ, గాలి అనిల్ కుమార్, హస్త పురం తిరుమల ,కాంపల్లి కీర్తి కుమార్, అహమ్మద్ అలీ ,గజ్జల ఆనంద్, కుర్ర పోచయ్య, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ,పులి ఆంజనేయులు గౌడ్ ,విక్టర్, రాచకొండ ప్రభాకర్ ,సలీముద్దీన్, మొరంపల్లి రమణారెడ్డి, సిరిపురం నాగప్రసాద్ ,షబానా మహమ్మద్, హనీఫ్, జ్యోతి రెడ్డి, పెద్ది గారి తిరుపతి ,బోనాల మురళి, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు 15 నామినేషన్లు దాఖలు







కరీంనగర్, ఫిబ్రవరి 6(భారత శక్తి):మెదక్, నిజామాబాద్, కరీంనగర్,ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం 15 నామినేషన్లు దాఖలయ్యాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 12 మంది నామినేషన్ వేయగా, టీచర్స్ ఎమ్మెల్సీకి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుండి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్లు స్వీకరించారు.

::పట్టభద్రుల స్థానం::

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సంగారెడ్డి జిల్లా కంది మండలానికి చెందిన లంటు చంద్రశేఖర్ నామినేషన్ వేయగా, కరీంనగర్ లోని విద్యానగర్ కు చెందిన యాదగిరి శేఖర్ రావు తరఫున పచ్చునూరి సురేందర్ నామినేషన్ దాఖలు చేశారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన మేకల అక్షయ్ కుమార్, నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం చిట్టాపూర్ కు చెందిన అబ్బగోని అశోక్ గౌడ్, నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన దేవతి శ్రీనివాస్, నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం పెరుందేవి గూడేనికి రైకల సైదులు, జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం గుండం పల్లికి చెందిన గుయ్య సాయి కృష్ణమూర్తి, కరీంనగర్ నగరానికి చెందిన ఎడ్ల సాయి కృష్ణప్రియ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్లు దాఖలు చేశారు.సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన దొడ్ల వెంకటేశం, మంచిర్యాల జిల్లా తిరుమలగిరి కాలనీకి చెందిన కొమిరెడ్డి మహేష్, నిజామాబాద్ కు చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కొసునూరు పల్లికి చెందిన వేముల విక్రమ్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ కి నామినేషన్ వేశారు.

::ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి::

మెదక్ జిల్లా టేకుమల్ మండలం ఎల్లుపేట గ్రామానికి చెందిన మామిడి సుధాకర్ రెడ్డి, సికింద్రాబాద్ ఈస్ట్ మారేడుపల్లికి చెందిన మల్కా కొమురయ్య, సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం న్యామల్కాపూర్ కు చెందిన వై. అశోక్ కుమార్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీకి నామినేషన్ దాఖలు చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి ఇదివరకే నామినేషన్ వేసిన ఆదిలాబాద్ జిల్లా యాపల్ గూడాకు చెందిన మంచి కట్ల ఆశమ్మ మరో రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఇదివరకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేసిన మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడేనికి చెందిన కంటే సాయన్న మరో సెట్ నామినేషన్ సమర్పించారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీకి ఇదివరకే నామినేషన్ దాఖలు చేసిన కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సిలివేరి శ్రీకాంత్ మరో సెట్ నామినేషన్ అందజేశారు. ఇప్పటివరకు పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు కలిపి మొత్తం 28 మంది నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో 21 మంది గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి, ఏడుగురు టీచర్స్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేశారు.

# తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : జిల్లా సంక్షేమ అధికారి కె.శిరీష

ములుగు జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6 (భారత శక్తి) : గత 15 రోజుల నుండి వరుసగా పత్రికల్లో అసత్య ఆరోపణలతో తప్పుడు ప్రచారాలు చేపిస్తూ మానసికంగా నన్ను వేధిస్తున్నారని ములుగు జిల్లా సంక్షేమ శాఖ (బిడబ్ల్యుఓ) అధికారిని కూచన శిరీష అన్నారు. నీతి నిజాయితీతో చిత్తశుద్ధితో ఉద్యోగం చేస్తున్న తనను వరుసగా ఒక ప్రణాళికతో ఆరోపణ సృష్టిస్తూ మహిళా శిశు సంక్షేమ శాఖ గౌరవానికి భంగం కలిగేలా వ్యక్తిగతంగా నాపై చెప్పలేని పదజాలంతో దూషించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇదంతా కావాలని చేస్తున్నారని తనెప్పుడూ కూడా బాధ్యతలు కావాలని అడగలేదు, డిపార్ట్మెంట్ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నప్పటికీ కొందరు కావాలని ఇదంతా చేస్తున్నారని అన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేస్తూ పనులలో పురోగతిని సాధించినప్పటికీ ఈ నాలుగు నెలల్లోనే వివిధ కార్యక్రమాలు విజయవంతంగా చేస్తూ శాఖపరమైన పనులు చిత్తశుద్ధితో చేస్తున్నప్పటికీ కొన్ని పత్రికల్లో తప్పుడు వార్తలు రాపిస్తున్న సూత్రధారులు, పాత్రధారులు రెండు నెలల క్రితం వచ్చిన సిడిపిఓ (ఎఫ్ఎసి) ద్వారా అసత్య ఆరోపణలు చేపిస్తూ వ్యక్తిగత జీవితానికి, ఉద్యోగ పనులకు భంగం కలిగిస్తూ తనను మానసిక వేదనకు గురిచేస్తూ విధులకు ఆటంకం కలిగించే విధంగా వారి శక్తి



యుక్తులను ఉపయోగిస్తూ శాఖకు భంగం కలిగిస్తూ జిల్లాకు చెడ్డపేరు తేవడానికి ప్రయత్నిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తను డిడబ్ల్యుఓ అదనపు బాధ్యతలు నిర్వహించడానికి సుముఖంగా నేను లేను నిజనిర్ధారణ జరిగే వరకు సిడిపిఓ గానే కొనసాగుతానని డి డబ్ల్యూ ఓ అదనపు బాధ్యతలనుండి విముక్తి కలిగించి ఇన్ని రోజులుగా నా పైన అసత్య ఆరోపణలను చేస్తున్న వారిపై విచారణ కమిటీ నిజ నిర్ధారణ చేసి సూత్రధారులు పాత్రధారుల పైన శాఖ పరమైన చర్యలు తీసుకొవాలని కలెక్టర్ ను, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను కోరారు.

# మినీ మేడారం జాతర ఏర్పాట్లు పూర్తి, అధికారులు సమన్వయంతో మినీ జాతరను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

తాడ్వాయి/ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6: (భారత శక్తి) : ఈ నెల 12 నుండి 15 వరకు ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో జరగనున్న మినీ మేడారం జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని, వనదేవతలను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. గురువారం తాడ్వాయి మండలం లోని మేడారం లో పలు శాఖల అధికారులతో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ఏర్పాటు చేసిన గదులను పరిశీలించిన అనంతరం గద్దెల ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు.వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రం చేయించాలని డిపిఓను ఆదేశించారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాటు చేయడమే కాకుండా మ్యాట్లను ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు.

దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను







పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్, డిపిఓ దేవరాజ్, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పట్టభధ్రుల సమస్యలు పరిష్కారం,ప్రశ్నించే గొంతుకలు కాదు - పరిష్కరించే నాయకులు కావాలి: ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, ఫిబ్రవరి 6(భారత శక్తి):కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యోగ, నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని కరీంనగర్ అదిలాబాద్- నిజామాబాద్- మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో కళాశాల మైదానం , బతుకమ్మ ఘాట్, కార్గిల్ లేక్, ఇంద్ర పార్క్, రాజీవ్ నగర్ స్టేడియంవాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల ఎమ్మెల్యే ప్రచారంలో భాగంగా తాను ఉమ్మడి నాలుగు జిల్లాలలో పర్యటించడం జరిగిందని,చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని తన పర్యటనలో వచ్చిన సమస్యలు ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటన్నిటి పరిష్కరిస్తానని పేర్కొన్నారు... పట్టభద్రులకు ప్రశ్నించే గొంతులు అవసరం లేదని సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న నాయకులు కావాలని వెల్లడించారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనకు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను యువత ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలోనే నిరుద్యోగ యువతకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చి వారికి భరోసా కల్పించారని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ యాజమాన్య కళాశాల ప్రతినిధి వి. రవీందర్ రెడ్డి గారు, రాజన్న సిరిసిల్ల జిల్లా వీఎన్నార్ టీం ఇంచార్జ్ మాసం రత్నాకర్ పటేల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, గోలి వెంకటరమణ, వేల్పుల తిరుపతిరెడ్డి, విఎన్ఆర్ టీం సభ్యులు సభ్యులు ఆనందం, కనపర్తి జగదీశ్వర్, తోపుల శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్, రాజు, మల్లేశం, మడుపు ప్రవీణ్ రెడ్డి, యేసు రత్నం, గోనె ఎల్లప్ప, కల్లూరు చందన తదితర నాయకులు పాల్గొన్నారు.

# జీతాలు తప్ప ఏ సౌకర్యాలు పొందలేని స్థితిలో ఉద్యోగ ఉపాధ్యా యులు.

## ఎమ్మెల్సీ బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లకు అవకాశం ఇచ్చారు.. ఒక్కసారి బీజేపీ కి అవకాశం ఇవ్వండి

## టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య

కరీంనగర్, ఫిబ్రవరి 6(భారత శక్తి):కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీబిజెపి అభ్యర్థి మల్క కొంరయ్య గురువారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్య మాట్లాడుతూ గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు . ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ఎకరాల ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యూటీ, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్ సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. బి ఆర్ఎస్ , కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఏనాడు కూడా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది లేదు, శాసనమండలిలో మాట్లాడింది లేదన్నారు. ఆ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందున జరగబోయే ఎన్నికల్లోబిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతానన్నారు. అనంతరం కరీంనగర్లోని ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కరీంనగర్ బిజెపి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ ఎన్ వి ఎస్ ఎస్



ప్రభాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, శాంతి కుమార్ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లు మాట్లాడారు. జరగబోయే ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యక్రమాల పై తగిన సూచనలు చేస్తూ, దిశానిర్దేశం చేశారు. నామినేషన్ కార్యక్రమంలో మాజీ టీచర్స్ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంత రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, నిజామా బాద్ జిల్లా మాజీ అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శితాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాంపల్లి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి , దండు కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సోన్ మండలం కడ్తాల్ జాతీయ రహదారి 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 06: నిర్మల్ జిల్లా జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సోన్ మండలం కడ్తాల్ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, కడ్తాల్ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కడ్తాల్ జాతీయ రహదారి 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారిపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, వారి సమస్యను పరిష్కరించేందుకై సంబంధిత అధికారులందరితో ఇప్పటికే సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆర్డీఓ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఇప్పటికే సమస్యాత్మక ప్రదేశానికి వెళ్లి వాహనాల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిశిలించిందన్నారు. రహదారి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంతోపాటు, శాశ్వత పరిష్కారం పూర్తయ్యేలోపు తాత్కాలికంగా ప్రమాదాలను నివారించేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారి సమస్య పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులతో వివరాలను తెలుసుకున్నారు. సమస్య శాశ్వత పరిష్కారానికి పూర్తి వివరాలతో ప్రాజెక్టు రిపోర్టును సిద్ధం చేయాలన్నారు. కడ్తాల్ గ్రామం నుంచి నిర్మల్ వైపుకు వాహనాలు మళ్లే దారిలో తాత్కాలిక రహదారి విభాగినులను ఏర్పాటు చేసి, భారీ వాహనాలు మళ్ళుతాయో లేదో తెలుసుకునేందుకు పరిశీలనాత్మకంగా అధికారులు, గ్రామస్తుల సమక్షంలో ఆర్టీసీ బస్సులను తిప్పి చూడాలన్నారు. వీలైనంత త్వరగా గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామస్తుల నుంచి సమస్య పరిష్కారానికి సూచనలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి జానకి షర్మిళ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్రా రెడ్డి లు, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, జాతీయ రహదారుల అధికారి ప్రసన్న, ఆర్టీవో దుర్గప్రసాద్, సోన్ మండల తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, కడ్తాల్ గ్రామస్తులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆ స్టార్ల ప్రతిబింబాలే యశస్వి జైస్వాల్ - శుభ్‌మన్ గిల్ : బంగర్

డెస్క్: ప్రస్తుత తరంలో భారత స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అత్యుత్తమ ఆటగాళ్లనడంలో సందేహం లేదు. పన్నెండేళ్ల కిందట వీరిద్దరూ స్టార్లు కాదని.. ఇప్పుడు ఆ స్థాయికి ఎదిగినట్లు మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ గుర్తుచేశాడు. రోహిత్ - విరాట్‌కు ప్రతిబింబంగా యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ కనిపిస్తున్నారని వ్యాఖ్యానించాడు.

''2013లో విరాట్, రోహిత్ ఏ వయసులో ఉన్నారో.. యశస్వి- గిల్ ఇప్పుడు అలా ఉన్నారు. ప్రస్తుతం యశస్వి ఇంకాస్త పిల్లాడు. అయితే, బ్యాటింగ్ తీరులో మాత్రం వారికి ఏమాత్రం తీసిపోడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుతమైన కెరీర్ కొనసాగిస్తున్నారు. అందుకే, కొత్తతరం భారత క్రికెట్‌కు యశస్వి, గిల్ స్టార్లు'' అని బంగర్ వెల్లడించాడు.

ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆడగలడు: మంజ్రేకర్

''గత ఆస్ట్రేలియా పర్యటనకు ముందు శుభ్‌మన్ గిల్ నంబర్ 1 ఛాయిస్‌గా ఉండేవాడు. కానీ యశస్వి నాణ్యమైన ఆటతీరుతో దూసుకొచ్చాడు. యశస్వి జైస్వాల్ ఫిట్‌నెస్ కూడా బాగుంది. బ్యాటింగ్‌లో అతడి దూకుడు సూపర్. అందుకే, భవిష్యత్తులో భారత విజయాల్లోనూ, అత్యధిక పరుగులు చేయడంలోనూ యశస్వి ముందుంటాడని భావిస్తున్నా. జట్టుకు అవసరమైనవిధంగా సమయస్ఫూర్తితో పరుగులు చేస్తాడు. దూకుడుగా ఆడాలంటే ఆడేస్తాడు. మ్యాచ్‌ను డ్రా చేసేందుకు ప్రయత్నించాలంటే.. అలాంటి ప్రదర్శనే చేస్తాడు. బంతిని ఆలస్యంగా ఆడటం, బ్యాక్ ఫుట్ మీద షాట్లు కొట్టడం బాగుంటుంది. గిల్ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆధిపత్యం ప్రదర్శిస్తాడు. ఇప్పటివరకు టెస్టుల్లోనే యశస్వి దూకుడుగా ఆడాడు. వన్డేల్లో ఇంకా అరంగేట్రం చేయలేదు. టీ20ల్లో అతడి పూర్తిస్థాయి సత్తా ఇంకా మనం చూడలేదు. తప్పకుండా బయటకొచ్చే సమయం వస్తుంది'' అని మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు.

# దాయాదుల పోరు.. బయటకు చెప్పినంత ఈజీ కాదు: రవిశాస్త్రి

: ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్థాన్ (%×చీఱ జం ూాఖ%) జట్ల మధ్య ఫిబ్రవరి 23న మ్యాచ్ జరగనుంది. ఐసీసీ టోర్నీల్లో మినహా.. మరెక్కడా దాయాదుల పోరు లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఇటీవల భారత్ - పాక్ మ్యాచ్‌పై ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. దీన్ని ఇతర మ్యాచులు మాదిరిగానే చూస్తామని వ్యాఖ్యానించాడు. అయితే, ఇలాంటి మాటలు తాను కూడా చెప్పినట్లు మాజీ కోచ్ రవిశాస్త్రి గుర్తు చేసుకున్నాడు. గంభీర్ వ్యాఖ్యలకు తాను మద్దతు ఇచ్చినా వాస్తవ పరిస్థితి విభిన్నంగా ఉంటుందని రవిశాస్త్రి పేర్కొన్నాడు.



''నేను ఏడేళ్లపాటు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించా. అప్పట్లో నన్నూ ఇదే ప్రశ్న అడిగేవారు. నేను కూడా గంభీర్ చెప్పినట్లే చెప్పా. కానీ, మనం ఆలోచించే దానికంటే భారీ అంచనాలు ఉంటాయి. మేం మీడియా కోసం మాత్రం అలా చెప్పేవాళ్లం. లోతుగా వెళ్తే మాత్రం.. తప్పకుండా విజయం సాధించాల్సిందే. లేకపోతే మళ్లీ వచ్చే మ్యాచ్ వరకూ దీనిగురించే చర్చిస్తారు. అభిమానులు గతంలో ఏం జరిగిందనేది పట్టించుకోరు.

గత పది మ్యాచుల్లో పది లేదా తొమ్మిది గెలిచినా మాట్లాడుకోరు. కానీ, ఒక్క మ్యాచ్‌లో ఓడినా చాలు మళ్లీ భారత్ - పాకిస్థాన్ మ్యాచ్ వరకూ మాట్లాడుతూనే ఉంటారు. అది ట్యాక్సీ డ్రైవర్ లేదా ఇతర ఎవరైనా సరే భారత జట్టుకు ఏమైంది? అని అడుగుతారు. పాకిస్థాన్‌లో ఇదే పరిస్థితి. పాక్ టీమ్‌కు ఏమైంది? అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. కాబట్టి, దాయాదుల పోరంటే ఇతర గేమ్‌లతో పోలిస్తే పూర్తిగా భిన్నం. 2021లో టీ20 ప్రపంచకప్‌లో భారత్‌పై పాక్ గెలిచింది. ఆ తర్వాత మనం విజయం సాధించాం. ఇప్పుడు 50 ఓవర్ల క్రికెట్ మ్యాచ్. అనుభవపరంగా పాక్ కంటే టీమ్‌ఇండియా ఉత్తమంగా ఉంది'' అని రవిశాస్త్రి తెలిపాడు.

# ఆటపైనే దృష్టి : రోహిత్ శర్మ

నాగ్‌పూర్ అంతర్జాతీయ క్రికెట్లో తన భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలను టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ () కొట్టిపారేశాడు. తన దృష్టంతా ఇంగ్లాండ్ (%×చీఱ జం జుచీ+%)తో మూడు వన్డేలు, ఛాంపియన్స్ ట్రోఫీపైనే ఉన్న ఈ సమయంలో కెరీర్ గురించి మాట్లాడడం అనవసరమని వ్యాఖ్యానించాడు. ''ఇంగ్లాండ్‌తో మూడు వన్డేలు, ఛాంపియన్స్ ట్రోఫీలు ఆడాల్సి ఉన్నప్పుడు నా భవిష్యత్తు గురించి మాట్లాడడంలో అర్థం లేదు. నా భవిష్యత్తు గురించి వార్తలు చాలా ఏళ్లుగా వస్తూనే ఉన్నాయి. వాటి గురించి వివరణ ఇవ్వాల్సిన అవసరం నాకు లేదు'' అని అన్నాడు. ''ఇంగ్లాండ్‌తో మూడు వన్డేలు, ఛాంపియన్స్ ట్రోఫీ నాకు ముఖ్యం. నా దృష్టంతా ఆ మ్యాచ్‌ల పైనే. ఆ తర్వాత ఏం జరుగుతుందో చూద్దాం'' అని రోహిత్ చెప్పాడు. 37 ఏళ్ల రోహిత్ ఇటీవల పేలవ ఫామ్‌లో ఉన్నాడు. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో అయిదు ఇన్నింగ్స్‌ల్లో 6.20 సగటుతో 31 పరుగులు మాత్రమే చేశాడు. అతడు ఇప్పట్లో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పే ఉద్దేశంతో ఉన్నట్లు కనిపించట్లేదు. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత భవిష్యత్తు ప్రణాళికల గురించి చెప్పాలని బీసీసీఐ రోహిత్‌ను కోరినట్లు వార్తలు వచ్చాయి.



ఎత్తుపల్లాలు సహజం: వన్డే ఫార్మాట్లో రోహిత్ చాలా విజయవంతమయ్యాడు. కానీ తాను గతంలో ఏం చేశానన్న దాని గురించి ఆలోచించట్లేదని, ముందున్న మ్యాచ్‌లపై దృష్టిసారించానని తొలి వన్డే నేపథ్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో రోహిత్ చెప్పాడు. ''ఇది భిన్నమైన ఫార్మాట్. భిన్నమైన సందర్భం. క్రికెటర్లకు ఎత్తుపల్లాలు సహజం. అలాంటివి నా కెరీర్‌లో ఎన్నో చూశా. ఇది నాకు కొత్త కాదు. ప్రతి రోజూ కొత్త రోజని, ప్రతి సిరీసూ తాజా సిరీస్ అని మాకు తెలుసు'' అని అన్నాడు. ఇటీవల టెస్టుల్లో వైఫల్యం నేపథ్యంలో ఎంత ధీమాగా ఉన్నారు అన్న ప్రశ్నలకు రోహిత్ ఇలా బదులిచ్చాడు. ''సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నా. గతంలో ఏం జరిగింది అన్నదాని గురించి ఆలోచించట్లేదు. అందుకు ఎలాంటి కారణం కనిపించట్లేదు. రాబోయే మ్యాచ్‌లపై దృష్టిపెట్టడం నాకు ముఖ్యం'' అని రోహిత్ అన్నాడు.

అదో తలనొప్పి

వన్డేల్లో వికెట్‌కీపర్‌గా కేఎల్ రాహుల్, పంత్‌లలో ఒకరిని ఎంచుకోవడం ఓ తీయని తలనొప్పని రోహిత్ చెప్పాడు. ''చాలా ఏళ్లుగా కేఎల్ (%ఖా ుఝ్రబశ్రీ%) వన్డేల్లో వికెట్‌కీపింగ్ చేస్తున్నాడు. బాగా చేశాడు కూడా. గత 10-15 వన్డేలు చూస్తే.. జట్టు అవసరాలకు అనుగుణంగా అతడు ఎంత బాగా బాధ్యతలు నిర్వర్తించాడో అర్థమవుతుంది. రిషభ్ (%=అంష్ట్రుఎష్ట్ర ూఖత్%) కూడా ఉన్నాడు. వాళ్లిద్దరిలో ఒకరినే ఆడించాల్సిన స్థితిలో ఉన్నాం. ఇద్దరు కూడా మ్యాచ్‌లను గెలిపించగలరు. ఇద్దరిలో ఒకరిని ఎంచుకోవాల్సి రావడం ఓ తీయని తలనొప్పి'' అని అన్నాడు.



# విరాట్‌ను చివరి ఓవర్ వరకూ క్రీజ్‌లో ఉండమన్నా: హార్దిక్ పాండ్య

క్రికెట్ అభిమానులకు టీ20 ప్రపంచకప్‌లో భారత్ - పాకిస్థాన్ మ్యాచ్ గుర్తుండిపోతుంది. మెల్‌బోర్న్ వేదికగా విరాట్ కోహ్లీ ) చివరి బంతి వరకూ పోరాడి విజయం సాధించి పెట్టాడు. హార్దిక్ పాండ్య కూడా కీలకపాత్ర పోషించాడు. మరికొన్ని రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఇందులోనే ఒకే గ్రూప్‌నకు చెందిన దాయాది దేశాలు ఫిబ్రవరి 23న తలపడనున్నాయి. తాజాగా ఐసీసీ రివ్యూ కార్యక్రమంలో హార్దిక్ పాండ్య కీలక వ్యాఖ్యలు చేశాడు. తాను బ్యాటింగ్‌కు వచ్చినప్పటినుంచి ఒకే మైండ్‌సెట్‌తో ఉన్నట్లు పేర్కొన్నాడు.

''మ్యాచ్‌లో ఛేదనకు దిగినప్పటినుంచి మేం విజయం సాధిస్తామనే నమ్మకంతోనే ఉన్నా. నిటారైన కొండను ఎక్కినట్లు ఈ ఛేదన ఉంటుందని తెలుసు. నావరకైతే.. ఇలాంటి యుద్ధంలో ఓడిపోకూడదని బలంగా నమ్ముతా. ఆత్మవిశ్వాసంతో ఆడాలి. క్రీజ్‌లో చివరివరకూ ఉంటే గెలవడం పెద్ద కష్టమేం కాదు. ఒక్కో బంతిని ఆడుతూ.. ఒక్కో అడుగు ముందుకేస్తూ సాగాలి. తీవ్ర ఒత్తిడిని జయించాలంటే ఎవరో ఒకరు చివరివరకూ క్రీజ్‌లో ఉండాలి. అందుకే, విరాట్ కోహ్లీ ఆ బాధ్యత తీసుకోవాలని నేను భావించా. నేను బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు ఇదే సందేశాన్ని విరాట్‌కు తీసుకెళ్లా. 20వ ఓవర్ వరకూ క్రీజ్‌లో ఉండిపోవాలని సూచించా'' అని హార్దిక్ తెలిపాడు.

అతడిని టార్గెట్ చేశాం..

''మనం దూకుడుగా ఆడితే ప్రత్యర్థి ఒత్తిడికి గురవుతుంది. ఇదే ఫార్ములాను పాక్ బౌలర్ మహమ్మద్ నవాజ్ వచ్చినప్పుడు ప్రయోగించాం. ఆ సమయంలో కోహ్లీతో 'నేను ఎటాకింగ్ చేస్తా'నని చెప్పా. నాకు అనువుగా బంతి పడితే తప్పకుండా బౌండరీ రాబట్టగలను. నిర్భయంగా క్రికెట్ ఆడటం వల్లే మేం గెలిచాం. ఈ క్రమంలో కొంత రిస్కీ గేమ్ కూడా ఆడాం. అందుకే, నవాజ్‌ను టార్గెట్ చేసి పరుగులు రాబట్టాం. చివర్లో హారిస్ రవూఫ్ బౌలింగ్‌లో కోహ్లీ విజృంభణను చూశాం. విజయం సాధించి పెట్టాడు. ఆ భావోద్వేగ క్షణాలను ఎప్పటికీ మరిచిపోలేం. హారిస్ బౌలింగ్‌లో కొట్టిన సిక్స్ ప్రత్యర్థిని వెనకడుగు వేసేలా చేసింది'' అని పాండ్య గుర్తు చేసుకున్నాడు.

## టైటానియం మోకాలితో రయ్‌మంటూ..

వియాన్నా: లిండ్సే వాన్.. స్కీయింగ్‌లో అగ్రశ్రేణి అథ్లెట్. ఈ అమెరికా క్రీడాకారిణి శీతాకాల ఒలింపిక్స్‌లో ఓ స్వర్ణం, రెండు కాంస్యాలు.. ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో రెండు స్వర్ణాలు, మూడేసి రజతాలు, కాంస్యాలు గెలిచింది. మోకాలి నొప్పితో 2019లో ఆటకు వీడ్కోలు పలికింది. కానీ అక్కడితోనే ఆమె కథ ముగిసిపోలేదు. స్కీయింగ్‌పై ప్రేమ ఆమెను కుదురుగా ఉండనీయలేదు. కుడి మోకాలిని టైటానియంతో సరికొత్తగా మార్చుకున్న ఆమె 40 ఏళ్ల వయసులో గత డిసెంబర్‌లో మళ్లీ ఆటలో అడుగుపెట్టింది. ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్ బరిలో దిగబోతోంది. గురువారం సూపర్-జి, శనివారం డౌన్‌హిల్, వచ్చే వారం టీమ్ కంబైన్డ్ ఈవెంట్లలో పోటీపడబోతోంది. తాజాగా ఆరంభ శిక్షణ సెషన్‌లో ఆమె 20వ స్థానంలో నిలిచింది.

# గాయత్రికి స్వర్ణం

విజయవాడ క్రీడలు, నాగాయలంక, న్యూస్‌టుడే: ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ ఖాతాలో మరో మూడు పతకాలు చేరాయి. కనోయ్ స్లాలం(కె-1)లో నాగిడి గాయత్రి పసిడి పతకంతో మెరిసింది. కాంపౌండ్ ఆర్చరీ మిక్స్‌డ్‌లో టి.గణేష్ మణిరత్నం, మాదల సూర్య హంసిని జోడీ రజతం సాధించింది. కాంపౌండ్ ఆర్చరీ పురుషుల వ్యక్తిగత విభాగంలో టి.గణేష్ మణిరత్నం కాంస్య చేజిక్కించుకున్నాడు. మరోవైపు తెలంగాణ మహిళల ఆర్చరీ జట్టు కాంస్య పతకం సొంతం చేసుకుంది. చికిత, మానస నైనా, శ్రేష్టారెడ్డి, మన్సూరా హసీబా.. ఈ జట్టులో సభ్యులు. ఇప్పటి వరకు జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ 3 స్వర్ణాలు, రజతం, నాలుగు కాంస్యాలు సహా 8 పతకాలు నెగ్గగా.. తెలంగాణ 4 పతకాలు గెలుచుకుంది. అందులో ఒక స్వర్ణం, మూడు కాంస్యాలున్నాయి.



భారత శక్తి


# పసిడికి గిరాకీ కాస్త తగ్గొచ్చు

ముంబయి: దిగుమతి సుంకాన్ని భారీగా తగ్గించడంతో, మనదేశంలో పసిడికి గిరాకీ గతేడాది 5% పెరిగి 802.8 టన్నులకు చేరింది. 2023లో 761 టన్నుల బంగారానికి గిరాకీ ఏర్పడింది. పెళ్లిళ్లు, పండుగల సందర్భంగా చేసిన కొనుగోళ్లు గతేడాది కలిసొచ్చాయని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) తన నివేదికలో వివరించింది. ధర బాగా పెరిగినందున, ఈ ఏడాదిలో మాత్రం పసిడికి గిరాకీ 700–800 టన్నులకు పరిమితం కావచ్చని తాజా నివేదికలో అంచనా వేసింది. ఇతర ముఖ్యాంశాలు..




విలువ పరంగా చూస్తే 2023లో రూ.3,92,000 కోట్ల విలువైన బంగారానికి గిరాకీ లభించింది. 2024లో ఇది 31% వృద్ధితో రూ.5,15,390 కోట్లకు చేరింది.

గతేడాదితో పోలిస్తే, 2025లో గిరాకీ కొంత తగ్గే వీలుంది. పెళ్లిళ్ల కారణంగా ఆభరణాల కొనుగోళ్లు కొంతమేర జరిగినా, ఏడాది మొత్తంమీద ఆభరణాల అమ్మకాలు తగ్గొచ్చని డబ్ల్యూజీసీ ఇండియా సీఈఓ సచిన్ జైన్ అంచనా వేస్తున్నారు.

గతేడాది అక్టోబరు–డిసెంబరులో పసిడి గిరాకీ 265.8 టన్నులుగా ఉంది. 2023 ఇదే మూడు నెలల కాలంలోని 266.2 టన్నులతో పోలిస్తే ఇది దాదాపు సమానం.

2023తో పోలిస్తే 2024లో ఆభరణాలకు గిరాకీ 2% తగ్గి 563.4 టన్నులకు చేరింది.

ధరలు పెరిగినా.. అంతర్జాతీయ గిరాకీ తగ్గలేదు

అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి వల్ల బంగారానికి గిరాకీ పెరిగింది. అందువల్లే పసిడి ధర పెరిగినా.. ఆభరణాల రూపేణ గిరాకీ కాస్త తగ్గినా, మొత్తంమీద ప్రపంచవ్యాప్తంగా చూస్తే గతేడాది బంగారానికి గిరాకీ పెరిగింది. 2023లో 4945.9 టన్నుల పసిడికి అంతర్జాతీయంగా గిరాకీ లభించగా, 2024లో 1% పెరిగి 4974 టన్నులకు చేరింది. చాలా దేశాల్లో వృద్ధి రేటు తగ్గడం, బంగారం ధర రికార్డు గరిష్ఠాలకు చేరినందున.. ఆభరణాలకు గిరాకీ 11% తగ్గింది. అంటే పెట్టుబడి రీత్యా కొనుగోలు చేయడం పెరిగింది.

రూ.87,000 మించిన బంగారం

అంతర్జాతీయ వాణిజ్య యుద్ధ పరిస్థితులు తీవ్రమవుతున్న నేపథ్యంలో, సురక్షితంగా భావించే బంగారంపైకి పెట్టుబడులు వస్తున్నాయి. ఫలితంగా అంతర్జాతీయ విపణిలో పుత్తడి ధర ఔన్సు (31.10 గ్రాములు) 2873 డాలర్లకు చేరింది. డాలర్ విలువ రూ.87.43కు చేరినందున, దేశీయంగా బంగారం ధర మరింత అధికమైంది. హైదరాబాద్ బులియన్ విపణిలో బుధవారం రాత్రి 11.30 గంటల సమయానికి 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు/999 స్వచ్ఛత) బంగారం ధర రూ.87,300 వద్ద ఉంది. కిలో వెండి ధర రూ.98,300 వద్ద ఉంది. 10గ్రాముల మేలిమి బంగారం ధర జనవరి 30న రూ.84,000కు, మరుసటిరోజు రూ.85,000 కు చేరగా, ఈనెల 3న రూ.86,000, ఇప్పుడు రూ.87,000ను మించింది.

1 డాలరు = 42,000 రియాల్స్

'ట్రంప్' ప్రభావంతో రికార్డు కనిష్ఠాలకు ఇరాన్ కరెన్సీ

ఇరాన్ కరెన్సీ బుధవారం రికార్డు కనిష్ఠాలకు పతనమైంది. ఒక అమెరికా డాలరు మారక విలువ 42,000 రియాల్స్‌కు చేరింది. ఇరాన్ అణు సామర్థ్యానికి గండి కొట్టేలా, 'గరిష్ఠ ఒత్తిడి' తేవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలు జారీ చేయడం ఇందుకు కారణం. ఇరాన్ నుంచి చమురు ఎగుమతులు జరగకుండా చేసే ఆదేశాలపై మంగళవారం రాత్రి ట్రంప్ సంతకాలు చేశారు. ఐక్యరాజ్య సమితి ఆంక్షలను పునరుద్ధరించే అవకాశాలనూ పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇరాన్ వేగంగా అమలు చేస్తున్న అణు కార్యక్రమం అంశంపై, ట్రంప్ సందేశం కోసం వేచిచూస్తున్నట్లు ఇరాన్ అధికారులు సంకేతాలిస్తున్నారు.

రూపాయితో పోలిస్తే ప్రపంచంలో అత్యంత బలహీన కరెన్సీలివే: అమెరికా డాలర్‌తో పోలిస్తే, మన రూపాయి బలహీన పడుతోంది. అయితే రూపాయితో పోలిస్తే ఇంకా పలు కరెన్సీల విలువ బాగా తక్కువగానే ఉంది. అంతర్జాతీయంగా మన రూపాయితో పోలిస్తే బాగా తక్కువ విలువ ఉన్న కరెన్సీల వివరాలు పట్టికలో..



# 'జీసీసీ'ల్లో 4.5 లక్షల కొత్త ఉద్యోగాలు

ముంబయి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీల)లో ఈ ఏడాది 4.25–4.5 లక్షల ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని గ్లోబల్ టెక్నాలజీ, డిజిటల్ టాలెంట్ సొల్యూషన్స్ సేవల సంస్థ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ వెల్లడించింది. 'ఇండియా జీసీసీ గ్రోత్ అవుట్‌లుక్ 2024' పేరుతో ఎన్ఎల్‌బీ సర్వీసెస్ రూపొందించిన నివేదిక ప్రకారం.. ఆరేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు జీసీసీల ద్వారా లభిస్తాయి. 35% కంపెనీలు, ఉద్యోగుల సంఖ్యను 50–100% పెంచుకోవాలని చూస్తున్నాయి. 2030 నాటికి ఈ రంగంలో 33 లక్షల మంది వృత్తి నిపుణులు ఉంటారు. నైపుణ్యం కలిగిన సిబ్బంది లభ్యత, జీసీసీలకు మద్దతుగా ప్రభుత్వ విధాన నిర్ణయాల వల్ల జీసీసీల గమ్యస్థానంగా భారత్ అవతరిస్తోంది.

బెంగళూరు, ముంబయి, పుణె, చెన్నైల్లో ఉన్న జీసీసీల్లో తాజా ఉత్తీర్ణుల (ఫ్రెషర్స్)కు గిరాకీ బాగుంది. 2030 నాటికి 42% జీసీసీలు ఉద్యోగులను 50% పెంచుకోవాలనుకుంటున్నాయి.

61% జీసీసీలు 2030 నాటికి 50 శాతానికి పైగా మహిళలను నియమించుకోవాలని చూస్తున్నాయి. ప్రస్తుతం జీసీసీల్లో 7 శాతంగా ఉన్న మహిళల వాటా ఈ ఏడాది గణనీయంగా పెరగనుంది.

అంతర్జాతీయ జీసీసీ కేంద్రంగా భారత్ స్థానం మరింత బలోపేతం కానుంది. గత మార్చికి 1,700 మేర ఉన్న జీసీసీలు.. 2030 నాటికి 2,100కు పైగా పెరుగుతాయి. మార్కెట్ విలువ 100 బిలియన్ డాలర్ల (సుమారు రూ.8.74 లక్షల కోట్ల)కు చేరువ కానుంది.

ఈ రంగాల్లో

టెక్, ఫైనాన్స్, తయారీ, సస్టెయినబిలిటీ రంగాల్లో భారత జీసీసీల్లో నియామకాలు బాగా పెరుగుతున్నాయి. క్రిటికల్ హై–డిమాండ్ నైపుణ్యాలు అవసరమైన ఆర్థిక సేవల రంగం 79 శాతంతో అగ్రస్థానంలో ఉంది. మార్కెటింగ్, డిజిటల్ ప్రకటనలు (73%), ఇంజినీరింగ్–తయారీ (69%), మానవ వనరులు, ప్రతిభావంతుల నిర్వహణ (68%) తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

2025–26 బడ్జెట్‌లో చిన్న నగరాల్లో జీసీసీల ఏర్పాటు కోసం జాతీయ నిబంధనావళి రూపొందిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించడమూ ఈ రంగానికి కలిసొచ్చే అంశమని ఎన్ఎల్‌బీ సర్వీసెస్ సీఈఓ సచిన్ అలగ్ వెల్లడించారు.

# బిగ్‌బాస్కెట్‌లో శాంసంగ్ కొత్త ఫోన్.. 10 నిమిషాల్లో డెలివరీ

: ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ శాంసంగ్ ఇటీవల కొత్త మొబైల్‌ను ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. తన ఫ్లాగ్‌షిప్ మోడల్ గెలాక్సీ 'ఎస్' సిరీస్ నుంచి ఎస్25 ఫోన్లను లాంచ్ చేసింది. ఫిబ్రవరి 7వ తేదీ నుంచి భారత మార్కెట్లో వీటి విక్రయాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఫోన్లు ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థ 'బిగ్‌బాస్కెట్ ('లోనూ అందుబాటులో ఉండనున్నట్లు తెలుస్తోంది.




శాంసంగ్ గెలాక్సీ ఎస్25, గెలాక్సీ ఎస్25 అల్ట్రా మోడళ్లను బిగ్‌బాస్కెట్ విక్రయించనున్నట్లు సమాచారం. దీనిపై క్విక్‌కామర్స్ యాప్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయనప్పటికీ.. ఆ ప్లాట్‌ఫామ్‌లో దీనికి సంబంధించిన టీజర్ ఉండటంతో విక్రయాలు ఖాయమేనని తెలుస్తోంది. వీటిని 10 నిమిషాల్లోనే కస్టమర్లకు ఫోన్లను డెలివరీ చేయనున్నట్లు టీజర్ బట్టి అర్థమవుతోంది. అంతేకాకుండా.. కొన్ని బ్యాంక్ ఆఫర్లను కూడా అందుబాటులో ఉంచనున్నట్లు సమాచారం.

బిగ్‌బాస్కెట్‌లో గెలాక్సీ ఎస్25 ఫోన్ (12 జీబీ ర్యామ్ ం 256 జీబీ స్టోరేజీ) ధర రూ.80,990గా ఉండనున్నట్లు టీజర్‌లో పేర్కొన్నారు. ఇక, గెలాక్సీ ఎస్25 అల్ట్రా ఫోన్ (12 జీబీ ర్యామ్ ం 512 జీబీ స్టోరేజీ) ధర రూ.1,29,999గా ఉండనుందట. వీటిపై రూ.10వేలు వరకు ఇన్‌స్టంట్ బ్యాంక్ డిస్కౌంట్లు ఇవ్వనుంది. ఇక, నోకాస్ట్ ఈఎంఐ సదుపాయం కూడా అందుబాటులో ఉండనున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 7వ తేదీ నుంచే ఈ ప్లాట్‌ఫామ్‌లో విక్రయాలు ప్రారంభం కానున్నట్లు సమాచారం.

అయితే, బిగ్‌బాస్కెట్‌లో ఇలా 10 నిమిషాల్లో స్మార్ట్‌ఫోన్ డెలివరీలు చేయడం ఇదే తొలిసారి కాదు. అంతకుముందు సెప్టెంబరులో క్రోమా భాగస్వామ్యంతో ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్ డెలివరీలను అందించింది. అయితే, బెంగళూరు, దిల్లీ–ఎన్‌సీఆర్, ముంబయి నగరాల్లో మాత్రమే ఈ విక్రయాలు చేపట్టింది. తాజాగా శాంసంగ్ ఫోన్లను దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లో అందిస్తారా? లేదా అన్నది ఇంకా తెలియరాలేదు.

# టెక్నాలజీని ఆయుధంగా మార్చుకోవడమే స్టార్‌గేట్

హైదరాబాద్: అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టగానే 'స్టార్‌గేట్' ప్రాజెక్టుపై దృష్టిసారించారు. ఇది ఓపెన్ ఏఐ, ఒరాకిల్, సాఫ్ట్‌బ్యాంక్, ఎంజీఎక్స్ సంయుక్తంగా చేపట్టే ఏఐ(కృత్రిమ మేధ) ఆధారిత ఐటీ మౌలిక వసతుల ప్రాజెక్టు. వచ్చే నాలుగేళ్లలో దీనిపై 500 బిలియన్ డాలర్లు(దాదాపు రూ.43.50 లక్షల కోట్లు) వెచ్చిస్తారు. ఏఐ విభాగంలో చైనా ప్రగతిని అడ్డుకోవడం, అమెరికాను అగ్రగామిగా నిలబెట్టడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం. దీనికి సాఫ్ట్‌బ్యాంక్ నిధులు సమకూర్చుతోంది. కార్యకలాపాలను ఓపెన్ ఏఐ పర్యవేక్షిస్తుంది. ఏఆర్ఎం, మైక్రోసాఫ్ట్, ఎన్‌విడియా, ఒరాకిల్ నుంచి సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్(పరికరాలు) సరఫరా అవుతాయి. స్టార్‌గేట్ ప్రధాన కేంద్రాన్ని అమెరికాలోని టెక్సాస్‌లో నిర్మించి, వివిధ నగరాల్లో డేటా సెంటర్లు, ప్రాసెసింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. చైనా నుంచి ఇటీవల వెలుగులోకి వచ్చిన 'డీప్ సీక్' యాప్ ఏఐ ప్రపంచాన్ని కలవరానికి గురి చేసిన నేపథ్యంలో.. అగ్రరాజ్యం ఈ భారీ ప్రాజెక్టు యత్నాలను ముమ్మరం చేసింది. మనదేశం కూడా ఏఐ ప్రాజెక్టుపై దృష్టి కేంద్రీకరించింది. 'స్టార్‌గేట్' ప్రాజెక్టు వల్ల మనదేశంపై ఎలాంటి ప్రభావం పడుతుంది, దీనివల్ల మనకు కలిగే లాభం/నష్టం ఎంత, మనదేశ వైఖరి ఎలా ఉండాలి.. అనే అంశాలపై హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు, ఎపిక్ ఫౌండేషన్ ఛైర్మన్ అజయ్ చౌధ్రీ 'ఈనాడు'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఏఐ టెక్నాలజీని బలమైన ఆయుధంగా మార్చుకోవడమే స్టార్‌గేట్ ప్రాజెక్టు ప్రధానోద్దేశమని ఆయన అభిప్రాయపడ్డారు. మన దేశ ప్రయోజనాలకు దీనివల్ల ముప్పు తలెత్తే అవకాశం ఉందన్నారు.

మనదేశ రక్షణ, భద్రత అవసరాలపై ఈ ప్రాజెక్టు ప్రభావం..?

ఎంతో ప్రభావం ఉంటుంది. ఎంతో అధిక మొత్తంలో ఉండే డేటాను మనదేశంలోనే సరైన రీతిలో భద్రపరచుకోకపోతే ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లే. మనం సొంతంగా ఏఐ విధానాన్ని రూపొందించుకుని, మన డేటాను సంరక్షించుకోవాలి. డేటా సెంటర్లకు సొంత హార్డ్‌వేర్ మాత్రమే వాడాలి. లేని పక్షంలో డేటా చౌర్యానికి అవకాశాలు ఎక్కువ.

'స్టార్‌గేట్' ప్రాజెక్టు ప్రధానోద్దేశం ఏమిటి? ఎందుకు ట్రంప్ దీనిపై పట్టుదలగా ఉన్నారు ?

జవాబు: ఏఐలో బలమైన పట్టు సాధించడం, అన్ని ఎల్ఎల్ఎం(లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్) మీద అమెరికాకు అజమాయిషీ కట్టబెట్టడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఇది ఒక రకంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని తిరుగులేని ఆయుధంగా మార్చుకోవడమే. దీనివల్ల ఇతర దేశాల కంటే అమెరికా ఎన్నో అడుగులు ముందుండటానికి వీలుకలుగుతుంది.



# ఓలా నుంచి రెండు కొత్త మోటార్ సైకిళ్లు.. 501 కిలోమీటర్ల రేంజ్‌తో రోడ్‌స్టర్ ఎక్స్‌ం

విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ () రోడ్‌స్టర్ సిరీస్‌లో రెండు కొత్త మోడళ్లను తాజాగా లాంచ్ చేసింది. ఇటీవలే మూడోతరం జనరేషన్ ప్లాట్‌ఫామ్‌పై రూపొందించిన విద్యుత్ స్కూటర్లను లాంచ్ చేసిన కంపెనీ.. తాజాగా రోడ్‌స్టర్ ఎక్స్ రోడ్‌స్టర్ ఎక్స్‌ం (పేరిట విద్యుత్ మోటార్‌సైకిల్స్‌ను విడుదల చేసింది. వేర్వేరు బ్యాటరీ వేరియంట్లలో ఇవి లభ్యమవుతాయి. వీటి ధర రూ.74,999 (ఎక్స్– షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. నేటి నుంచే బుకింగ్‌లు స్వీకరిస్తామని, వచ్చే నెల నుంచి డెలివరీలు ప్రారంభిస్తామని కంపెనీ సీఈఓ భవీశ్ అగర్వాల్ వెల్లడించారు.

రోడ్‌స్టర్ ఎక్స్

%రోడ్ స్టర్ ఎక్స్‌లో మూడు బ్యాటరీ ప్యాక్స్ ఉన్నాయి. 2.5%ఎౌష్త్ర% బ్యాటరీ బేస్ వేరియంట్ ధర రూ.74,999గా కంపెనీ ప్రకటించింది. ఇది సింగిల్ ఛార్జ్‌తో 144 కిలోమీటర్ల రేంజ్, టాప్ స్పీడ్ గంటకు 105 కిలోమీటర్లు వెళుతుంది.

ఇక మిడ్ రేంజ్‌లో 3.5%ఎౌష్త్ర% బ్యాటరీ వేరియంట్ ధర రూ.84,999గా కంపెనీ నిర్ణయించింది. ఇది సింగిల్ ఛార్జ్‌తో గరిష్ఠంగా 201 కిలోమీటర్ల వెళుతుందని, దీని టాప్ స్పీడ్ 118 కిలోమీటర్లుగా కంపెనీ పేర్కొంది.

4.5%ఎౌష్త్ర% వేరియంట్ ధర రూ.94,999గా కంపెనీ నిర్ణయించింది. సింగిల్ ఛార్జ్‌తో ఇది గరిష్ఠంగా 259 కిలోమీటర్ల రేంజ్ ప్రయాణిస్తుందని కంపెనీ పేర్కొంది. దీని టాప్ స్పీడ్ 125 కిలోమీటర్లుగా కంపెనీ పేర్కొంది.

ఓలా మూవ్‌ఓఎస్5తో ఈ బైక్స్ పనిచేస్తాయి. 4.3 అంగుళాల ఎల్‌సీడీ స్క్రీన్ అమర్చారు. స్పోర్ట్స్, నార్మల్, ఎకో మోడల్‌లు ఉన్నాయి. ఏబీఎస్, డిస్క్‌బ్రేక్స్ వంటి సదుపాయాలు ఉన్నాయి.

రోడ్ స్టర్ ఎక్స్ ప్లస్ (

%రోడ్ స్టర్ ఎక్స్ ప్లస్‌ను రెండు బ్యాటరీ ప్యాక్స్‌తో తీసుకొచ్చింది. 4.5%ఎౌష్త్ర% బ్యాటరీ వేరియంట్ ధర రూ.1,04,999గా కంపెనీ నిర్ణయించింది. దీని ఐడీసీ రేంజ్ 259 కిలోమీటర్లు. ఇక 9.1%ఎౌష్త్ర% వేరియంట్ ధర రూ.1,54,999 పేర్కొంది. దీని ఐడీసీ రేంజ్ 501 కిలోమీటర్లుగా కంపెనీ ప్రకటించింది. ఈ రెండు మోటార్ సైకిళ్ల టాప్‌స్పీడ్ గంటకు 125 కిలోమీటర్లు. క్రూయిజ్ కంట్రోల్, రివర్స్ మోడ్ వంటి ఫీచర్లతో వస్తోంది. సిరామిక్ వైట్, పైన్ గ్రీన్, ఇండస్ట్రియల్ సిల్వర్, స్టెల్లర్ బ్లూ, అంత్రాసైట్ రంగుల్లో లభిస్తాయి. లాంచింగ్ సందర్భంగా ప్రతి మోడల్‌పై రూ.15వేలు తగ్గింపు అందిస్తున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. ఈ ధరలు కేవలం ఏడు రోజుల వరకు మాత్రమే ఉంటాయని స్పష్టంచేసింది. ఆ తర్వాత ధరలు పెరగనున్నాయి.

# ఫిబ్రవరి 6న తెలుగు సినిమా దినోత్సవం

## ఏటా పండుగలా నిర్వహించాలని ఛాంబర్ నిర్ణయం




తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 6వ తేదీని తెలుగు సినిమా దినోత్సవంగా సెలబ్రేట్ చేయాలని, అలాగే ఛాంబర్ తరపున ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చిత్రాలు, నటీనటులకు అవార్డులు, పద్మ ఇంకా ఇతర అవార్డులు పొందిన వారందరినీ సన్మానించాలనేలా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6ను తెలుగు సినిమా పుట్టిన రోజుగా ఇకపై గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయనున్నట్లుగా తెలుపుతూ.. ఆ రోజున ప్రతి నటీనటుడి ఇంటిపైన, అలాగే రాష్ట్రంలోని థియేటర్లపైనా జెండా ఎగురవేయాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ పేర్కొంది. ఈ మేరకు తెలుగు సినిమా పుట్టినరోజుకు సంబంధించిన జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ సినీ రచయిత పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించినట్లు ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది. గురువారం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రముఖులు పాల్గొని.. ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ ఏడాది సింపుల్‌గా ప్రారంభించి, ప్రతి ఏడాది ఘనంగా చేయదలిచాము. తెలుగు సినిమా పుట్టుకను రాబోయే తరాలకు కూడా గుర్తుండేలా చేయాలన్నదే మా ప్రయత్నం. తెలుగు సినిమా చరిత్ర రాబోయే తరాలకు తెలియాలనే తెలుగు సినిమా దినోత్సవం



జరపుతున్నాము. వచ్చే ఏడాది నుంచి గ్రాండ్‌గా సెలెబ్రేట్ చేయటంతో పాటు.. ఆ ఏడాది ప్రతిభావంతులకు, పద్మ అవార్డ్ గ్రహీతలను సన్మానించే పరిశీలన చేస్తున్నాము. గద్దర్ అవార్డ్స్‌పై తెలంగాణ ప్రభుత్వం ప్రొ యాక్టివ్‌గా ఉంది. సినిమా ఇండస్ట్రీ గురించి, వ్యక్తుల గురించి తక్కువ చేసి మాట్లాడే వారిని ఎప్పటికప్పుడు ఛాంబర్ కట్టడి చేస్తూనే ఉంది. వివాదాస్పద కామెంట్స్ చేసే వారు తామెంటో కూడా చూసుకోవాలని సూచించారు. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6 తెలుగు సినిమా పుట్టిన రోజు. తమిళ వాళ్లు మాది అని చెప్పుకునే 'కాళిదాసు' మన తెలుగు సినిమానే. హిందీ తొలి సినిమా 'ఆలం ఆరా', తెలుగు వారి 'భక్త ప్రహ్లాద', తమిళ వారి 'కాళిదాసు' ఇలా అన్నీ సినిమాల్లో ఎల్ వి ప్రసాద్ యాక్ట్ చేశారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ ఇండస్ట్రీకి రెండు కళ్లలా తెలుగు సినిమా పరిశ్రమలో చరిత్ర సృష్టించారు. సినిమా వారంతా గర్వపడే రోజు ఇదని పేర్కొన్నారు.

ఫిబ్రవరి 6ను ప్రతి ఏడాది తెలుగు సినిమా దినోత్సవంగా గ్రాండ్‌గా జరపనున్నాం. 1973లో నన్ను అట్లూరి పూర్ణచంద్రరావు పరిచయం చేశారు. వారు సినిమా రిప్రజంటేటివ్‌గా కెరీర్ ప్రారంభించి నిర్మాతగా మారి ఎన్నో గొప్ప సినిమాలు చేశారు. ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు అని నటుడు మురళీమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

------

# మాలీవుడ్‌లోనూ ఒత్తిడి షరా మామూలే

## మలయళ స్టార్ హీరో పుధ్వీరాజ్ సుకుమారన్



ఈ మధ్యకాలంలో స్టార్ హీరోలు టాలీవుడ్ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు సంపాదించు కుంటున్నారు. ఇందులో మలయళ స్టార్ హీరో పుధ్వీరాజ్ సుకుమారన్ ఒకరు. 'సలార్' మూవీలో ప్రభాస్‌తో సమానంగా నటించి తెలుగులో తిరుగులేని పాపులారిటి దక్కించుకున్నాడు. తాజాగా స్వీయ దర్శకత్వంలో 'లూసిఫర్2: ఎంపురాన్' మూవీలో నటిస్తున్నాడు పుధ్వీరాజ్. ఇందులో మోహన్‌లాల్ కథానాయకుడిగా నటించాడు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమా కోసం ప్రమోషన్

భారీగానే చెస్తున్నారు మూవీ టీం. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న పుధ్వీరాజ్ సుకుమారన్ మలయాళ ఇండస్ట్రీలో ఒత్తిడి గురించి వైరల్ కామెంట్స్ చేశాడు.. చాలా వరకు మిగతా ఇండస్ట్రీలలో ఉన్నంతగా ఓతిడి మాలీవుడ్ లో ఉండదు అంటారు నిజమా? అని ప్రశ్నించడంతో పృథ్వీరాజ్ స్పందిస్తూ.. ' మిగతా ఇండస్ట్రీల లాగే మలయాళంలో కూడా సినిమాకి లాభాలు రావడానికి చాలా ఒత్తిడి ఉ ంటుంది. అంత ఒత్తిడిలో కూడా మాలీవుడ్ గొప్ప సినిమాలు అందిస్తోంది. కానీ మంచి కథలు కాకపోతే ప్లాప్ అవ్వడం కాయం అని ప్రేక్షకులు ఇప్పటికే ఎన్నోసార్లు నిరూపించారు. ఈ విషయంలో వాళ్లకు కృతజ్ఞతలు చెప్పాలి. ఎందుకంటే ఈ కారణంగా గత కొంత కాలంగా నటీనటులు ఎవరు? దర్శకుడు ఎవరు? అనే దానితో సంబంధం లేకుండా మంచి సినిమాలు భారీ కలెక్షన్లను సొంతం చేసుకుంటున్నాయి. మేము విజయం సాధించాం అనడానికి ఇదే నిదర్శనం. కథ బాగుంటే హీరో ఎవరనేదానితో సంబంధం లేకుండా మూవీ హిట్ అవుతాయి. అందుకే మంచి కథను ఎంచుకుంటే ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నాం. మన పనికి మనం కట్టుబడి ఉంటే తర్వాత ఫలితాన్ని ప్రేక్షకులే అందిస్తారు' అని పృథ్వీరాజ్ సుకుమారన్ తెలిపాడు.

--------------------



# లవ్‌యాపా అంటూ వస్తోన్న ఖుషీ కపూర్

'లవ్‌యాపా' అంటూ యూత్‌ఫుల్ లవ్‌స్టోరీతో పలకరించనున్నారు ఖుషీ కపూర్. ఆమె ప్రధానపాత్రలో నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న విడుదల కానుంది. తాజాగా ఈ చిత్రబృందానికి విషెస్ చెప్పిన

జాన్వీకపూర్ తన చెల్లి ఖుషీని చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. 'ఎంత కష్టమైనప్పటికీ నీకు నచ్చిన దాన్ని చాలా నిజాయితీగా, శ్రద్ధగా చేస్తున్నందుకు నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది ఖుషీ. వినోదం, హాస్యంతో పాటు ఎమోషనల్ సన్నివేశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం 7 నుంచి అన్ని థియేటర్‌లలో సందడి చేస్తుంది. నేను ఈ సినిమా చూసి కచ్చితంగా భావోద్వేగానికి గురవుతాను. ఎందుకంటే ఎమోషనల్ సీన్స్‌లలో నా ఖుషీ ఏడవడం బిగ్‌స్క్రీన్‌పై చూసినప్పుడు తట్టుకోలేను' అని రాసుకొచ్చారు. 'లవ్‌యాపా' స్పెషల్ టీ షర్ట్ వేసుకున్న జాన్వీ.. తన సినిమాల విడుదల తేదీలలో ఖుషీని కూడా తన ఫొటో ఉన్న టీ షర్ట్ ధరించాలని కోరారు. 2023లో 'ది ఆర్చీస్'తో హీరోయిన్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు ఖుషీ కపూర్ . ఆ చిత్రంతో ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు 'లవ్‌యాపా' అంటూ పలకరించేందుకు సిద్ధమయ్యారు. ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో తమిళంలో సూపర్‌హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే' . నేటితరం యువతీ యువకుల ప్రేమకథతో దీనిని రూపొందించారు. ఇప్పుడిదే చిత్రానికి రీమేక్‌గా 'లవ్‌యాపా' సిద్ధమైంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించారు. ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరించారు.

# సాయిపల్లవి న్యాయం చేయగలదనే నమ్మకం

## అందుకే తండేల్‌లో ఆమెను ఎంపిక చేశా: అల్లు అరవింద్



నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి తెరకెక్కిస్తున్న చిత్రం 'తండేల్' ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ కు మంచి స్పందన లభిస్తోంది. దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన 'బుజ్జి తల్లి, శివ శక్తి, హైలెస్సో హైలెస్సా' పాటలు మ్యూజిక్ చార్టులలో టాప్ ప్లేస్‌లో, అలాగే యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో నిలిచాయి. ఈ నేపథ్యంలో నిర్మాత అల్లు అరవింద్ హీరోయిన్ సాయి పల్లవి

గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అల్లు అరవింద్ మాట్లాడుతూ..'ఈ చిత్రంలో సాయి పల్లవి ఎంపిక నా నిర్ణయమే. ఇది కమర్షియల్ నిర్ణయమని చెప్పాలి. ఈ పాత్ర కోసం నేను ముంబయి వెళ్లి ఎవరినీ తీసుకురాలేదు. ముంబయి నుంచి వచ్చిన వైట్ స్కిన్ అమ్మాయిలు ఈ పాత్రకు జీవం తీసుకు రాలేరనిపించింది. ఇది ఎన్నో భావోద్వేగాలతో కూడిన పాత్ర. ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతుంది. ఇలాంటి గొప్ప పాత్రను నిజాయతీగా చేయాలి. సాయిపల్లవి అయితే వందశాతం న్యాయం చేయగలదని నాకు అనిపించింది. ఆమె అసాధారణమైన నటి. అందుకే ఆమెను ఎంపిక చేశాం. మేము అనుకున్నట్లుగానే సాయిపల్లవి వందశాతం న్యాయం చేసింది' అన్నారు. ఇటీవల సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పాడు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబుతో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు' అని అన్నారు. కాగా, ఇప్పుడు ఆమె పూర్తిగా కోలుకొని తండేల్ ప్రమోషన్స్ లో జోరుగా పాల్గొంటున్నారు.

# అందరూ దయతో ఉండండి

## రష్మిక ఇంట్రెస్టింగ్ పోస్ట్

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక తాజాగా పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. తన సినిమా విశేషాలు పంచుకునే ఆమె తాజాగా దయగా ఉండండి అంటూ పోస్ట్ పెట్టారు. 'ఈ రోజుల్లో అందరిలో దయ తగ్గిపోతోంది. నేను మాత్రం అందరినీ ఒకేలా చూస్తాను. మీరంతా కూడా అలానే ఉండండి. ఒకరిపై ఒకరు దయతో ఉండండి' అని రాసుకొచ్చారు. తాను ధరించిన టీ షర్ట్ మీద కూడా దయ అనే రాసి ఉంది. దీంతో ఈ పోస్ట్‌పై నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. తాజాగా రష్మిక, విజయ్ దేవరకొండ జిమ్‌లో కలిసి కనిపించిన వీడియో వైరలైన విషయం తెలిసిందే. అయితే, జిమ్‌లో నుంచి బయటకు వచ్చిన విజయ్ కారులో కూర్చోగా.. రష్మిక కాలికి ఉన్న గాయం కారణంగా ఇబ్బందిపడుతూ కారు ఎక్కారు. ఈ వీడియోపై కొందరు విజయ్‌ను విమర్శిస్తున్నారు. రష్మికకు సాయం చేయొచ్చు కదా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్మిక పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం రష్మిక నటించిన ఛావా విడుదలకు సిద్ధమైంది. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితాధారంగా రూపొందుతున్న చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య పాత్రలో రష్మిక నటించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు సల్మాన్ ఖాన్ సరసన 'సికందర్'లో నటిస్తున్నారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఇది రానుంది. అలాగే వీటితో పాటు 'థామ', 'కుబేర', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'రెయిన్ బో' చిత్రాలతోనూ రష్మిక బిజీగా ఉన్నారు.

------

# కాలుష్యంతో గర్భిణుల్లో ఫ్లూ

వాయు కాలుష్యం బారినపడకుండా గర్భిణులను కాపాడుకోవటం ఎంతైనా అవసరమని తాజా అధ్యయనం సూచిస్తోంది. గాలిలోని అతి సూక్ష్మ రేణువుల (యూఎఫ్‌పీలు) మూలంగా గర్భిణుల్లో శ్వాసకోశ వైరల్ ఇన్‌ఫెక్షన్ ముప్పు పెరుగుతున్నట్టు తేలటమే దీనికి కారణం. వాయు కాలుష్యం



ఊపిరితిత్తుల్లోని రక్షణ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. ఫలితంగా వైరల్ ఇన్‌ఫెక్షన్ల ముప్పూ పెరుగుతుంది. మామూలుగానే గర్భిణులకు తీవ్ర ఫ్లూ ముప్పు ఎక్కువ. అయినా కూడా వాయు కాలుష్యం, ఇన్‌ఫ్లూయెంజా మధ్య సంబంధంపై ఇప్పటివరకూ పెద్దగా అధ్యయనాలు జరగలేదు. దీనిపై లోతుగా దృష్టి సారించాలని.. తల్లుల ఆరోగ్యం మీద స్వల్పకాలంలో, దీర్ఘకాలంలో పడే ప్రభావాలను నివారించటానికిది అవసరమని పరిశోధకులు చెబుతున్నారు. గర్భిణుల్లో రక్తం మరింత ఎక్కువగా పంప్ కావటం.. శ్వాసించేటప్పుడు ఎక్కువ మొత్తంలో గాలిని తీసుకోవటం, వదలటం.. పిండాన్ని రక్షించటానికి తోడ్పడే కొన్ని రోగనిరోధక కణాల్లో మార్పులు సంభవించటం వంటివన్నీ వీరిలో వైరల్ ఇన్‌ఫెక్షన్ ముప్పు పెరగటానికి దోహదం చేస్తున్నాయని వివరిస్తున్నారు. ఫ్లూ టీకా సమర్థమైంది, సురక్షితమైంది అయినప్పటికీ గర్భిణుల్లో దీని సామర్థ్యం 50% కన్నా తక్కువగానే ఉంటుంది. అందువల్ల టీకా తీసుకున్నప్పటికీ వీరికి శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ ముప్పు ఎక్కువగానే ఉంటుందని పరిశోధకులు గుర్తుచేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి పది అకాల మరణాల్లో తొమ్మిదింటికి కాలుష్యమే కారణమవుతోంది. వాయు మిశ్రమాలు, అతి సూక్ష్మ రేణువులు ఎంతోమందికి ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాయు కాలుష్యంతో ప్రమాదం ఎక్కువగా గలవారిని గుర్తించి, కాపాడుకోవాల్సిన అవసరముందని పరిశోధకులు చెబుతున్నారు. ముఖ్యంగా ఫ్లూ, యూఎఫ్‌పీలు ఎక్కువగా ఉండే పట్టణ ప్రాంతాల్లో గర్భిణులను కాపాడుకోవటానికి కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# పాత జలుబు కొత్తగా..

ఇదిగో జలుబు అంటే అదిగో కరోనా అన్నట్టుగా మారింది పరిస్థితి. ఏ కొత్త వైరస్ విజృంభించినా మహమ్మారిలా మారుతుందేమోననే వణికిపోతున్నాం. కొవిడ్ అంతలా భయపెట్టింది! అందుకేనేమో మామూలుదైన హెచ్3ఎన్2 వైరస్‌కూ ఇప్పుడు బెంబేలెత్తిపోతున్నాం. నిజానికి అంత ఆందోళన అవసరం లేదు. కొవిడ్‌లా ఇదేమీ కొత్తది కాదు. ఏటా వచ్చే సీజనల్ ఫ్లూనే. అలాగని అసలే ప్రమాదం లేదనుకోలేం. కొందరికి తీవ్రంగానూ పరిణమించొచ్చు. కాబట్టి జాగ్రత్త అవసరం.

ఏటా కాలాల వారీగా వచ్చే ఫ్లూ మనదేశంలో అంత ప్రమాదకరమైంది కాదు. దీన్ని అంతగా పట్టించుకునేవారూ కాదు. స్వైన్‌ఫ్లూ రాకతో ఇదెంత ప్రమాదకరమైందో తెలిసొచ్చింది. అది కొందరిలో న్యూమోనియాకు దారితీయటం, ప్రాణాంతకంగా పరిణమించటం తెలిసిందే. అప్పటి నుంచీ ఫ్లూ విషయంలో నిర్లక్ష్యం తగదనే అవగాహన పెరిగింది. ఆసుపత్రుల్లోనూ ప్రత్యేకించి దీనిపై దృష్టి సారిస్తున్నారు. ప్రస్తుతం హెచ్3ఎన్2 కొత్తగా విజృంభిస్తుండటంతో కలకలం మొదలైంది. కాలాల వారీగా వచ్చే ఫ్లూలో ఇదొకరకం.


# ఆస్థమా శాపం కాదు

ఆస్థమా దీర్ఘకాల సమస్యే కావొచ్చు. జీవితాంతం వేధించేదే కావొచ్చు. అంతమాత్రాన భయపడాల్సిందేమీ లేదు. శాపంగా భావించాల్సిన పనీ లేదు. దీనికిప్పుడు మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. వీటిని క్రమం తప్పకుండా వాడుకుంటే ఆస్థమాను చాలావరకు నియంత్రణలో ఉంచుకోవచ్చు. అయితే మనదేశంలో మందులపై సరైన అవగాహన లేకపోవటం.. జబ్బు మీద అపోహలు, భయాలు నెలకొనటం పెద్ద సమస్యగా పరిణమిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆస్థమా బాధితులతో పోలిస్తే మనదేశంలో 13% మంది దీంతో బాధపడుతుండగా.. ఆస్థమా మరణాల్లో 42% మనదగ్గరే సంభవిస్తుండటం గమనార్హం. ఇలాంటి వ్యత్యాసాలను తగ్గించే ఉద్దేశంతోనే 'ఆస్థమా చికిత్స అందరికీ' అని వరల్డ్ ఆస్థమా డే నినదిస్తోంది. ఈ నేపథ్యంలో ఆస్థమా ఎందుకు వస్తుంది? ఎలా నియంత్రణలో ఉంచుకోవచ్చు? అనేవి తెలుసుకొని ఉండటం మంచిది.

ఆస్థమా ప్రధానంగా ఊపిరితిత్తుల్లోని గాలి గొట్టాల సమస్య. దీనికి మూలం అలర్జీ. కంట్లో నలుసు పడితే దురద పుడుతుంది కదా. కన్ను ఎరుపెక్కటం, నీరు కారవటమూ మొదలవుతాయి. సరపడని పదార్థాలు తగిలినపుడు ఊపిరితిత్తుల్లోనూ ఇలాగే జరుగుతుంది. మనం ముక్కుతో పీల్చుకునే గాలి శ్వాసనాళం ద్వారా ఊపిరితిత్తుల లోపలికి చేరుకుంటుంది. ఈ శ్వాసనాళం పైనుంచి రెండుగా చీలుతూ వచ్చి.. మళ్లీ చిన్నచిన్న గొట్టాలుగా విడిపోతూ.. అతి సూక్ష్మమైన గాలిగదుల్లోకి గాలిని చేరవేస్తుంది. సాధారణంగా దుమ్ము ధూళి ఉన్న ప్రాంతాలకు వెళ్లినప్పుడు దగ్గు రావటం మామూలే. ఇది హాని కారకాలు లోపలికి ప్రవేశించకుండా, వాటిని బయటకు నెట్టివేయటానికి శరీరం చేసే ప్రయత్నమే. అయితే ఆస్థమా వచ్చే స్వభావం (అటోపీ) గలవారికి ఇలాంటి మామూలు విషయాలే పెద్ద సమస్యగా మారతాయి. దుమ్మూ ధూళి, పుప్పొడి, రసాయనాల వంటివి తగిలినప్పుడు లోపల అలర్జీ ప్రేరేపితమై గాలిగొట్టాలు విపరీతంగా స్పందిస్తుంటాయి. ఆస్థమాకు మూలం ఇదే. గాలిగొట్టాలకు అలర్జీ కారకాలు తగిలినప్పుడు రోగనిరోధక కణాలు అతిగా స్పందిస్తాయి. దీంతో వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) మొదలవుతుంది. అప్పుడు గాలిగొట్టాల గోడలు ఉబ్బి, లోపలి మార్గం సన్నబడుతుంది. గాలి గొట్టాల్లో జిగురుద్రవం ఉత్పత్తీ పెరుగుతుంది. ఇది లోపలే చిక్కుకు పోతుంది. చుట్టుపక్కలా వాపు మాదిరి మార్పులు మొదలవుతాయి. దీంతో శ్వాస తీసుకోవటం, వదలటం కష్టమైపోతుంది. ఫలితంగా దగ్గు, పిల్లికూతలు, ఊపిరి అందక ఉక్కిరిబిక్కిరి అవటం వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. ఈ లక్షణాలు కొందరిలో కొద్దిసేపే ఉండొచ్చు. ఒకట్రెండు లక్షణాలే ఉండొచ్చు. కొందరికి ప్రత్యేకించి కొన్ని సమయాల్లోనే తలెత్తొచ్చు. కొందరికి నిరంతరం వేధిస్తుండొచ్చు. కొందరికి ఎలాంటి లక్షణాలు లేకుండానూ ఆస్థమా ఉండొచ్చు (సైలెంట్ చెస్ట్).

ఎవరికి? ఎందుకు?

పిల్లల దగ్గర్నుంచి వృద్ధుల వరకూ ఎవరికైనా ఆస్థమా రావొచ్చు. అయితే ఆస్థమా బాధితుల్లో సుమారు సగం మందికి పదేళ్ల వయసులోపే తొలి లక్షణాలు మొదలవుతుంటాయి. ఆస్థమాతో బాధపడే పిల్లల్లో చాలామందిలో ఆరేళ్లలోపే తొలిసారి ఆస్థమా దాడి చేయటం చూస్తుంటాం. దీనికి ప్రధాన కారణం వంశపారంపర్యంగా సంక్రమించే జన్యువులు. అయితే తల్లిదండ్రులకు ఆస్థమా ఉన్నంత మాత్రాన పుట్టే పిల్లలకు తప్పకుండా రావాలనేమీ లేదు. తల్లిదండ్రులిద్దరికీ ఆస్థమా ఉంటే పిల్లలకు 70% వరకు రావొచ్చు. తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరికే ఆస్థమా ఉంటే 30% వరకు వచ్చే అవకాశముంది. అదేపనిగా అలర్జీ కారకాలకు గురవుతున్నప్పుడు జన్యువులు లేకపోయినా ఆస్థమా



దాడి చేయొచ్చు. ఆస్థమా బాధితుల్లో సుమారు 6% మంది ఇలాంటివారే. పుట్టుకతో ఆస్థమా జన్యు స్వభావం ఉన్నా అందరికీ సమస్యలు తెచ్చిపెట్టకపోవచ్చు. చాలావరకు నిద్రాణంగానే ఉంటుంది. అలర్జీ కారకాల ప్రభావానికి గురైనప్పుడు ఈ జన్యు స్వభావం బయటపడుతుంది. ఎండుగజ్జి లేదా ఆహార అలర్జీ గల పిల్లలకు ఆస్థమా ముప్పు ఎక్కువ. మానసిక ఆందోళన, ఒత్తిడి, కొన్నిరకాల వృత్తులు, ఇన్‌ఫెక్షన్ల వంటివీ ఆస్థమాను ప్రేరేపించొచ్చు.

లక్షణాలేంటి?

దగ్గు.. ముఖ్యంగా పడని వాతావరణంలో దగ్గు వస్తుంటుంది. శ్వాస తీసుకోవటం, వదలటంలో ఇబ్బంది కలుగుతుంది. ఛాతీ బరువుగా, బిగుతుగానూ అనిపించొచ్చు. శ్వాసిస్తున్నప్పుడు, దగ్గినప్పుడు పిల్లికూతలు వస్తుంటాయి. అయితే అందరిలో అన్ని లక్షణాలూ ఉండాలనేమీ లేదు. కొందరికి దగ్గు ఒక్కటే ఉండొచ్చు. పిల్లికూతలు, ఆయాసం అంతగా ఉండకపోవచ్చు. దీని లక్షణాలూ వస్తూ పోతుంటాయి కూడా. కొందరికి ఉన్నట్టుండి తలెత్తొచ్చు. తీవ్రంగానూ ఉండొచ్చు. ఇలాంటి సమయంలో శ్వాస తీసుకోవటం చాలా కష్టమైపోతుంది.

ఇన్‌హేలర్లపై అనుమానాలొద్దు

ఇన్‌హేలర్లు సురక్షితం. ఆందోళన, అనుమానాలు వద్దు. ఆస్థమా చాలా తీవ్రంగా ఉంటేనే, చివరిదశలోనే ఇన్‌హేలర్లు వాడుతారని అనుకోవద్దు. ఇవి ప్రాథమిక, ఉత్తమ చికిత్స సాధనాలని తెలుసుకోవాలి. వీటితో తీసుకునే మందు మోతాదు మైక్రోగ్రాముల్లో ఉంటుంది. నేరుగా శ్వాసమార్గాల్లోకే చేరుకుంటుంది. కాబట్టి పెద్దగా నష్టమేమీ ఉండదు. ఈ మందులకు అలవాటు పడటమనేది ఉండదు.

ఆస్థమా పిల్లల విషయంలో– 'పెరిగే వయసు కదా. ఇప్పట్నుంచే ఇన్‌హేలర్లు ఎందుకు?' అని కొందరు వెనకాడుతుంటారు. స్టిరాయిడ్ల వాడకంతో ఎదుగుదల కుంటుపడుతుందని భయపడుతుంటారు. ఇది తప్పు. ఆస్థమా నియంత్రణలో లేకపోతేనే ఎదుగుదల దెబ్బతింటుంది. డాక్టర్ సూచించిన మోతాదులో మందు వాడితే ఎలాంటి దుష్ప్రభావాలూ ఉండవు.

ఇన్‌హేలర్లు ఖరీదైనవని మరికొందరి అభిప్రాయం. మాత్రలతో పోలిస్తే వీటి ధర ఎక్కువే కావొచ్చు. కానీ వీటిని సరిగా వాడకపోవటం వల్ల ఆసుపత్రిలో చేరితే అయ్యే ఖర్చుతో పదేళ్లకు సరిపడిన ఇన్‌హేలర్ మందులు కొనుక్కోవచ్చు.

బయటి ఊళ్లకు వెళ్లినా వెంట ఇన్‌హేలర్లు తీసుకెళ్లాలి. వీటి వాడుకోవటాన్ని నామోషీగా భావించొద్దు. ఇన్‌హేలర్ వాడకంలో తప్పులు చేయొద్దు. దీన్ని నొక్కుతూనే మందును లోనికి పీల్చుకోవాల్సి ఉంటుంది. ఇన్‌హేలర్‌కు స్పేసర్‌ను జోడించి మందు పీల్చుకోవటం అన్ని విధాలా మంచిది.

# ఎండకు బాల గుండెలు జాగ్రత్త

ఎండ వేడిని తట్టుకోవటం ఎవరికైనా కష్టమే. గుండెలో రంధ్రాలతో పుట్టిన పిల్లలకైతే మరీ కష్టం. పుట్టిన తర్వాత గుండెజబ్బుల బారినపడే చిన్నారులకూ ఇబ్బందే. అందువల్ల వేసవిలో ఇలాంటి పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవటం తప్పనిసరి.



సాధారణంగా ఆక్సిజన్‌తో కూడిన 'మంచి' రక్తం, ఆక్సిజన్‌ను కణాలు వాడుకున్నాక మిగిలే 'చెడు' రక్తం ధమనుల్లో, సిరల్లో వేర్వేరుగా ప్రవహిస్తుంటుంది. గుండెలోనూ వేర్వేరు గదులు ఇవి కలిసిపోకుండా చూస్తాయి. అయితే గుండె గదుల మధ్య గోడలకు రంధ్రాలు గల పిల్లల్లో మంచి, చెడు రక్తం కలిసిపోతుంటాయి. దీంతో రక్తంలో ఆక్సిజన్ మోతాదు తగ్గిపోతుంది. ఫలితంగా అవయవాలకు తగినంత ఆక్సిజన్ అందదు. అప్పుడు రక్తం సరిపోవటం లేదనే ఉద్దేశంతో శరీరం మరింత ఎక్కువగా రక్తం ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో ఎర్ర రక్తకణాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. వీటి సంఖ్య మరీ ఎక్కువైతే రక్తం బాగా చిక్కగా అవుతుంది. ఎండాకాలంలో దీని ముప్పు మరింత ఎక్కువవుతుంది.

రక్తం చిక్కబడితే ప్రమాదం

వేసవిలో వాతావరణ ఉష్ణోగ్రత బాగా పెరుగుతుంది. వేడిని తట్టుకోవటానికి ఒంట్లోని నీరు చెమట రూపంలో ఎక్కువగా బయటకు పోతుంది. దీంతో ఒంట్లో నీటిశాతం తగ్గి, రక్తం చిక్కబడే ముప్పు తలెత్తుతుంది. ఒకవేళ వాంతులు, విరేచనాలు అవుతుంటే ఇది మరింత ఎక్కువవుతుంది కూడా. రక్తం చిక్కబడినప్పుడు తలనొప్పి, తీవ్రమైన అలసట, మగ వంటి లక్షణాలు (హైపర్ విస్కొసిటీ సిండ్రోమ్) తలెత్తుతాయి. రక్తం సిరల్లో గడ్డకట్టే ప్రమాదమూ (వీనస్ థ్రాంబోసిస్) ఉంటుంది. తలలోని సిరల్లో రక్తం గడ్డలు ఏర్పడితే మెదడులో చీము పట్టి పరిస్థితి తీవ్రమవుతుంది. కాబట్టి గుండె లోపాలతో పుట్టిన పిల్లల విషయంలో వేసవిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

జాగ్రత్తగా ఉండాలి

గుండె లోపాలు గల పిల్లలను ఎండలో ఎక్కువగా తిరగనీయొద్దు. వీరిని చెమట ఎక్కువగా పట్టే బీచ్‌ల వంటి చోట్లకు తీసుకెళ్లటం మంచిది కాదు.

నీరు, ద్రవాలు ఎక్కువగా తాగించాలి. పండ్ల రసాలు కూడా మంచివే.

వాంతులు, విరేచనాలు అవుతుంటే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి. అవసరమైతే సెలైన్ ఎక్కించాల్సి ఉంటుంది.

గుండెలో రంధ్రం గల పిల్లలు తలనొప్పి వస్తుందన్నా, రోజూ జ్వరం వస్తున్నా, కళ్లు సరిగా కనిపించటం లేదన్నా తాత్సారం చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లాలి. అవసరమైతే సీటీ స్కాన్ చేయించాలి. మెదడులో చీము, మెదడు సిరల్లో రక్తం గడ్డలుంటే తక్షణం చికిత్స చేయించాలి.

తలనొప్పి ఎక్కువగా ఉన్నప్పుడు.. మగత, ఆయాసం, అలసట ఉన్నప్పుడు రక్తం చిక్కదనాన్ని తెలిపే పీసీవీ పరీక్ష చేయించాలి. చిక్కదనం మరీ ఎక్కువైతే కొన్నిసార్లు కొంత రక్తాన్ని బయటకు తీయాల్సి రావొచ్చు.

రక్తంలో ఆక్సిజన్ శాతం తగ్గటం వల్ల కొందరు పిల్లలు నీలంగా మారుతుంటారు (బ్లూ బేబీస్). బిగ్గరగా ఏడ్చినా కూడా పెదవులు, గోళ్లు, ముఖం వంటివి నీలంగా మారుతుంటాయి. ఇలాంటి పిల్లలకు చిన్నప్పుడు షంట్ ఆపరేషన్ చేసి, కొద్ది సంవత్సరాల తర్వాత పెద్ద ఆపరేషన్ చేస్తుంటారు. వీరి విషయంలో వేసవిలో ఇంకాస్త ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే రక్తం చిక్కబడి, షంట్ మూసుకుపోయే ప్రమాదముంది. వీరికి అవసరాన్ని బట్టి డాక్టర్లు ఆస్ప్రిన్ మాత్రలు సూచిస్తుంటారు. వీటిని క్రమం తప్పకుండా వేసుకునేలా చూడాలి.

పుట్టిన తర్వాత– గుండె వైఫల్యం (కార్డియో మయోపతీ) తలెత్తిన పిల్లలకు దీర్ఘకాలం వైద్యం అవసరం. వీరికి డాక్టర్లు ఒంట్లోంచి నీరు ఎక్కువగా బయటకు పోవటానికి మందులు సూచిస్తుంటారు. ఈ మందులు వేసుకునేవారికి ఎండాకాలంలో మరింత ఎక్కువగా ఒంట్లోంచి నీరు బయటకు పోయి, ఖనిజ లవణాలు తగ్గిపోవచ్చు. దీంతో బాగా నీరసిస్తారు. కొన్నిసార్లు గుండె లయ తప్పొచ్చు. ఇది చాలా ఇబ్బందులకు దారితీయొచ్చు. కాబట్టి వీరి విషయంలో ముందే డాక్టర్‌ను సంప్రదించి, మందుల మోతాదులో అవసరమైన మార్పులు చేసుకోవాలి. పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో బాధపడే పిల్లల విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి. ఎండలో ఎక్కువగా తిరిగితే వీరికి వేసోవేగల్ సింకోప్ సమస్య తలెత్తొచ్చు. ఇందులో ఉన్నట్టుండి రక్తపోటు తగ్గిపోయి, పిల్లలు కింద పడిపోవచ్చు. కొన్నిసార్లు మరణించే ప్రమాదమూ ఉంటుంది. కాబట్టి పల్మనరీ హైపర్‌టెన్షన్ గల పిల్లలను ఎండలో ఎక్కువగా తిరగనీయకూడదు.

# సురక్షిత క్యాన్సర్ మందుల దిశగా..

సురక్షిత క్యాన్సర్ మందుల ఆవిష్కరణ దిశగా మరో ముందడుగు పడింది. కొన్ని క్యాన్సర్ చికిత్సలు గుండెను దెబ్బతీయటానికి గల కారణాన్ని యూసీఎల్ పరిశోధకులు గుర్తించారు మరి. క్యాన్సర్ చికిత్సలో అధునాతన ఔషధాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. మరణాల నుంచి కాపాడుతున్నాయి. జీవనకాలాన్ని పెంచుతున్నాయి. అయితే కొన్ని క్యాన్సర్ చికిత్సలు గుండెను దెబ్బతీస్తుంటాయి. ఇది రకరకాల రూపాల్లో ఉండొచ్చు. కొందరిలో గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే.. కొందరిలో గుండె వైఫల్యం సంభవించొచ్చు. కానీ ఈ మందులు గుండెను ఎలా దెబ్బతీస్తున్నాయనేది తెలియకుండానే ఉండిపోయింది. దీని విషయంలో యూసీఎల్ పరిశోధకులు ఓ కొత్త విషయాన్ని గుర్తించారు. గుండెజబ్బు ముప్పు పెరగటానికి దోహదం చేసే రక్తంలోని ప్రొటీన్లు క్యాన్సర్ చికిత్సలో వాడే మందులతోనూ ప్రభావితమవుతున్నాయని కనుగొన్నారు. ఈ మందులు గుండెను ఎలా దెబ్బతీస్తున్నాయో విశ్లేషించటానికి, గుండెజబ్బు ముప్పు గలవారిని గుర్తించటానికి తమ అధ్యయన ఫలితాలు తోడ్పడగలవని పరిశోధకులు చెబుతున్నారు. ముమ్మందు సురక్షిత క్యాన్సర్ మందుల ఆవిష్కరణకూ దారితీయగలవని ఆశిస్తున్నారు. గుండె వైఫల్యం వంటి గుండె జబ్బుల చికిత్సకు కొత్త మందుల రూపకల్పనకూ



ఈ అధ్యయనం దారులు తెరచింది. గుండెజబ్బు ముప్పుతో ముడిపడిన ప్రొటీన్లను అడ్డుకోవటం లేదా ముప్పును తగ్గించే ప్రొటీన్లను ప్రేరేపితం చేయగలిగే మందులతో మంచి ఫలితం కనిపించొచ్చని భావిస్తున్నారు.

# ఇదేం కడుపునొప్పి?

మీరు ఎండోస్కోపీ, కొలనోస్కోపీ చేయించుకున్నారు. పెద్దగా సమస్యలేమీ బయటపడలేదు. కాబట్టి ప్రమాదకరమైన జబ్బేదీ లేకపోవచ్చు. మీరు వాడుతున్న మందులతో అన్నవాహికలోకి జీర్ణరసాలు ఎగదన్నుకొని రావటం (రిఫ్లక్స్), డ్యుయోడినమ్ అల్సర్ సమస్యలు ఇప్పటికే తగ్గిపోయి ఉండాలి. అయినా నొప్పి, మంట తగ్గలేదంటే ఇతరత్రా సమస్యలేవైనా ఉన్నాయేమో చూడాల్సి ఉంటుంది. మీరు తెలిపిన లక్షణాలను బట్టి ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ (ఐబీఎస్) లేదా నాన్ అల్సర్ డిస్‌పెప్సియాలో ఏదో ఒకటి ఉండొచ్చని అనిపిస్తోంది. ఐబీఎస్‌లో రకరకాల లక్షణాలుంటాయి. వీటిల్లో ఒకటి తరచూ నొప్పి రావటం. విరేచనాలు, మలబద్ధకం కూడా ఉండొచ్చు. కొందరిలో ఇవి రెండూ కలిసి ఉండొచ్చు. నాన్ అల్సర్ డిస్‌పెప్సియాలో పుండు లేకపోయినా అజీర్ణం, మంట వంటివి వేధిస్తుంటాయి. కాబట్టి ఆయా లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. నొప్పి, మంట తగ్గటానికి ఒమిప్రొజోల్ ఒక్కటే కాదు.. ఇతరత్రా మందులూ ఉన్నాయి. ముఖ్యంగా ప్రొకైనెటిక్స్ రకం మందులు మేలు చేస్తాయి. ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ అయితే పేగుల కదలికలను నియంత్రించే మందులు ఉపయోగపడతాయి. వీటిని వైద్యుల పర్యవేక్షణలో ఆరంభించాల్సి ఉంటుంది. ముందుగా ఏ మందు పనిచేస్తుందో గుర్తించి, వాటిని వాడుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు మానసిక ఒత్తిడితోనూ నొప్పి, మంట వంటివి తలెత్తొచ్చు. కాబట్టి యోగా, ధ్యానం వంటి వాటితో మానసిక ప్రశాంతత సాధించేందుకు ప్రయత్నించాలి. ఏవైనా పదార్థాలు తిన్నప్పుడు ప్రత్యేకించి నొప్పి, మంట వస్తున్నట్టు గుర్తిస్తే ఆపెయ్యాలి. ఐబీఎస్ గలవారికి త్వరగా జీర్ణం కాని పిండి పదార్థాలు



తక్కువగా ఉండే లో ఫాడ్‌మ్యాప్ ఆహార పద్ధతి ఉపయోగపడుతుంది. దీని గురించి డాక్టర్‌ను అడిగి తెలుసుకోవాలి. కొన్ని జబ్బులు పరీక్ష చేసినప్పుడు చిన్నగా ఉండటం వల్ల కనిపించకపోవచ్చు. కొంతకాలం తర్వాత బయటపడొచ్చు. కాబట్టి మీరు క్రమం తప్పకుండా వైద్యుడిని సంప్రదిస్తూ ఉండటం మంచిది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy